
నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 328 • పేజీలు : 12 • మంగళవారం 20 ఆగస్టు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


# ఏపిలో 4.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

- పలు కంపెనీల సీఈవోలతో చంద్రబాబు భేటీ

- శ్రీసిటీలో 220 కంపెనీల ఏర్పాటుకు అవకాశం
- 4 బిలియన్ డాలర్ల ఎగుమతులు సాధించడం గొప్ప విషయం
- ఉపాధి,సంపద సృష్టిస్తున్న పారిశ్రామికవేత్తలు
- పరిశ్రమల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది..
- 1991లో దేశంలో మొదలయిన ఆర్థిక సంస్కరణలు
- ప్రపంచంలో ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒక భారతీయుడు
- శ్రీసిటీలో 8 వేల ఎకరాల్లో పారిశ్రామిక జోన్ల ఏర్పాటు
- శ్రీసిటీ ఐజీబీసీ గోల్డెన్ రేటింగ్ గుర్తింపు వచ్చేలా కృషి చేస్తున్నాం
- శ్రీసిటీని అత్యుత్తమ ఎకనమిక్ జోన్‌గా తయారు చేయాలనేది తన ఆలోచన



**చిత్తూరు,ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక):** శ్రీసిటీలో 220 కంపెనీల ఏర్పాటుకు ఇక్కడ అవకాశం ఉందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఒకే చోట 30 కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యాం. ఆటోమేటివ్, ఎలక్ట్రానిక్స్, ఎఫ్ఎంసీజీ పరిశ్రమలు వచ్చాయి. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటయ్యాయి. 4.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, 4 బిలియన్ డాలర్ల ఎగుమతులు సాధించడం చాలా గొప్ప విషయం మిగతా 7లో

# మోదీకి రాఖీ కట్టిన చిన్నారులు



- దేశ ప్రజలకు రాఖీ శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ
- సోదర సోదరీమణుల మధ్య అపరిమిత ప్రేమకు ప్రతీక ఈ రాఖీ
- ఈ పండుగ మీ బంధాలను మరింత తీపికరంగా చేయాలి..

**దిల్లీ,ఆగస్టు 19 :** ప్రధాని నరేంద్రమోదీ రక్షా బంధన్ వేడుకలను చిన్నారులతో కలిసి చేసుకున్నారు. దిల్లీ పాఠశాల విద్యార్థులు సోమవారం ఉదయం ప్రధాని నివాసానికి వెళ్లి ఆయనకు రాఖీ కట్టారు. ఆనంతరం మోదీ వారితో కొంతసేపు సరదాగా మిగతా 7లో

# చంద్రబాబు నివాసంలో రాఖీ వేడుకలు

- చంద్రబాబు రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు
- చంద్రబాబుకు రాఖీ కట్టిన గద్దె అనురాధ

7లో



# హైకోర్టులో సిద్దరామయ్యకు ఊరట



**బెంగళూరు, ఆగస్టు 19 :** తనను విచారించేందుకు గవర్నర్ అనుమతి మంజూరు చేయ డం చట్టవిరుద్ధమని ముఖ్యమంత్రి సిద్దరామయ్య మండి పడ్డారు. వాస్తవాలను పరిగణలోకి తీసుకోకుండా..గవర్నర్ ఇచ్చిన ఆదేశాలు రాజకీయంగా ప్రేరేపితమైనవన్నారు. వాటిని రాజకీయంగా, న్యాయపరంగా ఎదుర్కొంటానన్నారు. మైసూరు నగర అభివృద్ధి సంస్థ (ముడా) కుంభకోణంలో ఆరోపణలు మిగతా 7లో



# ఫోటో జర్నలిస్టులను స్వయంగా ఫోటోలు తీసిన సీఎం

12లో

# కశ్మీర్‌లో ఉగ్రవాదుల మెరుపుదాడి



## దాడిలో సీఆర్పీఎఫ్ ఉన్నతాధికారి మృతి

**శ్రీనగర్,ఆగస్టు 19 :** జమ్మూ కశ్మీర్‌లో ఉదంపూర్ జిల్లాలోని దుడు ప్రాంతంలో సోమవారం ఉగ్రవాదులు మెరుపు దాడికి దిగారు. ఈ దాడిలో సీఆర్పీఎఫ్ ఉన్నతాధికారి మరణించారు. దుడు ప్రాంతంలో సీఆర్పీఎఫ్ బెటాలియన్‌ను మరింతగా మోహరించేందుకు భారత సైన్యం చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో బెటాలియన్‌పై ఉగ్రవాదులు మెరుపు మిగతా 7లో

# ఈ నెల 23న గ్రామ సభలు



- ఉపాధి హామీ పథకంలో చేపట్టాల్సిన పనుల ఆమోదం..
- గ్రామ సభల నిర్వహణపై చర్చించిన పవన్ కళ్యాణ్
- ఉపాధి హామీ పథకంలో 46 రకాల పనులకు నిర్ణయం
- ప్రతి రూపాయి బాధ్యతతో ఖర్చు చేయాలి..
- సోషల్ ఆడిట్ విభాగం పకడ్బందీగా వ్యవహరించాలి
- గ్రామ స్థాయిలో ఉన్న అధికారుల వరకు ఈ పథకం అమలులో బాధ్యత తీసుకోవాలి
- పంచాయతీరాజ్ అధికారులతో పవన్ సమీక్ష

**అమరావతి, ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక):** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్ర సచివాలయం నుంచి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టాల్సిన పనుల ఆమోదం కోసం గ్రామ సభ నిర్వహణ, అందుకు సంబంధించిన మిగతా 7లో

# అనకాపల్లి ఘటన..

- ఫుడ్ పాయిజన్ ఘటనలో ఇప్పటి వరకు నలుగురు మృతి
- వివిధ ఆస్పత్రుల్లో మరో 17 మందికి చికిత్స
- విచారణకు ఆదేశించిన సిఎం చంద్రబాబు నాయుడు
- విద్యాశాఖమంత్రి లోకేష్‌తో మాట్లాడిన సీఎం చంద్రబాబు
- మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం

**అనకాపల్లి,ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక):** కలుషితాహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థుల్లో నలుగురు మృతి చెందారు. రెండు రోజుల క్రితం అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాస పట్టణంలోని అనాథాశ్రమంలో సమోసా తిని 27 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో సోమవారం నలుగురు మృతి చెందారు. మృతి చెందిన విద్యార్థులను జాషువా, భవాని, శ్రద్ధ, నిత్యగా గుర్తించారు. మిగతా 23 మందికి నర్సీపట్నం, అనకాపల్లి ఆసుపత్రుల్లో చికిత్స మిగతా 7లో



# విద్యార్థుల మృతి విచారకరం



- స్పష్టంగా కనిపిస్తోన్న ప్రభుత్వ నిర్లక్ష్యం..
- మరణించిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని జగన్ డిమాండ్
- మాజీ సిఎం జగన్ విమర్శలు

**అమరావతి,ఆగస్ట్ 19 (ఆంధ్రపత్రిక):** అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో కలుషితాహారం తినడం వల్ల మిగతా 7లో

# భూ రికార్డులు తారుమారు

- ఎక్కడ చూసినా ఇవే ఫిర్యాదులు..
- గత ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ నాశనం..
- తప్పు చేసిన వాళ్లు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదు
- ధ్వజమెత్తిన మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి,ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక):** గత ప్రభుత్వం వ్యవస్థలను నాశనం చేసిందని మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. భూ మిగతా 7లో

# తెలుగు రాష్ట్రాల్లో ఉపరితల ఆవర్తనం..



- రానున్న మూడు రోజులు భారీ వర్షాలు
- ఏపిలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం
- పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వానలు
- దీంతో రైన్ అలర్ట్ జారీ చేసిన ఐఎండీ..

**అమరావతి,ఆగస్ట్ 19 (ఆంధ్రపత్రిక):** తెలుగు రాష్ట్రాల్లో ఉపరితల ఆవర్తనం ద్రోణి ప్రభా వంతో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఉత్తర కర్ణాటకను ఆనుకుని ఉన్న తెలంగాణలో ఆవర్తనం విస్తరించి ఉందని మిగతా 7లో

# ప్రభుత్వ నిధులు దుర్వినియోగం?



- ఫైబర్‌నెట్‌లో అక్రమాలపై విచారణ..
- ఫైబర్‌నెట్ మాజీ ఎండీ మధుసూదన్‌రెడ్డి సస్పెన్షన్
- ఏపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ..
- నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వ్యక్తులకు ఉద్యోగాల నియామకం..

**అమరావతి,ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ ఫైబర్ నెట్ మాజీ ఎండీ మధుసూదన్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు మిగతా 7లో



# ఏపిలో ఫాక్సాకాన్ మెగాసిటీ

- లోకేశ్ సమక్షంలో ఫాక్సాకాన్ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం
- ప్రభుత్వం,సంస్థ ప్రతినిధులు మధ్య సూత్రప్రాయ ఒప్పందం
- పరిశ్రమలకు రాయితీలు కల్పించే విధానం రూపొందిస్తున్నాం..
- మెగా సిటీ ఏర్పాటుకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తాం..

**అమరావతి,ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక):** ఏపీలో భారీగా పెట్టుబడులకు ఫాక్సాకాన్ సంస్థ ముందుకొచ్చింది. ఈ మేరకు మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ప్రభుత్వం, సంస్థ ప్రతినిధులు మధ్య సూత్రప్రాయ ఒప్పందం జరిగింది. ఉండవల్లిలోని నివాసానికి వచ్చిన ఫాక్సాకాన్ మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

# పారలల్ మీడియా

సంప్రదాయ మీడియా వేదికలకు సమాంతరంగా డిజిటల్ మీడియా ఎదుగుతూ వస్తోందన్న విషయం చాలామంది అనుభవం ద్వారా గమనిస్తున్న అంశమే.ఇప్పుడు దాని పరిధి దాటి విస్తారంగ విస్తరిస్తోంది.కరోనా ముసిరిన కాలంలో మరింత తలుపులు తెరుచుకున్నాయి.అనంతరం ఇంకా ఉధృతి పెరిగింది.దీని రూపం త్వరలోనే విక్రమస్వరూపం దాలుస్తుందని అందరూ వేస్తున్న అంచనా.యాండ్రాయిడ్ వ్యవస్థ ఊపందుకున్న నేపథ్యంలో,అరచేతిలోనే సమస్తం దర్శించుకొనే సంస్కృతిలోకి సమస్త ప్రపంచం వచ్చింది.ప్రింట్ మోడ్ లో ఉన్న పేపర్లు,టీవీలో వచ్చేఛానల్స్ ను చూడడం లేదని దాని అర్థం కాదు.కానీ,పాఠకుల,వీక్షకుల అలవాట్లు శరవేగంగా మారిపోతున్నాయి.మొబైల్ ఫోన్లు లేని వ్యక్తులు చాలా తక్కువమంది ఉంటారు.ఈ పరిణామాలను గమనిస్తున్న మీడియా వర్గాలు అందుకు అనుగుణంగా డిజిటల్ వేదికలను సమాంతరంగా పెంచుకుంటూ వెళుతున్నాయి.మరికొందరు డిజిటల్ మీడియాను మాత్రమే నడుపుతున్నారు.ఇది ప్రపంచ వ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామం.మన దేశంలోని కొన్ని ప్రముఖ మీడియా సంస్థలు సభ్యులుగా ఉంటూ 'డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్' (డీ ఎన్ పీ ఏ )ను స్థాపించారు.వీరందరూ తరచూ సమావేశమవుతూ వుంటారు.సాధకబాధకాలు, కష్టనష్టాలు చర్చించుకుంటూ ఉంటారు.ముఖ్యంగా బిగ్ టెక్ కంపెనీల ఆధిపత్యం,తమకు జరగాల్సిన న్యాయం,దక్కాల్సిన లాభంపై వారంతా ప్రధానంగా దృష్టి పెడుతున్నారు. ఇందులో భాగంగా సమావేశాలు జరుగుతూ వుంటాయి.వెబినార్ రూపంలో జరుగుతున్న సందర్భాల్లో విదేశీ సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొంటూ వుంటారు.ప్రస్తుతం 17 భారతీయ సంస్థలు 'డీ ఎన్ పీ ఏ'లో సభ్యులుగా ఉన్నాయి.కంటెంట్ నుప్లాట్ ఫార్మ్ పై పెడుతూ ప్రసారం/ప్రచురణతో పాటు ఆదాయాన్ని పంచే వ్యవస్థలు /సంస్థలు - డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ మధ్య అనుబంధం ఆరోగ్యకరంగా సాగడమే ప్రధానమైన ఉద్దేశ్యం.మనతో పాటు ఆస్ట్రేలియా,కెనడా, అమెరికా మొదలు అనేక దేశాల్లో సంబంధిత వ్యవస్థల మధ్య ముఖ్యంగా ఆదాయం విషయంలో వివాదాలు నెలకొంటున్నాయి. ఆస్ట్రేలియా వంటి దేశాల్లో కొన్ని పరిష్కారాలను పొందినట్లుగా తెలుస్తోంది.మిగిలిన దేశాలకు కూడా విస్తరణ జరగాలన్నది అందరి అభిలాష.బిగ్ టెక్ కంపెనీల జాబితాలో ప్రధానంగా గూగుల్, అమెజాన్ కనిపిస్తున్నాయి.కంటెంట్ ను వాడుకుంటున్నఈ సంస్థలు న్యూస్ పబ్లిషర్స్ కు ఆదాయాన్ని పంచడంలో అన్యాయం జరుగుతోందన్నది ప్రధాన చర్చనీయాంశం.ఆ యా దేశాల ప్రభుత్వాల సహకారం మీడియా సంస్థలకు అందాల్సి వుంది.చట్టాలను రూపొందించడం,అమలు చేయడం,సంస్థలకు అన్ని రకాలుగా రక్షణ కల్పించడం నిజంగానే ప్రభుత్వాల బాధ్యత.ఏఏ దేశాల్లో ప్రభుత్వాలు ఏ రకంగా ప్రవర్తిస్తున్నాయో తెలుసుకోవడం కూడా కీలకం. మీడియా సంస్థలన్నీ కలిసి తమ బంధాన్ని బలోపేతం చేసుకోవాలని చూస్తున్నాయి.ఇది మంచి పరిణామమే.కాకపోతే ఆచరణ విషయంలో ఐకమత్యం పట్ల అనుమానాలు కూడా లేకపోలేదు.ఈ మొత్తం ఎపిసోడ్ లో అంతర్జాతీయంగా ఉన్న ఉత్తమ పద్ధతులను అనుసరించడమే తరుణోపాయం.కంటెంట్ షేరింగ్ విషయంలోనూ ఒక కూటమి ఏర్పడడం అవసరంగా మీడియా సంస్థలు గుర్తిస్తున్నాయి.మీడియా సంస్థలు - టెక్ కంపెనీల మధ్య జరిగే ఒప్పందాలు,వాటి అమలు తీరే కీలకం. ప్రచురణకర్తలను విభజించి పాలించాలనే వ్యూహంలో గూగుల్ ఉన్నట్లు వీరందరూ భావిస్తున్నారు.ఆస్ట్రేలియా,కెనడాలో అమలవుతున్న విధానాలేభారత్ లోనూ రావాలన్నది వారి ఆకాంక్ష.టెక్ కంపెనీలు - పబ్లిషర్స్ మధ్య బేరసారాలు ఉండాలన్నది వీరందరి అభిమతం.ఆదాయం పంపకంలో పారదర్శకత ముఖ్యం.చట్టాలు తీసుకువచ్చినా పేస్ బుక్,గూగుల్ వంటి సంస్థలు అవి తమకు వర్తించకుండా మీడియా పబ్లిషర్స్ తో ఒప్పందాలు చేసుకుంటున్నాయనే మాటలు కూడా వినబడుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో బిగ్ టెక్ కంపెనీలు దారికి రావడం అంత తేలిక కాదు.మీడియా సంస్థలన్నీ ఏకమై చట్టాలను తెచ్చుకోవాలి. ఆదాయంతో పాటు కంటెంట్ లో నాణ్యత పెరగడం అతి ముఖ్యం.భారతదేశంలోడిజిటల్ మీడియాను నడుపుతున్న సంస్థలు ఎన్నో ఉన్నాయి. ఎంతోమందికి ప్రధాన ఉపాధి మార్గంగా అవతరించింది.డిజిటల్ మీడియా సంఘంలో ఏదో పది పెద్ద సంస్థలు సభ్యులుగా చేరి నిర్ణయాలు తీసుకుంటే సరిపోదు. చిన్నాపెద్ద అందరికీ వర్తించేలా, ఆదాయం పెరిగేలా,గుర్తింపు,రక్షణ కలిగేలా వీరంతా వ్యవహరించాలి.మీడియా సంస్థలు -టెక్ కంపెనీలు - ప్రభుత్వాలు అందరూ కలిసి నిర్ణయాలు తీసుకోవాలి.మార్కెట్ పరంగా చూస్తే డిజిటల్ మీడియా షేర్ రోజురోజుకూ పెరుగుతోంది.డిజిటల్ మీడియా అన్ని ముఖాల్లోనూ సర్వశక్తివంతమయ్యే రోజుల కోసం ఆశాభావంతో ఎదురుచూద్దాం.

# విదేశాలకు వెళ్ళే విద్యార్థులకు అండదండలు ఏవీ !

దేశంలో నిరుద్యోగం తాండవిస్తోంది. ఎంతచదువు చదివినా అందుకు తగ్గ ఉద్యోగాలు రావడం లేదు. ఉపాధి అవకాశాలు కూడా దక్కడం లేదు. బతకడమెలా అన్నది ఇప్పుడు వేధిస్తున్న సమస్య. దీంతో యువతలో అనేకులు అమెరికా తదితర యూరప్ దేశాలు తరలి వెళుతున్నారు. విదేశాల్లో అవకాశాలు లేవన్న ప్రచారం జరుగుతున్నా.. పట్టించుకోకుండా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఆకలి వారిని పరుగులు పెట్టిస్తోంది. బాధ్యతులు నిలువనీయడం లేదు. దీంతో అప్పులు చేసి విదేశాల్లో ఉన్నత చదువులు చదివి అక్కడే ఉద్యోగాలు సంపాదించాలన్న పట్టుదలతో దేశం వీడుతున్నారు. వీరికిచ్చే రుణాలు కూడా భారం అవుతు న్నాయి. ఈ క్రమంలో అమెరికా చదువులు..డాలర్ కలలు కల్లలవుతున్నాయి. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ఉపాధి అవకాశాలు దక్కకపోవడంతో చాలామంది అమెరికా తదితర దేశాలవైపు చూస్తున్నారు. ఉన్నత చదువులు చదువుకుని..అక్కడే ఏదో ఉద్యోగం చేసుకుని స్థిరపడాలన్న కాంక్ష ఏటేటా పెరుగుతోంది. దీనికితోడు దేశంలో దారుణంగా పరిస్థితులు ఉంటున్నాయి. ఏటా దాదాపు రెండున్నర లక్షలమంది ఉన్నత చదువులకు అమెరికాకు వెళుతున్నట్లు తెలుస్తోంది. విదేశాలకు వెళ్లి చదువుకునే వారికి ప్రభుత్వ పరంగా ఎలాంటి సాయం అందడం లేదు, బ్యాంకులు సులువుగా రుణాలు ఇవ్వడం లేదు. నిజానికి ఇది కూడా ఓ ప్రహసనంగా మారింది. ఫీజులకు అసవరమైన మొత్తాన్ని, ఇతరత్రా ఖర్చులను బ్యాంకులు నేరుగా ఇచ్చివుంటే విద్యార్థులకు బాధలు తప్పేవి. ప్రభుత్వ విధానాలు, బ్యాంకుల సక్రమంగా పనిచేసివుంటే.. బ్యాంకు రుణాల కోసం, చదువుల ఖర్చులు కోసం అడ్డదారులు తొక్కాల్సిన అవసరం వచ్చేది కాదు. ఈ విషయంలో కేంద్రం తీరు దారుణంగా ఉంది. విదేశాల్లో చదివేందుకు వెళ్లే విద్యార్థులకు ఉదారంగా రుణాలు ఇచ్చే పథకాలు రావాల్సి ఉంది. అలాగే ప్రభుత్వ పరంగానే కన్సల్టెన్సీ సాయం అందాలి. వారికి అమెరికా నిబంధనల మేరకు అసవరసమైన ఆర్థిక సాయం, టెక్నికల్ సాయం అందాలి. సులువుగా అమెరికా వెళ్లి చదువుకుని వచ్చేలా చూడాలి. కానీ అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. ఇకపోతే నానా తంటాలు పడి వీసా సంపాదించి ..అమెరికా లాంటి దేశాలకు వెళ్లే క్రమంలో అమెరికా వీసా నిబంధనలు, ఇమ్మిగ్రేషన్ విధానాలు తెలుసుకోక పోవడం వల్ల చాలామంది మోసపోతు న్నారు. దీనికితోడు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చిన కన్సల్టెంట్లు కూడా వీరి ఆత్రుతను సొమ్ముచేసుకుని సరైన గైడెన్స్ ఇవ్వడం లేదు. విదేశీ చదువుల కోసం ఎన్నో కలలు.. వాటిని సాకారం చేసుకొనేందుకు ఎన్నో రోజుల కష్టం.. వీసా వచ్చిందని విదేశాల్లో వాలిపోయినా, అక్కడి ఇమిగ్రేషన్ అధికారులు అడిగే ప్రశ్నలకు సరైన జవాబులు చెప్పలేక ఎయిర్‌పోర్టు నుంచే స్వదేశానికి తిరిగుటపా కట్టాల్సి రావడం ఎంతగా కుంగదీస్తుందో అర్థం చేసుకోవాలి. ఇలాంటి ఘటనలు విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లాయి. విదేశాల్లో చదువులు,ఉద్యోగాలకోసం ఎన్నో కలలు కని, వాటిని సాకారం చేసుకొనేందుకు ఎంతో కష్టపడి తీరా అవకాశం లభించాక కొందరు చేజేతులా వాటిని కోల్పోతున్నారు. గతవారం అమెరికాలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన భారతీయ విద్యార్థులు చిన్నచిన్న పొరపాట్ల కారణంగా, అవగాహన లేమితో స్వదేశం రావాల్సిన దుస్థితి ఏర్పడింది.

# చిన్న వయసులోనే ప్రధానియైన రాజీవ్‌గాంధీ



40 ఏళ్ల వయసులో భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ అప్పట్లో చిన్న వయస్కులైన నేతల్లో ఒకరు. అలాగే ఆయన తాత, నెహ్రూ కుటుంబంలో... జవహర్‌లాల్ తొలి ప్రధానిగా బాధ్యతలు చేపట్టేనాటికి వయసు 58 సంవత్సరాలు, ఆయన తల్లి ఇందిరా గాంధీ 1966లో మొదటిసారి ప్రధాన మంత్రి అయినప్పుడు ఆమె రాజీవ్ గాంధీ కంటె 8 ఏళ్ళు (48) పెద్ద. రాజీవ్‌గాంధీ 1944లో ఆగస్ట్ 20న ముంబైలో జన్మించారు. భారతదేశం స్వాతంత్ర్యం సాధించే నాటికి ఆయన తాత నెహ్రూ ప్రధానమంత్రి అయ్యేనాటికి రాజీవ్ వయసు కేవలం 3 సంవత్సరాలు మాత్రమే. ఆయన తల్లిదండ్రులు ఇందిరా ఫిరోజ్ లక్నో నుంచి ఢిల్లీకి మకాం మార్చారు. 1984 అక్టోబర్ 31న తల్లి ఇందిరా గాంధీ దారుణ హత్యకు గురైన సమయంలో ప్రధాన మంత్రిగాను, కాంగ్రెస్ అధ్యక్షునిగానూ ఆయన బాధ్యతలు చేపట్టారు.రాజీవ్ డెహ్రాడూన్ లోని వెల్హామ్ ప్రైమరీ స్కూల్ కు కొన్నిరోజులు వెళ్లాడు. తర్వాత రెసిడెన్షియల్ డూన్ స్కూల్ కు మారిపోయాడు. అక్కడే ఆయన అనేకమందితో స్నేహపరిచయాలను పెంచు కున్నారు. అప్పుడే తమ్ముడు సంజయ్ గాంధీ కూడా ఆయనతో కలిశారు. పాఠశాల విద్య పూర్తయిన తర్వాత కేంబ్రిడ్జి ట్రినిటీ కళాశాలలో చేరారు. అయితే రాజీవ్ లండన్ లోని చాలా త్వరగా ఇంపీరియల్ కళాశాలకు మారిపోయారు. అక్కడే మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సు చేశారు. రాజీవ్ కు రాజకీయాల పట్ల పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. ఫిలాసఫీ, రాజకీయాలు లేదా చరిత్ర గురించి పట్టించుకునే వారు కాదు. సైన్సు, ఇంజనీరింగ్ కు సంబంధించిన పుస్తకాలే ఎక్కువగా చదివే వారు.ఇంగ్లండ్ నుండి ఇండియాకు తిరిగి వచ్చాక ఢిల్లీ ఫ్లయింగ్ క్లబ్ ఎంట్రన్స్ పరీక్ష రాసి పాసై కమర్షియల్ పైలెట్ లైసెన్సు తీసుకుని, వెంటనే దేశీయ విమాన సంస్థ ఇండియన్ ఎయిర్ లైన్స్ లో పైలెట్ జీవితం ప్రారంభించారు. రాజీవ్ ఇంగ్లండ్ లోని కేంబ్రిడ్జ్ లో ఉన్న సమయం లోనే ఇంగ్లీష్ చదివే ఇటాలియన్ లేడీ సోనియాతో ఆయనకు పరిచయమై, ప్రేమగా మారి, 1968లో అక్కడే వివాహం చేసుకున్నారు. తర్వాత ఇద్దరు పిల్లలు రాహుల్, ప్రియాంకతో కలిసి వారు ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇంట్లో నివాసం ఉండేవారు.1980లో సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలో మరణించడంతో, తన తల్లిని అనేక సవాళ్లు చుట్టుముట్టిన పరిస్థితుల్లో రాజీవ్ రాజకీయాల్లో చేరాల్సిందిగా ఒత్తిడి బాగా పెరిగి, బలవంతంగానే ఉత్తరప్రదేశ్ లోని అమేథీ స్థానానికి పోటీ చేసి, ఉప ఎన్నికల్లో రాజీవ్ గాంధీ ఘన విజయం సాధించారు. 1984లో అక్టోబర్ 31వ తేదీన ప్రధాన మంత్రిగా ఉన్న ఇందిరాగాంధీ దారుణ హత్యకు గురికావడంతో రాజీవ్ ప్రధానమంత్రిగా, కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతులు స్వీకరించాల్సి వచ్చింది. తల్లి అంత్యక్రియలు పూర్తి కాగానే ఆయన లోక్ సభ ఎన్నికలకు వెళ్ళి ఫలితాల్లో అత్యంత ఘన విజయం సాధించారు. అంతకుముందు ఏడు సార్లు జరిగిన ఎన్నికల్లో కంటే రాజీవ్ హయాంలో ఎక్కువ సీట్లను సాధించారు. 508 లోక్ సభ సీట్లకు గాను 401 సీట్లు గెలుచుకున్నారు. ఆలస్యంగా, అయిష్టంగా రాజకీయాల్లో ప్రవేశించి కూడా ఇంత పెద్ద మెజార్టీ సాధించడం విశేషం. రాజీవ్ ప్రధానిగా భావి భారత దేశం ఎలా ఉండాలి అనే యోచించారు. వ్యక్తి తన కులం, పుట్టుక, మతం, రంగు మొదలైన వాటితో సంబంధం లేకుండా అభివృద్ధిని అనుభవించాలని ఆయన కోరుకున్నారు. యువతకు ఓటు హక్కును కల్పించడంలో, రాజ్యాంగంలోని 73వ ఆర్టికల్ ద్వారా స్థానిక సంస్థలకు నేరుగా కేంద్ర నిధులు వచ్చే విధంగా కృషి చేశారు. ఎన్నో ప్రజాహిత, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. 1984, అక్టోబరు 31 న తల్లి దారుణ హత్యకు గురైన తర్వాత ప్రధానమంత్రి అయిన రాజీవ్ 1989, డిసెంబరు 2 న సాధారణ ఎన్నికలలో పరాజయము పొంది, రాజీనామా చేసే వరకు ప్రధాన మంత్రిగా పని చేశారు. రాజీవ్ ప్రధానిగా ఉన్న సమయంలో బోఫోర్స్ కుంభకోణం ఆయన వ్యక్తిత్వాన్ని దెబ్బ తీసింది. మరియు 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమికి దారితీసింది. 1991 మేలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నెలరోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనేకచోట్ల 250 సభల్లో మాట్లాడారు. ఆయన మే 20 మధాహ్న సమయములో బయలుదేరి భువనేశ్వర్ మీదుగా, ఆంధ్ర ప్రదేశ్ లోని కొన్ని నియోజక వర్గాలలో పర్యటించారు. సాయంత్రం 6.30కి వైజాగ్ నుంచి బయలుదేరి చెన్నై చేరుకొని, సాయంత్రం 8.30ని, లకు స్థానిక కాంగ్రెస్ నాయకురాలు మరకతం చంద్రశేఖర్ తో కలిసి గ్రాండ్ వెస్టన్ ట్రంక్ రోడ్డు ఆలయ ప్రాంగణములో ఉన్న సభా ప్రాంగణానికి చేరుకున్నారు. కొద్దిసేపట్లోనే రాజీవ్ గాంధీ మానవ బాంబు పేలుళ్లతో హతమార్చ బడ్డారు. ఎల్‌టీటీఈకి చెందిన ఆత్మాహుతి దళం బాధ్యులు నళిని, శ్రీలంక జాతీయుడైన ఆమె భర్త మురుగన్ ఎల్‌టీటీఈ ఉగ్రవాదులతో కలిసి రాజీవ్ గాంధీ హత్యకు కుట్ర పన్నారు. మే 21న రాత్రి పది గంటల ప్రాంతంలో ఈ హత్య జరిగింది. ఈ దుర్ఘటనలో సుమారు 14 మంది హతులైనారు.

రామ కిష్టయ్య సంగన భట్ల

# యండమూరి వీరేంద్రనాథ్



మన పట్ల మనకు నమ్మకం ఎక్కువైతే దాన్ని 'ఓవర్-కాన్ఫిడెన్స్' అంటారు. నా మనసులో ఎక్కడో నాకు, మంచి మార్కులతో పాసయ్యాననే అహం ఉంది. అదీగాక కాలేజీ రోజుల్లో నేనొక గ్యాంగ్ లీడర్‌ని. ఆ అహంభావం నా బాడీ లాంగ్వేజ్ లో, మాటతీరులో ఎదుటి వాళ్లకి కనపడిపోతోందని అర్థమైంది. ఇంటర్వ్యూలో ప్రశ్నలు అడిగిన వాళ్లకి సిద్ధాంతపరంగా సమాధానం చెప్పేవాణ్ని తప్ప నా జవాబులో ప్రాక్టికల్ అప్రోచ్ ఉండేది కాదు. అంతే కాకుండా ఫ్యాక్టరీలో నాపై ఉద్యోగి కన్నా, నాకు ఎక్కువ నైపుణ్యం ఉందని నిరూపించుకోవడానికి ప్రయత్నించేవాడిని. ఇది తప్పే కదా. ఒక చిన్న ఉదాహరణ చెపుతాను. "మేము భవిష్యత్తులో ఏమి చదువితే మంచిది మాస్టారూ? కాస్త కెరియర్ కౌన్సెలింగ్ చెయ్యండి" అని ఒక లెక్కల టీచర్ని కొందరు విద్యార్థులు అడిగారు. వృద్ధుడైన ఆ టీచర్ నవ్వి, "ఒక్క ప్రశ్నతో మీరు కెరియర్ ఎలా నిర్ణయిస్తారు?' అని అనుమానించకుండా ఆన్సర్ వేగ0గా చెప్పండి. హైదరాబాదు నుంచి గంటకి 60 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తూన్న రైలు, 335 కిలోమీటర్ల దూరంలో ఉన్న విజయవాడ చేరటానికి ఎంతసేపు పడుతుంది?" అని అడిగారు."335 నిముషాలు" అన్నాడు మొదటివాడు. 'శహబాష్. ప్రశ్న పూర్తవ్వకుండానే అద్భుతంగా చెప్పావురా" అంటూ మెచ్చుకుని 'ఇంత చిన్న లెక్క తెలీదా?' అన్నట్టూ మిగతావారి వైపు చిరాగ్గా చూశారు. రెండోవాడు సంశయిస్తూ, "స్టేషన్ చేరే ముందు వేగం తగ్గుతుంది కదా. అదే ఆలోచిస్తున్నాను మాస్టారూ" అన్నాడు. కాస్త జనరల్ నాలెడ్జ్ ఉన్న మూడో అమ్మాయి "అది వందేభారత్ ఎక్స్-ప్రెస్సయినా కాజీపేటలోనో, వరంగల్లోనో ఆగాల్సిందేగా సారూ" అన్నది. నాలుగో అమ్మాయి టీచర్నే క్రాస్-ఎగ్జామ్ చేస్తూ, "వెళ్ళటం అంటే 'ఆగటమా'? చేరటమా? చేరటమంటే ఇంజను? రైలు చివరి పెట్టెనా?" అని ప్రశ్నించింది. అయిదోవాడి వైపు తిరిగి "నువ్వేం చెపుతావురా?" అని అడిగారు మాస్టారు. వాడు నవ్వి ఊరుకున్నాడు. "నువ్వు లెక్కల్లో చేరరా" మొదటివాడితో అని, రెండోవాడితో "నువ్వు హేతువు ఆలోచించావు. ఫిలాసఫీ చదువు. ఫిలాసఫీలో తర్క0 ఒక భాగం" అని, మూడో విద్యార్థిని వైపు తిరిగి, "నువ్వు గ్రూప్స్ కి ప్రిపేర్ అవటం బెటరు" అని నాలుగో అమ్మాయి వైపు చూస్తూ, "నువ్వు న్యాయశాస్త్రం చదువమ్మా" అన్నారు."మరి నేను?" అన్నాడు ఆఖరి వాడు. "ప్రశ్నకి సమాధానం చెప్పలేనప్పుడు మౌన మందహాసాన్ని ఆశ్రయించావు కాబట్టి, పొలిటికల్ సైన్స్ చదువు" అన్నారు. విద్యార్థులు ఆయనకి వినయంగా నమస్కరించారు. కథ ఇక్కడితో ఆగలేదు. ఇక్కడే ఒక గొప్ప మలుపు ఉంది."మీరు వెంటనే సమాధానం చెప్పకపోయేసరికి మీ తెలివి గురించి తక్కువ అంచనా వేశాను. నేనే లెక్కల్లో మాస్టర్ అనీ, నాకున్నదే జ్ఞానమనీ అనుకున్నాను. జ్ఞానమనే ఇంద్రధనస్సుకి ఇన్ని రంగులు ఉంటాయనీ, మీరు నా కన్నా గొప్పగా ఆలోచిస్తారనీ అనుకోలేదు. 'తెలివి ఒకంత లేని' అంటాడు లక్ష్మణకవి. మంచి పాఠం నేర్పారు. మీకు కాదు. మీ సమాధానాలు నా అహానికే కెరియర్ కౌన్సెలింగ్ ఇచ్చాయి" అన్నారు.మాస్టారు కేవలం లెక్కల దృష్టిలోనే ఆలోచించారు. నేను కూడా అలాగే, నాది 'తెలివి' అనుకున్నాను. అది అవతలివారికి 'పొగరు'గా కనబడుతుంది అనుకోలేదు. నాపై అధికారులకి నా 'నైపుణ్యం' సుపీరియాటీ కాంప్లెక్స్ గా కనబడుతోంది అని భావించ లేదు. ఇలా అనలైజ్ చేసుకోవటం వలన నా లోటుపాట్లు నాకు తెలిశాయి. 'చదువు' వేరు, 'ఉద్యోగం' వేరు. మనకి ఎన్ని తెలివితేటలు ఉన్నా, మనం చదివింది ఎంత గొప్ప చదువు అయినా, ఉద్యోగంలో మాత్రం ఒద్దికగా ఉండాలి. అంతే కాదు. "మనం ఆ సంస్థ పనికి ఎంత ఉపయోగపడతాం" అన్న దాని బట్టే మనకు ఆ సంస్థలో సముచిత స్థానం లభిస్తుంది తప్ప మన డిగ్రీ, తెలివీ బట్టి కాదు. ఈ ఆలోచన తరువాత నాలో ఒక అనూహ్యమైన మార్పు వచ్చింది. నా బాడీ లాంగ్వేజ్ మార్చుకున్నాను. నాకొచ్చినది చెప్పడం కాకుండా, వాళ్లకేం కావాలో తెలుసుకుని మాట్లాడటం నేర్చుకున్నాను. ఈ రెండు అంశాలు నా వ్యక్తిత్వాన్నీ, కెరీర్‌నీ పెద్ద మలుపు తిప్పాయి. ఒక్కముక్కలో చెప్పాలంటే, భవిష్యత్తులో ఆ తర్వాత ఏ ఉద్యోగానికి వెళ్లినా, వాళ్లు నన్ను ఇష్టపడేలా మలుచుకున్నాను. నాలో ఈ మార్పు తరువాత, నేను ఉద్యోగం చేస్తున్న రోజుల్లో యజమాన్యం, నేను ఉద్యోగం ఇస్తున్న రోజుల్లో నా వర్కర్లూ నన్ను ఇష్టపడటం మొదలుపెట్టారు.

సేనాధిపత్యం రమేష్

# మరో చరిత్ర...




సినిమా పుట్టిన దగ్గర నుండి ఇప్పటివరకు ఎన్నో ప్రేమ సినిమాలు వచ్చాయి.పోయాయి!ఇది మాత్రం ఒక క్లాసిక్ గా మిగిలిపోయింది..ఈ సినిమా 1978 లో రిలీజ్ అయినా ఇప్పటికి ఈ సినిమా స్టోరీ, బాల చందర్ గారి దర్శకత్వం, విశ్వనాథన్ గారి సంగీతం, కమల్ హాసన్ , సరిత, మాధవిల నటన ఇలా మరో చరిత్ర సినిమా అల్ టైం తెలుగు తమిళ భాషల్లో సూపర్ డూపర్ హిట్ అయి చరిత్ర సృష్టించింది.అయితే ఆ చరిత్ర వెనక ఉన్న ఆసక్తిరకర విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.ఈ సినిమాని నిర్మించింది ఆండాళ్ ప్రొడక్షన్స్ సంస్థ.ఈ సంస్థ మొదటి సినిమా అంతులేని కథ.ఈ సినిమాని కూడా బాల చందర్ గారే దర్శకత్వం వహించడం వలన సూపర్ డూపర్ హిట్ అయింది.దాంతో ఈ బ్యానర్ లోనే ఇంకొక సినిమా చేద్దాం అని అనుకున్నారు బాల చందర్ గారు అయితే ఈసారి తమిళ్ రీమేక్ కాకుండా డైరెక్ట్ తెలుగు సినిమా తీయాలని అది ఒక మంచి లవ్ స్టోరీతో అందరూ మెచ్చే సినిమా తీయాలని అనుకున్నారు.దానికి సంబంధించి ఒక మంచి కథను కూడా అనుకున్నారు.కథకు తగ్గట్టుగానే ఈ సినిమా రచయిత గణేష్ పాత్రో మంచి రచనతో పాటు ఈ సినిమాకి టైటిల్ ని కూడా అందించారు.మొదట గణేష్ గారు ఒక పత్రికలో రాసిన సీరియల్ పేరు " మరో ప్రేమకథ" సో, అదే పెడదాం అని అనుకున్నారు.దానికి బాల చందర్ గారు కూడా ఓకే అన్నారు కానీ ఆతర్వాత కొంతమంది ఈ కథ వింటుంటే ఇందులో చరిత్ర అనే పదం వస్తే బావుంటుంది అని అనడంతో మరో ప్రేమ చరిత్ర అని పెట్టారు.అయితే ప్రేమ అని టైటిల్ ఉంటె ప్రేక్షకులకి లవ్ స్టోరీ అని తెలిసిపోయి అంత కిక్కు ఉండదనుకొని కేవలం మరో చరిత్ర అని పెట్టారు.అలా ఆ టైటిల్ కుదిరింది.ట్విస్ట్ 1: హీరో పేరు బాలు ఎలా పెట్టారో తెలుసా? డైరెక్టర్ బాల చందర్ గారిని అందరూ ప్రేమగా బాలు అని పిలుస్తారు కాబట్టి హీరో పేరు బాలు ట్విస్ట్ 2 : హీరొయిన్ పేరు ని స్వప్న ?ప్రతి మగాడి జీవితంలో ఒక స్వప్న సుందరి ఉంటుంది కాబట్టి హీరోయిన్ పేరు స్వప్న అని పెట్టారు మూడో ట్విస్ట్: సంధ్య...చీకటి వెలుగుల మధ్య ఊగిసలాడే పాత్ర కాబట్టి సంధ్య అసలు ట్విస్ట్:ఈ సినిమా యూత్ కి ఎక్కువగా కనెక్ట్ అవ్వడంతో మరో చరిత్ర సినిమాలోలాగే అప్పటి పరిస్థితుల దృష్ట్యా చాలామంది విఫల ప్రేమికులు ఆత్మహత్య చేసుకున్నారుట.దాంతో ఈ సినిమా 200 డేస్ ఫంక్షన్ లో బాల చందర్ గారు నా జీవితంలో నేను చేసిన అతిపెద్ద తప్పు ఈ సినిమా తీయడం అని అందరికి క్షమాపణ చెప్పారు.

# మానవీయతే ప్రపంచ ప్రగతికి సోపానం

మానవత్వం మాయమైంది మానవత్వం నేతి బీరకాయలో నెయ్యి అయ్యింది స్వార్థం స్వారీ చేస్తోంది రాక్షసత్వం రాజ్యమేలుతుంది ఉగ్రవాదం ఉరకలేస్తుంది అగ్రవాధం అగ్రులు చాస్తూంది అహంకారం అలంకరణైంది ఆధిపత్యం ఆభరణమైంది విస్తరణ వాదం విజృంభిస్తోంది సామ్రాజ్యవాదం పంజా విరుస్తుంది అంతర్జాతీయ ఉద్రిక్తతలు ఉరకలు వేస్తునాయి అంతర్జాతీయ ఐక్య రాజ్య సమితి అలంకార ప్రాయమైంది అంతర్జాతీయ చట్టాల అమలు విస్మరణకు గురై యుద్ధ వాతావరణం నెలకొన్నది ఉక్రెయిన్ మరు భూమిగ మారింది ఇజ్రాయిల్ లో ఆయుధమోత బంగ్లా దేశ్ లో అరాచకం మానవ హక్కులు మంట కలుస్తున్నాయి సంఘవ్యతిరేక శక్తులు రెక్కలు తొడిగాయి చాందస వాదం గర్జిస్తోంది కులతత్వం మతతత్వం సమాజ జీవనశైలయ్యింది స్వార్థం సంకుచితత్వం అక్రమాలు అరాచకాలు నీతి నిజాయితీ అంతరించి సేవా గుణం ఇంకిపోయింది మహిళా అశ్లీల వస్తువైంది నేర రాజకీయాలు వర్ధిల్లుతున్నాయి ధనం మూలం జగత్ నానుడి మానవజీవన శైలి అయ్యింది దోపిడీ చట్టబద్ధమైంది దోపిడిమోసంకుట్ర కుయుక్తులుమూడు పువ్వులు ఆరుకాయలై అన్ని రంగాలలో అస్థిరత రాజ్యమేలుతోంది మానవ సంభందాలు మనీ సంభదాలై మసక బారినాయి స్నేహం మమత మమ కారాలు మానవీయత స్వార్ధ పరత్వానికి బలౌతున్నాయి రక్తసంభంధాలు పగలు ప్రతీకారాల మధ్య భంధీ అవుతున్నాయి అవినీతి సమాజ నీతి అయ్యింది ప్రేమానురాగాలు అంతరి ంచాయి ఆత్మీయత అభిమానం అనురాగాలు అనుబంధాలు సామాజిక హోదా పేరున పలుచబడుతున్నాయి విద్రోహం వట వృక్షమై వంచనే సంపదపై స్వార్థమే సౌభాగ్యమైంది వ్యక్తి స్వామ్యం పెరిగి సమిష్టి తత్వం తరిగింది సంఘర్షణే జీవన సమరమైంది సహనం సమన్వయం సంఘీభావం సమత సౌభ్రాతృత్వం సమానత్వం ఉనికి ప్రమాదంలో పడింది దయ కరుణ క్షమాగుణం కనుమరుగైనాయి ప్రార్థించే చేతుల కన్న సాయంచేసే చేతులు మిన్న అన్న సూక్తి స్ఫూర్తి తో ప్రకృతి విపత్తుల్లో యుద్ధాల్లో చిక్కుకున్న జనాన్ని చేరదీయాలి అవసరానికి ఆపన్న హస్తం అందించాలి నాకోసం కాదు మీకోసం అన్నది నినాదం కాకుండా సామాజిక జీవన విధానం కావాలి నిస్వార్థ సేవా సానుభూతి సంఘీభావం సామాజిక అవగాహన పరోపకారం మానవతా సూత్రాలకు మార్గ నిర్దేశం కావాలి అంటు వ్యాధుల నివారణలో ప్రమాదకరమైన సేవలు చేసిన వైద్యులు సైనికులు మానవీయతకు నిజమైన అంభాడిస్సర్లు కరోనా మానవత్వాన్ని మరిపించింది సాటి మనిషిని ప్రేమించే ఆప్యాయత అనురాగాల సంస్కృతి కొరవడింది భౌతిక దూరంతో బాధ్యతలు విస్మరించే మనుషుల సంఖ్య పెరిగింది భౌతిక దూరం మానవతను తుంచింది కరోనా కాలంలో డాక్టర్లు నర్సులు ప్రాణాధాతలై పారిశుధ్య కార్మికులు కరెంట్ కార్మికులు సామాజిక సైనికులైమీడియా జర్నలిస్టులు బాధ్యతాయుత మల్లెలై రోడ్డు పొడువునా ద్రాతృత్వంతో చేయందించిన మహోన్నతుల మానవత్వం కావాలి ఆకలి పేదరికం నిరక్షరాస్యత నిరుద్యోగం బాలకార్మిక వ్యవస్థ మానవ అక్రమ రవాణా లింగ వివక్ష లైంగిక దోపిడీ మహిళలపై అత్యాచారాలు డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం ప్రకృతి పర్యావరణ రక్షణ హక్కుల రక్షణ మానవ భద్రత ప్రపంచ ఉగ్రవాదాన్ని అరికట్టే మానవీయతకు పెద్ద పీటవెయ్యాలి.

నేదునూరి కనకయ్య

# సీఎం చంద్రబాబుపై ప్రజలకు మరింత విశ్వాసం పెరిగింది

## అనంతవరంలో పాల కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్



**మైలవరం, ఆగస్టు 19: (ఆంధ్రపత్రిక):** రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో వున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు అందజేయటం, రాజధాని అమరావతి నిర్మాణం కోసం చర్యలు మొదలుపెట్టడంతో ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం పై మరింత విశ్వాసం,నమ్మకం పెరిగిందని అన్నారు. మైలవరం మండలం అనంతవరం గ్రామంలో అనంతవరం మహిళ పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నాలుగు లక్షల పాతికవేల రూపాయలు వ్యయంతో నిర్మించిన నూతన పాల కేంద్రం భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కలిసి పాల్గొన్నారు. ముందుగా గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే వసంతకృష్ణ ప్రసాద్ తో కలిసి పాల కేంద్ర భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాప అధ్యక్షుడు దివంగత మాజీముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు కృషి వల్లే నేడు గ్రామాల్లో పాల సహకార సంఘాలు కొనసాగుతున్నాయన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లోటు బడ్జట్ లో వున్నా రైతులు, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండదండగా వుంటున్నారని చెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో అమూల్ లాంటి కార్పొరేట్ సంస్థలను తెచ్చి పాల సహకార సంఘాలను నాశనం చేయాలని ప్రయత్నించిందన్నారు.. రైతులందరూ ఎన్ని కష్టాలు ఎదురైనా ఒక మాట మీద నిలబడి వున్నందకు అభినందనలు తెలిపారు. అలాగే రైతులకు ఏ కష్టం వచ్చినా అండదండగా వుంటూ సహకారం అందించిన కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ సి.హెచ్. ఆంజనేయులు కృషిని కొనియాడారు. రాజధాని అమరావతితో పాటు మైలవరం అభివృద్ధి కూడా జరుగుతుందని తెలిపారు. త్వరలో ఇబ్రహీంపట్నం ఫెర్రీ ఘాట్ వద్ద కృష్ణనది హారతి కార్యక్రమం ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే గొల్లపూడి దగ్గర వెస్టన్ బైపాస్ పనులు ప్రారంభం కాబోతన్నాయన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తో కలిసి మైలవరం సమాగ్రాభివృద్ధి కృషి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో తొలిసారిగా పాల కేంద్ర భవనం ప్రారంభించటం సంతోషంగా వుందన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు చేయాలి, ప్రజాప్రతినిధులు మిగిలిన సమయంలో అభివృద్ది పై దృష్టి పెట్టాలి. గత ప్రభుత్వం ఈ విషమం మరిచిపోయి పాలన సాగిందన్నారు. జగన్ పాల సహకారం సంఘాలను నిర్వీర్యం చేయాలని చూశాడు అందుకే ప్రజలకు గద్దె దింపి బుద్ది చెప్పారన్నారు. అమూల్ సంస్థకు వేలాది కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్థులు జగన్ కట్టబెట్టాడని తెలిపారు. ప్రజలంతా ఏకంగా వుంటే ప్రజాస్వామంలో ఏ వ్యవస్థను ఎవరు ఏమి చేయలేరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ గూగులోతు కోటమ్మ, మండల పార్టీ అధ్యక్షులు తాతా పోతురాజు రాష్ట్ర నాయకులు జంపాల సీతా రామయ్య సీనియర్ నాయకులు బొందలపాటి సుధాకర్, కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ సిహెచ్ ఆంజనేయులు, అనంతపురం పాల కేంద్ర సొసైటీ అధ్యక్షురాలు బొందలపాటి శైలజ, కృష్ణాజిల్లా యూనియన్ డైరెక్టర్ ఈశ్వర్ బాబు, కృష్ణ జిల్లా యూనియన్ పాలకవర్గ సభ్యులుఉయ్యూరు అంజి రెడ్డి, చెరుకూరి ఝాన్సీరాణిపాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో ఘనంగా విఖనస జయంతి



**జగ్గయ్యపేట, ఆగస్టు 19, (ఆంధ్రపత్రిక) :** వై ఖానస ఆగమ కుల గురువు విఖనస మహర్షి జయంతి సందర్భంగా పట్టణంలోని కొత్త వెంకటేశ్వర స్వామి ఆలయంలో విఖ నస జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు తూ మాటి జయ నరసింహాచార్యులు, తూ మాటి కిరణ్ యోగానంద ల ఆధ్వర్యంలో పట్టణంలోని సీతారాంపురం లో ఉన్న శేషాచల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ( కొత్త వెంకటేశ్వర స్వామి) ఆలయంలో ఉదయం విఖనస మహర్షి మూలవిరాట్ మూర్తికి ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకాలను ప్రత్యేక అలంకారాలను అనంతరం ప్రత్యేక పూజల ను నిర్వహించారు. శ్రావణ పౌర్ణమి సందర్భంగా విఖ నసమహర్షి జయంతి విశేషాలను వైఖానస అర్చక ప్రముఖులు తూ మాటి జయ నరసింహాచార్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో వైఖానస ప్రముఖులు సిరి కొండ పురుషోత్తమాచార్యులు, వేదాంతం వెంకటాచార్యులు, అలహరి చక్రపాణి, వేదాంతం శ్రీధరాచార్యులు, గుడిపూడి భాను ప్రకాష్, మారుతి ప్రసాద్, వేదాంతం ఆంజనేయచార్యులు తదితర వైఖానస ప్రముఖులు అర్చకులు పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే కొకపూడి శ్రీనివాస రావు



**తిరువూరు ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక) :** భారతీయ సంస్కృతి సాంప్ర దాయాలను ప్రతిబింబింప చేసే రాఖీ పండుగ కుటుంబ బంధాలు, రక్తసంబంధాల్లోని ఔన్నత్యాన్ని, మానవ సంబంధాల్లోని పరమార్ధాన్ని తెలుపుతుందని తిరువూరు నియోజవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సోమవారం పేర్కొన్నారు. రాఖీని రక్షా బంధంగా భావించే ప్రత్యేక సంస్కృతి మనది. అన్నా చెల్లెళ్లు, అక్క తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు, ఆప్యాయతలకు ప్రతీక రక్షాబంధన్ అని తెలిపారు. మహిళలకు సంపూర్ణ రక్షణ, ఆర్థిక,సామాజిక భద్రత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రేమానుబంధానికి ప్రతిరూపం సోదర సోదరీమణులకు ప్రత్యేకం ఈ రక్షాబంధన్ ఉత్సవం. తిరువూరు నియోజవర్గ తెలుగింటి ఆడపడుచులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**జగ్గయ్యపేట, ఆగస్టు 19, (ఆంధ్రపత్రిక) :** జగ్గయ్యపేట పట్టణంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫోటో, వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. న్యూస్ లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. డాగురె కెమెరా తయారు చేసి ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ఫోటోగ్రాఫర్ల జీవితాలలో వెలుగులు నింపారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పలువురు గ్రాఫర్లు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా దివ్యమూర్తుల ప్రతిష్ఠా మహోత్సవం

### దేవతా మూర్తులను దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



**మైలవరం, ఆగస్టు 19: (ఆంధ్రపత్రిక) :** మైలవరం పట్టణంలో వేంచేసియున్న శ్రీ కంచి కామాక్షిసమేత ఏకాంబరేశ్వర స్వామి వారి దేవస్థానము నందు దివ్య మూర్తుల ప్రతిష్ఠా మహోత్సవం సోమవారం నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ ప్రతిష్ట మహోత్సవంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు పాల్గొన్నారు. ఆలయంలో అమ్మవారిని, దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. బాలా త్రిపుర సుందరి, శ్రీచక్రము, ఏకాంబరేశ్వర స్వామి, సిద్ధి గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, జంట నాగులు, కాలభైరవ, నవగ్రహాల దివ్య ప్రతిష్ఠా మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. యంత్రాలకు అభిషేకం, వైకల్యహోమం, వస్తుపూలు, యంత్రస్థాపన దేవతా మూర్తుల ప్రతిష్ట, పూర్ణబింతి, జయాదిహోమం, తీర్థప్రసాద వితరణ గావించారు. స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

### జగ్గయ్యపేట నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులుగా

# వల్లపునేని గోవిందరావు నియామకం

### నియామక పత్రం అందచేసిన అఖిల భారత చిరంజీవి యువత..



**జగ్గయ్యపేట, ఆగస్టు 19, (ఆంధ్రపత్రిక) :** జగ్గయ్యపేట నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షునిగా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన వల్లపునేని గోవిందరావుని చిరంజీవి యువత అభిమాన సంఘాల గౌరవ అధ్యక్షులు కొణిదల నాగబాబు మరియు అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రమణ స్వామి నాయుడు నియమించారని, నియామక పత్రాలు కూడా అందచేసారని పత్రిక ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోవిందరావు మాట్లాడుతూ చిరంజీవి గారు ఎన్నో సంవత్సరాలుగా తెలుగు చిత్ర పరిశ్రమకి రారాజు గా నిలిచారని, అదే విధంగా ఎన్ని సేవ కార్యక్రమాలు చేసారని, యువతకి రక్త దానం చేసే బాధ్యత ఆయన నుంచే నేర్చుకున్నారని అదే విధంగా రాబోయే రెండు రోజుల్లో చిరంజీవి జన్మదిన వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరుపుతామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. చిరంజీవి గారి అభిమానుల్లో ఒకరైన పవన్ కళ్యాణ్ గారు జనసేన పార్టీ స్థాపించారని ఎన్నో ఒడిదుడుకులు ఎదురుకుని నేడు ఉపముఖ్యమంత్రి పదవి వరించింది అని, అటు జనసేన నాయకులు కార్యకర్తలను కూడా కలుపుకుని ఈ కార్యక్రమాలను విజయవంతం చేస్తామని ఆయన తెలిపారు. నాకు ఈ అవకాశం కలిపించిన అఖిల భారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు యస్. కృష్ణప్రసాద్, యల్. శ్యామ్ ప్రసాద్, రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు ఇల్లూరి సుగుణబాబు, రాష్ట్ర చిరంజీవి యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ మోసిన్ అహ్మద్ , కృష్ణా జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు వర్రే హనుమ ప్రసాద్ లకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా నియోజకవర్గ కమిటీలలో భాగంగా నియోజకవర్గ ఉపాధ్యక్షుడుగా సురం సుధీర్, ఎక్సిక్యూటివ్ మెంబెర్ గా లింగాల అరవింద్, పట్టణ అధ్యక్షుడుగా జక్కంపూడి మల్లిఖార్జున్, జగ్గయ్యపేట మండల అధ్యక్షుడుగా పోట్లకాయల నాగయ్య, పెనుగంచిప్రోలు మండల అధ్యక్షుడు గా చంద్రకాంతి నవీన్ కుమార్, వత్సవాయి మండల అధ్యక్షులుగా దారెల్లి చిరంజీవి, జాయింట్ సెక్రటరీ గా అరిగేళ్ల త్రిశాంత్ ని నియమించటం జరిగింది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఈమని కిషోర్ కుమార్, షేక్ షౌకత్, జగ్గయ్యపేట మండల జనసేన అధ్యక్షులు తులసి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

### షిరిడి సాయిబాబా గుడికి రూ.2 లక్షలు విరాళాన్ని అందజేసిన

## ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**తిరువూరు ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక) :** తాడికొండ బస్టాండ్ దగ్గర గల షిరిడి సాయిబాబా గుడిని తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఆదివారం దర్శించుకున్నారు. గుడికి రెండు లక్షల విరాళాన్ని ఆలయ నిర్వాహకులకు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కుటుంబసభ్యులుతో కలిసి అందజేశారు. అనంతరం సాయిబాబానిదర్శనం చేసుకొని కుటుంబంతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబా ఆశీస్సులతో తిరువూరు నియోజవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే తిరువూరు నియోజవర్గం అభివృద్ధి బాటలో నడవాలని ప్రార్థించారు.

## కన్నులపండువగా ఆది దంపతుల గిరి ప్రదక్షిణ



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 19, (ఆంధ్రపత్రిక) :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ప్రతినెలా పౌర్ణమి సందర్భముగా లోక కల్యాణార్థం ఆది దంపతుల గిరి ప్రదక్షిణ నిర్వహిస్తున్నారు. ధర్మప్రచారం నిమిత్తం వేదపండితుల మంత్రోచ్చరణలు, అమ్మవారి నామ స్మరణలు, మంగళ వాయిద్యముల నడుమ శ్రీ కామధేను అమ్మవారి ఆలయం(ఘాట్ రోడ్ ఎంట్రన్స్ వద్ద) వద్ద శ్రీ స్వామి, అమ్మవార్లకు ఆలయ వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్వహించగా ఆలయ ఈవో కె ఎస్ రామారావు కొబ్బరి కాయ కొట్టి గిరిప్రదక్షిణ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు విశేషముగా పాల్గొన్నారు. గిరిప్రదక్షిణ కార్యక్రమము శ్రీ కామధేను అమ్మవారి ఆలయము, కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టి నగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, ఘాట్ రోడ్ మీదుగా డప్పులు, బేతాల నృత్యములు తదితర సాంస్కృతిక కార్యక్రమముల నడుమ తిరిగి ఆలయమునకు చేరుకున్నారు. గిరిప్రదక్షిణ మార్గము నందు ఆయా ప్రాంతాల్లోని భక్తులు ప్రచార రథములో కొలువై ఉన్న శ్రీఅమ్మవారు, స్వామి వార్లకు భక్తిశ్రద్ధలతో పూలు, పండ్లు, కొబ్బరికాయలు సమర్పించి, పూజలు చేసారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లను ప్రార్థించి, అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు.

### భవిత్ స్పెషల్‌నీడ్ చైల్డ్ సెంటర్‌లో

## రక్షాబంధన్ వేడుకలు



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 19, (ఆంధ్రపత్రిక) :** స్థానిక భవానిపురం ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డులోని భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంట ర్ నందు సోమవారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటర్ ప్రిన్సిపాల్ జె. సునీత మాట్లాడుతూ భవిత్ సెంటర్లో మానసికంగా బలహీనంగా ఉన్న విద్యార్థులకు విద్యాబుద్ధులతోపాటు ప్రతి పండుగ, వేడుకలు నిర్వహిస్తూ వారి మానసిక ఉల్లాసానికి కృషి చేస్తున్నామని చెప్పారు. రక్షాబంధన్ వేడుకల్లో భాగంగా తోటి పిల్లలకు రాఖీలు కట్టారని, ఇది వారికి ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని అన్నారు. భవిత్ స్పెషల్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ నందు విద్యార్థులకు స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, ఆక్యుపేషన్ థెరపీ వంటి సేవలను అనుభవం కలిగిన సిబ్బందితో అందిస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. భవానిపురంలో ఉన్న స్పెషల్ నీడ్ డెవలప్మెంట్ సెంటర్ అందిస్తున్న సేవలను స్పెషల్ నీడ్ విద్యార్థులు తల్లిదండ్రులు నియోగించుకోవాలని కోరారు.సాధారణ పిల్లల మాదిరిగా వీరిని తీర్చిద్దడమే సెంటర్ ముఖ్యోద్దేశ్యమని ప్రిన్సిపాల్ సునీత తెలిపారు. సెంటర్ వివరాల కొరకు 99 85 95 13 97, 95 73 99 29 20 నెంబర్లను సంప్రదించాలని కోరారు.కాగా రక్షాబంధన్ వేడుకల్లో భవిత్ స్పెషల్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గండ్రాయి మెయిన్ స్కూల్‌లో రక్షాబంధన్



**జగ్గయ్యపేట, ఆగస్టు 19, (ఆంధ్ర పత్రిక) :** మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాల గండ్రాయి మెయిన్ నందు రక్షాబంధనం కార్య క్రమా న్ని ఘనంగా నిర్వహించారు .మగ పిల్లలందరికి ఆడపిల్లలచే రాఖీలను కట్టించి అనంతరం చాక్లెట్స్ అందించటమైనది. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, ఉపాధ్యాయులు సుబ్బారావు, దేవ దానం, జ్యోతి కుమారి, ముక్తేశ్వర రావు, ఆయా కృష్ణవేణి పాల్గొన్నారు.

ఆంధ్రపత్రిక
జిల్లాలకు విలేఖరులు కావలెను
స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన
ఏకైక దినపత్రిక - స్థాపితం - 1914
గుంటూరు, బాపట్ల, ఒంగోలు జిల్లాలోని
నియోజకవర్గాలకు
మరియు మండలాల వారిగా
విలేఖర్లు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9849998069, 8639287624

# గుణదల ఇయస్ఐ హాస్పిటల్‌ను 300 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేస్తాం

- 10 లక్షల వరకు ఉచిత చికిత్స అందిస్తాం...
- రాష్ట్రంలోని ఇయస్ఐ హాస్పటల్స్‌కు పూర్వ వైభవం తీసుకొస్తా...
- గత ఐదు సంవత్సరాల్లో గత ప్రభుత్వం ఇయస్ఐ ఆసుపత్రులను నిర్వీర్యం చేసింది
- వైయస్సార్ బీమా పేరుతో సొంత ఇన్సూరెన్స్ కంపెనీ ఏర్పాటు చేసి గత ప్రభుత్వం అవకతవకలకు పాల్పడింది..
- కేంద్రం నుంచి వచ్చిన నిధులన్నీ గత ప్రభుత్వం పక్కదారి పట్టించింది...
- ఈ విషయమై విజిలెన్స్ విచారణ జరిపిస్తాం...
- వచ్చే ఐదు సంవత్సరాల్లో ఇయస్ఐ మెంబర్ షిప్ 25 లక్షలకు పెంచుతాం...
- రాష్ట్ర కార్మిక కర్మాగారాలు బాయిలర్స్ అండ్ ఐయమ్ఎస్ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్







**గుణదల, ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక) :** గుణదల ఇయస్ఐ ఆసుపత్రిని 300 పడకుల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడంతో పాటు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించుటకు ప్రణాళిక సిద్ధం చేశామని రాష్ట్ర కార్మిక కర్మాగారాలు బాయిలర్స్ అండ్ ఐయమ్ఎస్ శాఖా మంత్రి శ్రీ వాసం శెట్టి సుభాష్ అన్నారు. గుణదలలోని ఇయస్ఐ ఆసుపత్రి నూతన ప్రాంగణాన్ని సోమవారం మంత్రి వాసం శెట్టి సుభాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 1968లో ప్రారంభించి లక్షలాది కార్మిక కుటుంబాలకు వైద్య సేవలందిస్తూ ప్రస్తుతం 110 పడకలున్న ఈ ఆసుపత్రిని 300 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రంలోని ఇయస్ఐ ఆసుపత్రిలన్నింటిని దశలవారిగా అభివృద్ధి చేయనున్నామన్నారు. ఇందు నిమిత్తం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అన్నారు. కార్మిక కుటుంబాలకు సత్వర వైద్య సేవలందే విధంగా ఇయస్ఐ ఆసుపత్రిలోని అన్ని రోగాలకు వైద్యం అందే విధంగా ఇయస్ఐ ఆసుపత్రులన్నిటిని అభివృద్ధి చేస్తామన్నారు. గత 5 ఏళ్ళగా ఇయస్ఐ హాస్పటల్స్‌ను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని సరైన పరికరాలు లేకుండా ఉద్యోగ కాళీలను భర్తీ చేయికుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. వైఎస్ఆర్ భీమా పేరుతో సొంత ఇన్సూరెన్స్ కంపెనీ ఏర్పాటు చేసి అవకతవకలకు పాల్పడిరదని వీటిపై విజిలెన్స్ విచారణకు ఆదేశించమన్నారు. కేంద్రం నుండి వచ్చిన నిధులన్నింటి గత ప్రభుత్వం పక్కదారికి మళ్ళించిందని కార్మిక శాఖను బ్రస్టు పట్టించిందని మంత్రి అన్నారు. 10 మంది కార్మికులున్న ప్రతి సంస్థను ఇయస్ఐ పరిధిలోకి తెస్తామని ఇయస్ఐ మొంబర్ షిప్ పెంచుతామని వచ్చే 5 సంవత్సరాల్లో 25 లక్షల మొంబర్ షిప్ పెంచే లక్ష్యంలో పనిచేస్తున్నామని మంత్రి వాసం శెట్టి సుభాష్ అన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మెహన్‌రావు మాట్లాడుతూ వ్యవసాయం తరువాత ప్రాధాన్యతగల కార్మిక రంగాన్ని ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమానికి నిధులు కేటాయిస్తాయి అని అన్నారు. గుణదల ఇయస్ఐ ఆసుపత్రిని కార్మిక కుటుంబానికి ఆరోగ్య భరోసా అందించే విధంగా తీర్చిదిద్దుతామని శాసనసభ్యులు గద్దె రామ్మెహన్‌రావు అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్మిక కర్మగారాలు బాయిలర్స్ అండ్ ఐయమ్ఎస్ శాఖ ప్రభుత్వ కార్యదర్శి యంయం నాయక్, యంఎల్‌సి పి. ఆశోక్ బాబుకార్మిక రాజ్య భీమా వైద్య సేవల డ్కెరెక్టర్ వి. ఆంజనేయులు, ఇయస్ఐసి ప్రాంతీయ సంచాలకులు ఎ. వేణుగోపాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

## పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర





**మచిలీపట్నం ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక) :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం మచిలీపట్నం డివిజన్ ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగరం లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఎక్సైజ్ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో మణిపాల్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన మహిళల ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని మంత్రి కొల్లు రవీంద్ర, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ ఎస్. సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ గత తరాన్ని, నేటి తరానికి భవిష్యత్ తరానికి అందించడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. ఫోటోగ్రఫీలో ఎన్నో మార్పులు వచ్చాయని నూతన టెక్నాలజీని ఎప్పటికప్పుడు అందుపుచ్చుకొని వినూత్న ప్రయోగాలకు శ్రీకారం చుట్టాలన్నారు. ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉందని అన్నారు. దక్షిణ భారతదేశంలో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె విగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేసిన ఘనత ఒక్క మచిలీపట్నం ఫోటోగ్రాఫర్స్ కి మాత్రమే దక్కిందని అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ ఎస్. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం, వారి వ్యాపార అభివృద్ధి, పిల్లల చదువులు కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా సరళంగా రుణాలు మంజూరు చేస్తామని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చేటువంటి రుణాలను సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తరచుగా వైద్య శిబిరాలు నిర్వహించడం మరియు మారుతున్న టెక్నాలజీని గ్రామీణ ప్రాంతాల్లో ఫోటోగ్రాఫర్ అందించడానికి అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని తెలియజేశారు. జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం ఇన్చార్జి బండి రామకృష్ణ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని, వినియోగదారుల యొక్క నమ్మకాన్ని మరింత పెంచుకోవాలని అన్నారు. మణిపాల్ హాస్పిటల్ వైద్య బృందం మాట్లాడుతూ మారుతున్న ఆహార విషయంలో ప్రకృతి పర్యావరణంలో లోపంతో క్యాన్సర్ బాధిత సంఖ్య పెరుగుతుందని అన్నారు. ముఖ్యంగా మహిళల్లో వచ్చే రొమ్ము క్యాన్సర్ ను మామోగ్రఫీ ద్వారా నిర్ధారణ చేసుకోవచ్చని అన్నారు. క్యాన్సర్ ను ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తే నివారణ సులభమని అన్నారు. ప్రతి మహిళ 40 సంవత్సరాలు దాటిన తర్వాత క్యాన్సర్ ప్రాథమిక పరిస్థితి చేసుకోవడం ఆరోగ్యకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్లు సత్యనారాయణ నాగేశ్వరావులను మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం డివిజన్ ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలంకుర్తి శేష కార్యదర్శి వంక అనంత కుమార్ కోశాధికారి మట్టా శ్రీరామ్ ఇతర కార్యవర్గ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వైద్య శిబిరంలో 200 మంది మహిళలుకి క్యాన్సర్ నిర్ధారణ కోసం ప్రాథమిక పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు గొర్రెపాటి గోపీచంద్, జనసేన పార్టీ నాయకులు మాదివాడ రాము, పినిశెట్టి వేణు నాలుగో డివిజన్ కార్పొరేటర్ పినిశెట్టి ఛాయాదేవి మచిలీపట్నం నగర కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు పలువురు ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు పాల్గొని డాగురె విగ్రహానికి పూలమాలలు వేశారు.

# మెగాస్టార్ చిరంజీవి 69వ జన్మదిన వేడుకలకు ముస్తాబౌతున్న నూజివీడు జనసేన కార్యాలయం



**నూజివీడు, ఆగస్టు 19, (ఆంధ్రపత్రిక) :** నూజివీడు నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు యర్రంశెట్టి రాము నూజివీడు డివిజన్ చిరంజీవి యువత అధ్యక్షులు బండారు రాజు, ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు పల్నాటి మురళి , ఉమ్మడి కృష్ణాజిల్లా బ్లడ్ డోనర్స్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ ముమ్మలనేని సునీల్ కుమార్ నూజివీడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పందిరిపల్లి సంతోష్, నూజివీడు పట్టణ అధ్యక్షులు షేక్ బాజీ , నూజివీడు మండల అధ్యక్షులు దొడ్ల నాగాంజనేయులు ఆగిరిపల్లి మండల అధ్యక్షులు పొన్నూరు రాము ముసునూరు మండల అధ్యక్షులు ముత్యాల స్వామి చాట్రాయి మండల అధ్యక్షులు తుమ్మలపల్లి పాపారావు తదితరల ఆధ్వర్యంలో నూజివీడు పట్టణంలో, డాక్టర్ అన్నపూర్ణ హాస్పిటల్ పక్కన, శ్రీ రామాంజనేయ కాంప్లెక్స్ లో ఉన్న నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో పద్మవిభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకొని ఆగష్టు 22న ఉదయం 10 గంటలకు కేక్ కటింగ్ కలదు, తదుపరి సీనియర్ అభిమానులు అయిన నూజివీడు చిరంజీవి అభిమాన సంఘం వ్యవస్థాపక సభ్యులు మాజీ కౌన్సిలర్ కస్తూరి రమేష్ కి,నూజివీడు చిరు అండ్ పవన్ సేవా సమితి అధ్యక్షులు దాచేపల్లి హనుమంతరావు కి ఒట్టిగుడిపాడు గ్రామ చిరంజీవి యువత మాజీ అధ్యక్షులు బండారు శివ కి, నూజివీడు నియోజకవర్గ చిరంజీవి యువత మాజీ అధ్యక్షులు , నూజివీడు నియోజకవర్గం జనసేన పార్టీ ముఖ్య నాయకులు, పోరాటయోధులు ముత్యాల కామేష్ కి చిరు సత్కారాలు చేయాలని నిర్ణయించడం జరిగింది...

అలాగే పదో తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యుత్తమమైన మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను సత్కరించాలని నిర్ణయించడం జరిగింది..ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి, ప్రశ్నించే ప్రజా గొంతుక, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు, హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు మరీదు శివరామకృష్ణ హాజరవుతున్నారు. కావున నూజివీడు నియోజకవర్గంలో ఉన్న చిరంజీవి అభిమానులు, పవన్ కళ్యాణ్ అభిమానులు, మెగా కుటుంబ అభిమానులు, జనసేన పార్టీ నాయకులు, జనసేన కార్యకర్తలు, జన సైనికులు, వీర మహిళలు, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నామని చిరంజీవి యువత నూజివీడు నాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు.

# జిల్లాలో అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తాం



**నూజివీడు ఆగస్టు, 19, (ఆంధ్రపత్రిక) :** ఈనెల 23వ తేదీన జిల్లాలోని అన్ని గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటుచేసి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టవలసిన పనులను చర్చించి తీర్మానిస్తామని జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు చెప్పారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా చేపట్టవలసిన పనులపై రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ కార్యదర్శులతో కలిసి రాష్ట్రంలో జిల్లాపరిషత్ సీఈఓ, పంచాయతీరాజ్, డ్వామా, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రాష్ట్రంలో మరింత సమర్ధవంతంగా అమలు చేసి, గ్రామాల అభివృద్ధికి అవసరమైన పనులు చేపట్టి మన రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో నిలిపేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ నెల 23వ తేదీన రాష్ట్రంలోని అన్ని గ్రామాలలోనూ గ్రామ సభలు ఏర్పాటుచేసి, ఆయా గ్రామాలలో 2024-25 సంవత్సరంలో చేపట్టవలసిన పనులపై గ్రామస్థులను భాగస్వాములను చేయాలనీ, వారితో చర్చించి, వారు కోరిన పనులు చేపట్టేలా తీర్మానం చేయాలన్నారు. గ్రామ సభలను 'నామ్ కే వాస్తే' లా కాకుండా ఆ గ్రామంలోని ప్రజలందరూ పాల్గొని, ఆ గ్రామంలో వారికి అవసరమైన పనులు ప్రతిపాదించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి అని బాపూజీ కన్న గ్రామ స్వరాజ్య స్థాపన స్ఫూర్తితో గ్రామ సభల నిర్వహణ జరగాలన్నారు. ఉపాధి హామీ పనులలో ఎటువంటి అవినీతికి తావులేకుండా పారదర్శకత, జవాబుదారీతనంతో నిర్వహించాలన్నారు. సామాజిక తనిఖీలో వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి విచారణ చేసి, చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్ మాట్లాడుతూ వికసిత్ భారత్ , వికసిత్ ఆంధ్రప్రదేశ్ స్ఫూర్తితో జిల్లాలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు గుర్తించేందుకు జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రివర్యులు సూచనల మేరకు ఈనెల 23 న జిల్లాలోని అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఉపాధి హామీ పథకంలో 4 విభాగాలలో పనులు గుర్తిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ కె. ఎస్. ఎస్. సుబ్బారావు, డ్వామా పీడీ రాము, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సత్యనారాయణ, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పీడీ రవికుమార్, ఉద్యానవనాలు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్, ప్రభృతులు పాల్గొన్నారు.

# సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించండి



**నూజివీడు, ఆగస్టు 19, (ఆంధ్రపత్రిక) :** నూజివీడు పట్టణంలో స్వాతంత్ర సమరయోధులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం ఏర్పాటు కోసం అధికారులు స్థలాన్ని కేటాయించాలని సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహ కమిటీ అధ్యక్షులు పామర్తి రవిబాబు కోరారు. ఈ మేరకు అన్ని శాఖలకు చెందిన అధికారులను, మంత్రి పార్థసారధికి విన్నవించనున్నట్లు రవిబాబు సోమవారం తెలిపారు. సర్దార్ గౌతు లచ్చన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న మీకోసం కార్యక్రమంలో ఆర్డిఓ వై భవని శంకరి కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో బడుగు బలహీన వర్గాల ప్రజలను సమాయత్తం చేసి, వీరోచిత పోరాటానికి నడుం బిగించిన మహోన్నత నేత సర్దార్ గౌతు లచ్చన్న అన్నారు. బడుగు బలహీన వర్గాల పోరాటం, హక్కుల సాధనకు గౌతు లచ్చన్న అండగా నిలబడి తరతరాల నేతలకు స్ఫూర్తిగా నిలిచినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ స్ట్రాంగ్ వార్నింగ్



**మచిలీపట్నం ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక) :** అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం లో, అధికారుల తో అర్జీల గురించి చర్చిస్తున్న తరుణంలో కొంతమంది అధికారులు సెల్ ఫోన్ మాట్లాడుతూ కనిపించారు. దీనిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఫోన్లు మాట్లాడే అధికారులు బయటకు వెళ్లి ఫోన్ మాట్లాడండి అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎంతో విలువైన ప్రజా సమస్య పరిష్కార వేదిక కార్యక్రమంలో అధికారులు బాధ్యతా యుతంగా వ్యవహరించాలన్నారు.

# భయం గుప్పెట్లో బందరు నగరం

- ఎన్నారై ఇంట్లో చోరీ - తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్..



**మచిలీపట్నం ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక) :** దొంగల భయంతో నగరం విల విలలాడుతోంది.సాక్షాత్తు జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం ఎదురుగా దొంగలు చోరీకి పాల్పడటం సంచలనం రేకెత్తించింది.ఎస్ వి వి సత్యానందం నోబుల్ కళాశాల రిటైర్డ్ అధ్యాపకులు. ఆ ఇంట్లో తన కుమార్తె సూర్యకుమారి నివాసం ఉంటున్నారు. మూడు రోజుల క్రితం అనారోగ్య సమస్యతో హైదరాబాద్ ఆసుపత్రికి వెళ్లారు.ఇంట్లో ఎవరు లేని సమయంలో రెక్కి నిర్వహించిన ముగ్గురు దొంగలు చాకచక్యంగా ముఖానికి మాస్కులు ధరించి దొంగతనానికి పాల్పడ్డారు. ఆదివారం అర్ధరాత్రి ఈ సంఘటన జరిగింది.దొంగలు ఇంటి గోడ దూకి షుమారు మూడు లక్షల విలువగల బంగారం, వెండి, నగదు అపహరించారు.మచిలీపట్నం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది.విచారణ చేపట్టిన ఎస్ఐ రాజు దర్యాప్తు చేస్తున్నారు. ఈమధ్య నగరంలో తరచూ దొంగల బెడద ఎక్కువైంది.రాత్రిపూట పోలీస్ నిఘా కూడా కరువైంది. దొంగలు తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్ గా చేసుకుని చాకచక్యంగా తమ పని కానిచేస్తున్నారు. నగరంలో గత రెండు నెలలుగా ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ దొంగలు ముసుగులు ధరించి దర్జాగా తమ లక్ష్యాన్ని నెరవేర్చుకొని సునాయాసంగా తప్పించుకుంటున్నారు. పోలీసు శాఖ ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని దొంగతనాలు జరగకుండా అరికట్టాలని ప్రజానీకం కోరుకుంటున్నారు. అంతేగాక నగరంలోని వీధుల్లో లైటింగ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటం వల్ల దొంగతనాలు కూడా ఎక్కువ అవుతున్నాయి. నగరపాలక సంస్థ అధికారులు నగరంలో వీధిలైట్లు వెలగని ప్రాంతాలను గుర్తించి తక్షణమే ఆయా ప్రాంతాల్లో లైట్లు వేయిస్తే దొంగతనాలు కొంతమేరకు అరికట్టవచ్చని అనుకోవడం గమనార్హం. మరి వీధిలైట్ల నిర్వహణలో నగరపాలక సంస్థ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని ఆశిద్దాం.



రాఖీ పౌర్ణమి సందర్భంగా ఉండవల్లిలో సి.ఎమ్.చంద్రబాబుని విద్యా శాఖ ఐటి మానవవనరుల శాఖా మంత్రి లోకేష్ బాబుని కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన మాజీ మినిష్టర్ పీతల సుజాత, అంగన్వాడీ డ్వాక్రా సాధికార రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత, మాజీ జడ్‌పి చైర్మన్ గద్దె అనూరాధ కలిసి శుభాకాంక్షలు తెలియ జేయటం జరిగినది.

# ఘనంగా చండీ హోమం



**వేమవరం (గుడ్లవల్లేరు మండలం) ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక)** గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామంలో శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం లో శ్రావణ పౌర్ణమి సందర్భంగాఘనంగా చండీ హోమం నిర్వహించడం జరిగింది.విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ఈవో దగ్గరుండి పర్యవేక్షించారు.

# 21న జరిగే భారత్ బందును విజయవంతం చెయ్యండి

## మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు



**కంకిపాడు, ఆగస్టు 19, (ఆంధ్రపత్రిక) :** యస్సీ. యస్టీ వర్గీకరణ పై ఆగస్టు 1న, యస్సీ వర్గీకరణ చేస్తూ ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఈనెల 21న, చేపట్టే భారత్ బంద్ లో భాగంగా బంద్ ను విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు పిలుపునిచ్చారు. కంకిపాడు లాకులవద్దఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట సోమవారం రాజు విలేకరులతో మాట్లాడారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ దేశవ్యాప్తంగా దళిత సంఘాలు సంయుక్తంగా ఈనెల 21న భారత్ బంద్ కు పిలుపునిచ్చినట్లు,ఈ బంద్ కు మాల మహానాడురాష్ట్ర కమిటీ మద్దతు తెలియజేసినట్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు తెలిపారు. యస్సీ వర్గీకరణ కేవలం మోడీ ప్రకటనగా భావిస్తూ దళితులను విచ్చిన్నం చేస్తున్నటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వ్యతిరేకిస్తూ వర్గీకరణ విషయాన్ని సమర్థిస్తామని చెబుతున్న పార్టీలకు భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని రాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్రె చిట్టిబాబు, పామర్రు నియోజకవర్గ అధ్యక్షులు దర్శి శ్రీనివాస్ గాంధీ, పెనమలూరు నియోజకవర్గం అధ్యక్షులు పైయర్ద రామకృష్ణ, గన్నవరం నియోజకవర్గ అధ్యక్షుడుసరిహద్దు ఆంథోని, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి అధికారులకు వినతి



**జగ్గయ్యపేట, ఆగస్టు 19, (ఆంధ్రపత్రిక) :** జగ్గయ్యపేట రైతు బజార్ ముందు సెంటర్ డివైడర్ స్థానంలో కందకాన్ని పూడ్చి రోడ్డుకు సమానంగా చేయాలని, జగ్గయ్యపేట-కోదాడ రోడ్డు నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరిం చాలని, ఆర్ అండ్ బి రోడ్లను శుభ్రం చేసేందుకు డస్ట్ అబ్జర్వర్ యంత్రాలను తీసుకురావాలని రోడ్ల విస్తరణలో తొలగించిన చెట్ల స్థానం లో కొత్త మొక్కలను నాటాలని పట్టణంలో డాంగే నగర్ చెందిన సామా జిక కార్యకర్త లంకపల్లి రవి ప్రసాద్ ఆర్ అండ్ బి అధికారులకు సోమ వారం వినతిపత్రం అందజేశారు.

# అక్క చెల్లెమ్మలకు రాఖీ పూర్ణిమ శుభాకాంక్షలు

## మంత్రి రవీంద్ర





**మచిలీపట్నం ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక) :** ఆత్మీయతకు, అనురాగానికి ప్రతీకగా నిలిచే రాఖీ పూర్ణిమ సందర్భంగా రాష్ట్ర గనులు, మైనింగ్ ఎక్సైజ్ జియాలజీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అక్క చెల్లెమ్మలకు శుభాకాంక్షలు తెలిపారు.మహిళా సంరక్షణ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నడుచుకుంటుందని హామీ ఇచ్చారు.టీడీపీ ఏర్పాటు నుండి మహిళలకు తొలి ప్రాధాన్యం ఇస్తూ వచ్చిందన్నారు.ఇకపై కూడా అదే విధమైన ప్రాధాన్యం ఇస్తుందని హామీ ఇచ్చారు.ప్రభుత్వపరంగా ఇచ్చే పథకాలను, ఆస్తులను మహిళల పేరుపై ఇచ్చే సంస్కరణలు మొట్టమొదటగా తీసుకొచ్చింది టీడీపీనే అన్నారు.మహిళా సాధికారత కోసం డ్వాక్రా సంఘాలు, బాలికా విద్యకు ప్రోత్సాహం, స్థానిక సంస్థలలో మహిళలకు రిజర్వేషన్లు వంటి విప్లవాత్మక నిర్ణయాలు అమలు చేశాం అన్నారు.ఆడబిడ్డల ఆత్మగౌరవం, భద్రత,సంక్షేమానికి, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.మహిళలకు అన్ని విధాల అండగా నిలిచే బాధ్యత తీసుకుంటాం అన్నారు.రక్షా బంధన్ సాక్షిగా మహిళల రక్షణకే తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యం అన్నారు.

# కిడ్నీ వ్యాధితో మహిళ మృతి



**ఎ.కొండూరు ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక) :** ఎ. కొండూరు మండలం చీమలపాడు పెద్దతండాకు చెందిన జరపల దుర్గ (60) గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ వైద్య సేవలు పొందుతుంది. వ్యాధి ఉదృతం కావడంతో ఆదివారం రాత్రి మృతి చెందింది. మృతదేహాన్ని ఎ. కొండూరు మండల సిపిఎం నాయకులు సందర్శించి ఘనంగా నివాళులర్పించి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని. ఎక్స్ గ్రేషియారూ 10 లక్షలు చెల్లించాలని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు మండల నాయకులు పానెం ఆనందరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు భూక్యా జమలమ్మ సిఐటియు జిల్లా నాయకులు బలగాని వెంకటేశ్వరావు సోమేశ్వర రావు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా జ్యూయలరీ ప్రారంభోత్సవం



**జగ్గయ్యపేట, ఆగస్టు 19, (ఆంధ్రపత్రిక) :** జగ్గయ్యపేట పట్టణం ముక్త్యాల రోడ్డు బంగారు కొట్ల సెంటర్ నందు శ్రీరామ్ సుబ్బారావు జువెలర్స్, వెండి, బంగారం మరియు డైమండ్ జ్యూయలరీ మెగా షోరూమ్ ను ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురామ్ గారు, శాసన సభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాత య్య మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు చేతుల మీదుగా ప్రారంభించారు.

# ఫైళ్ళ ధగ్గం వెనుక కుట్రదారులను అరెస్టు చేయండి

## అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య డిమాండ్



**అమరావతి, ఆగస్టు 19, (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలో మునుపెన్నడూ లేనివిధంగా ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ళు ధగ్దం అవుతున్నాయని, వీటిపై విచారణ పేరిట కాలయాపన చేయకుండా ఫైళ్ళ ధగ్దానికి కారణమైన కుట్రదారులను వెంటనే అరెస్టు చేయాలని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇలాకాలోని మదనపల్లెలో పెద్ద ఎత్తున ఫైళ్ళు ధగ్దం చేశారని, వేలాది మంది రైతులు తమ భూములను అన్యాక్రాంతం చేశారని, తారుమారు చేశారని, తమపై దౌర్జన్యం చేశారనే ఫిర్యాదులు వచ్చాయని గుర్తు చేశారు. ధవళేశ్వరం కార్యాలయంలో పోలవరం ముంపు నిర్వాసితులకు సంబంధించిన నష్టపరిహారం దస్త్రాలు కాల్చేశారని, దాదాపు 4,202 కోట్ల పోలవరం ప్రధాన కాలువ నిర్మాణ పనులు, భూసేకరణ కాగితాలు కాలి బూడిద అయ్యాయనే ఆరోపణలు ఉన్నట్లు చెప్పారు. ఇటీవల విజయవాడలో కూడా కొన్ని ప్రభుత్వ కాగితాలను తగుల పెట్టారని ఆరోపించారు. ఫైళ్ళు ఎందుకు దగ్ధం అవుతున్నాయో, దీని వెనుక ఉన్న కుట్ర కోణం ఏమిటో ప్రజలకు చెప్పాలని కోరారు. విచారణ పేరిట కాలయాపన చేస్తే, ప్రభుత్వంపై కూడా ప్రజల్లో అనుమానాలు వస్తాయని తెలిపారు. ఇందులో భాగమైన ఉద్యోగులపై సస్పెన్షన్, బదిలీలతో సరిపెట్టే ధోరణి వీడి, కేసులు కట్టి అరెస్టు చేయాలని బాలకోటయ్య ప్రభుత్వాన్ని కోరారు.

# ఘనంగా లేమన్స్ ఇవాంజెలికల్ ఫెలోషిప్ (ఎల్ ఈ ఎఫ్) చర్చ్ 89వ వార్షికోత్సవం



**జగ్గయ్యపేట, ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక) :** మండలంలోని మల్కాపురం గ్రామంలో ఆదివారం రాత్రి లేమన్స్ ఇవాంజెలికల్ ఫెలోషిప్ (ఎల్ ఇ ఎఫ్) చర్చ్ 89వ వార్షికోత్సవం స్థానిక సంఘకాపరి టి బాబురావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువత, పెద్దలు క్రైస్తవ పాటలు, నృత్యాలు, నాటికతో ఆహుతులను అలరించారు. అనంతరం ఖమ్మం పరిచయకులు బ్రదర్ దీవెన కుమార్ వాక్యోపదేశం చేశారు. అనంతరం ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట, వత్సవాయి పాస్టర్లు శ్యాంసన్, ఏ రాజారావు, సంఘస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# నేడు మేరిస్ స్టెల్లా ఆడిటోరియంలో చేనేత వస్త్ర ఫ్యాషన్ షో

## చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి



**అమరావతి, ఆగస్టు 19, (ఆంధ్రపత్రిక) :** జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ముగింపు వేడుకలో భాగంగా మంగళవారం సాయంత్రం ఆరు గంటలకు నగరంలోని ఎన్టీఆర్ మార్గ్ (పంట కాలువ రోడ్) లోని మేరీ స్టెల్లా ఇండోర్ స్టేడియం లో చేనేత వస్త్రాలతో ఫ్యాషన్ షో నిర్వహించనున్నట్లు చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి తెలిపారు. "గాంధీ బునకర్ మేలా" పేరిట కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమంగా గా రెండు వారాలుగా ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ముగింపు వేడుకలను పురస్కరించుకుని మంగళగిరి కాటన్, ఉప్పాడ జందాని, బొబ్బిలి, వెంకటగిరి కాటన్ , పట్టు, మాధవరం పట్టు, చీరాల కుప్పడం,పాయకరావుపేట పట్టు, పొందూరు చీరలు, ధోతి మొదలగు చేనేత వస్త్రాలతో ఫ్యాషన్ షో నిర్వహించనున్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. జి.పద్మజా రెడ్డి కూచిపూడి నృత్య ప్రదర్శన సైతం ప్రత్యేక ఆకర్షణ కానుంది. ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిధిగా చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హాజరుకానున్నారు. వస్త్ర ప్రదర్శనకు ప్రవేశము ఉచితము కాగా, అన్నిరకాల చేనేత ఉత్పత్తులు ఉత్పత్తి ధరలకే ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. విజయవాడ, పరిసర ప్రాంత ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి, చేనేత కళాకారులను ప్రోత్సహించాలని, చేనేత, జౌళి శాఖ కమీషనర్ రేఖారాణి కోరారు.

# వామ్మో ఆరడుగుల తెల్ల త్రాచు



**జగ్గయ్యపేట, ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక) :** చిలకల్లు రోడ్డు సంపతి నగర్ లో కృష్ణాఫర్ అనే వ్యక్తి ఇంట్లో తెల్ల త్రాచు ను స్నేక్ సుధాకర్ సోమవారం పట్టుకున్నారు.

## 20న తుమ్మలపల్లిలో ప్రధాన మంత్రి

# విశ్వకర్మ యోజన స్కీమ్ అవగాహన సదస్సు

**విజయవాడ ఆగస్టు 19, (ఆంధ్రపత్రిక) :** భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖ ఆద్వర్యంలోని ఆర్థిక సేవల విభాగం వారి ఆదేశానుసారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి ఆద్వర్యంలో మంగళ వారం మధ్యానం రెండున్నర గంటలకు తుమ్మల పల్లి కళాక్షేతం నందు ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన స్కీమ్ అవగాహన సదస్సు నిర్వహించబడు తుందని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి. "ఆంధ్రప్రదేశ్" జనరల్ మేనేజర్, కన్వీనర్ సివిఎన్ భాస్కరరావు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ అవగాహన సదస్సుని రాష్ట్రంలోని అన్ని బ్యాంకుల సహకారంతో నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన కేంద్ర మరియు రాష్ట్రస్థాయి అధికారులు పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకులు, లబ్ధిదారుల కొరకు, అవగాహన సదుస్సుకి విచ్చేసే ప్రజల కొరకు స్టాల్స్ ని ఏర్పాటు చెయటం జరుగుతుందని కావున ఈ కార్యక్రమం ద్వారా లబ్ది పొందాలనుకానే ప్రజలందురూ పాల్గొని ఈ అవగాహన సదస్సు ను జయప్రదం చేయవలసినదిగా కోరుచున్నామన్నారు.

## రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకున్న

# విజ్ఞాన్ హై స్కూల్ బాలబాలికలు



**జగ్గయ్యపేట, ఆగస్టు 19, (ఆంధ్రపత్రిక) :** సోమవారం విజ్ఞాన్ హై స్కూల్ నందు ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. బాలబాలికలు రాఖీ ఆకృతి వచ్చేలా ఏర్పడి తమ ఉత్సాహాన్ని తెలిపారు స్కూల్ డైరెక్టర్ శ్రీమతి తన్నీరు సుధారాణి ఈ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరిస్తూ అన్నకు గాని, తమ్ముడికి గాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే ఈ రాఖీ సోదర ప్రేమకు ప్రతీక అని, తన సోదరుడు మహోన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ సోదరి రాఖీకడితే, ప్రతి కష్టం నుండి నిన్ను కాపాడతానని సోదరుడు అభయమిస్తాడని, వయస్సుతో నిమితం లేకుండా అందరూ ఉత్సాహంగా జరుపుకొనే ఈ పండుగ మన భారతీయ సంస్కృతీ సంప్రదాయాల విశిష్టత ను తెలిపే పండుగలలో ముఖ్యమైనదని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జెమిని టీవీలో 'అమ్మకు ప్రేమతో' సీరియల్ ప్రారంభం సందర్భంగా

# ఆనందోత్సహాలతో వేడుక జరుపుకున్న యూనిట్



ప్రముఖ సినీ దర్శకుడు వర ముళ్లపూడి దర్శకత్వంలో అన్విక ఆర్ట్స్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సరికొత్త సీరియల్ 'అమ్మకు ప్రేమతో' అన్విక ఆర్ట్స్ బ్యానర్ మీద ప్రముఖ దర్శకుడు, రచయిత, నటుడు, నిర్మాత సంజీవ్ మేగోటి నిర్మిస్తున్న ఈ సీరియల్ సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు జెమినీ టీవీలో ప్రారంభమైన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని సీరియల్ యూనిట్ హైదరాబాద్ బంజారా హిల్స్ లోని రాడిసన్ బ్లూ హొటల్ ప్రాంగణంలో ప్రారంభవేడుకలను జరుపుకుంది. ఈ సందర్భంగా దర్శకుడు వర ముళ్ళమూడి కేక్ కట్ చేసి అందరికీ శుభాభినందనలు తెలిపారు. అనంతరం ప్రముఖ నటి రాజేశ్వరి నాయర్ చిత్ర దర్శకుడికి, హీరో శ్రవణ్ కుమార్ , హీరోయిన్ హన్సిత విజయన్ లతో పాటు ఇతర టెక్నీషియన్లకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మ గొప్పతనాన్ని , బంధాలు అనుబంధాల తియ్యదనాన్ని ఆవిష్కరించే ఈ సీరియల్ ఆద్యంతం అలరిస్తుందని నిర్వాహకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీరియల్ లో నటించిన నటీనటులతో పాటు టెక్నీయన్లు , ఇతర ప్రొడక్షన్ టీమ్ పాల్గొన్నారు.

## శుభకార్యాల ఇళ్లల్లో దౌర్జన్యపు వసూళ్లు చేస్తే

# కేసులు నమోదు చేస్తాం

## హిజ్రాలకు కొత్తపేట సి ఐ కొండలరావు హెచ్చరిక



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 19, (ఆంధ్రపత్రిక) :** విజయవాడ పోలీసు కమిషనర్ నగరంలో హిజ్రాల ఆగడాలు ఆగకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన భాద్య తలు చేపట్టిన వెంటనే హిజ్రా లకు హెచ్చరికలు జారీ చేశారు. ఆయన మాట ప్రకారం హిజ్రా లను సంస్కరించి సన్మార్గంలో నడపడానికి కొత్తపేట సి ఐ ఎస్ కొండలరావు చర్యలు ప్రారంభిం చారు. తన పరిధిలోని జక్కంపూడి కాలనీ అడ్డాగా చేసుకున్న కొందరు హిజ్రాల ముసుగులో మగాళ్ళే దందాలు చేస్తున్నారని సమాచారం అందుకున్న సి ఐ సోమవారం సాయంత్రం కొత్తపేట పోలీసు స్టేషన్ హిజ్రాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సుమారు 50 మంది హిజ్రాలు హాజరయ్యారు. వీళ్లను ఉద్దేశించి సి ఐ కొన్ని హెచ్చరికలు జారీ చేశారు. ఇళ్లల్లో శుభకార్యాలు జరిగే సమయంలో కొందరు దీవెనలు పేరుతో వేలాది రూపాయలు డిమాండ్ చేయడం, వారు అడిగినంత ఇవ్వకుంటే శుభకార్యాల్లో అశ్లీలంగా ఆడా మగా తేడాలేకుండా సిగ్గుతో తలదించుకునేలా ప్రవర్తించడం ఇక చెల్లవని హెచ్చరించారు. మిమ్ములను వెళ్లొద్దని అనడంలేదు, ఇచ్చినంత తెచ్చుకోవడం చెయ్యాలేగాని బలవంతపు వసూళ్లు మానుకోవాలని హెచ్చరించారు. ఎవ్వరైనా బాధితులు లిఖితపూర్వకంగా పిర్యాదు చేస్తే నిందితులపై చట్టవ్యతిరేకమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ట్రిపుల్ ఐటీ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్‌గా బి.లక్ష్మణరావు



**నూజివీడు ఆగష్టు, 19, (ఆంధ్రపత్రిక) :** ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్ కు కొత్త అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్. బి. లక్ష్మణ రావు నియమితులయ్యారు. ఈయన ఈ పదవిలో ఏడాది పాటు కొన సాగుతారు. గతంలో తను డీన్ అకాడమిక్స్ మరియు చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ గా కూడా పనిచేశారు. పరిపాలన అధికారిగా ఈనెల 19,20 తేదీల్లో క్యాంపస్ లో క్రొత్తగా చేరే విద్యార్థుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు. డైరెక్టర్ ఆచార్య ఎం. చంద్రశేఖర్ మరియు ఇతర పరిపాలన అధికారులు క్రొత్తగా నియమింపబడిన పరిపాలన అధికారికి అభినందనలు తెలియజేశారు.

## బెరాకా మినిస్ట్రీస్

# సేవలు ఎనలేనివి

### డాక్టర్ బి. ఎస్.కిరణ్ పాల్‌ను అభినందించిన మంత్రి కొల్లు రవీంద్ర..!





**మచిలీపట్నం ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక) :** దాతృత్వం నిండిన కిరణ్ పాల్ ఆధ్వర్యంలో బెరాకా మినిస్ట్రీస్ సేవలు కొనసాగడం హర్షణీయమని రాష్ట్ర గనులు మైనింగ్ జియాలజీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.సోమవారం బెరాకా మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో, స్థానిక నియోజకవర్గ టిడిపి కార్యాలయం ప్రాంగణంలో, నగరంలో విద్యనభ్యసిస్తున్న వివిధ కళాశాలలు, పాఠశాలలకు చెందిన 54 మంది విద్యార్థులకు, వైద్యం నిమిత్తము,ఇద్దరికి స్వయం ఉపాధి కొరకు మరో ఇద్దరికి, ఆర్థిక సాయం, వస్తురూపేణ సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ బెరాకా మినిస్ట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ బి ఎస్ కిరణ్ పాల్ జనరంజకమైన సేవలు అందిస్తున్నారని, పేదల, అన్నార్తులకు చేయూత అందించడమే కాక, తమ సంస్థ ద్వారా విద్యా వైద్య సేవలు అందించడం అభినందించదగ్గ విషయమని, కిరణ్ పాల్ సౌజన్యంతో ఈ సేవా కార్యక్రమాలు నిరంతరం ఇలాగే కొనసాగాలని అన్నారు. ప్రభుత్వంతో కలిసి లబ్ధిదారులకు చేయూత అందించడం కిరణ్ పాల్ సౌజన్యానికి నిదర్శనమని అన్నారు. బెరాకా మినిస్ట్రీస్ లానే మరిన్ని స్వచ్ఛంద సంస్థలు బందరు నియోజక వర్గ అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థికి ల్యాప్టాప్, కరెంట్ షాక్ వల్ల కాలు, చెయ్యి, కోల్పోయిన వ్యక్తికి కావలసిన పరికరాలు, అలాగే ప్రత్యేక అవసరాలు గల మరో వ్యక్తికి స్వయం ఉపాధి కొరకు వస్తువులు, విద్యార్థులకు ఆరోగ్య అవసరాలు గల వ్యక్తులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం మంత్రి రవీంద్ర నిర్వహించారు. మొత్తం 58 మంది లబ్ధిదారులకు, 12,33,250/- రూపాయలు చెక్కు రూపేనా అందించడం జరిగింది. ఈ సందర్భంగా బెరాకా మినిస్ట్రీస్ అధినేత డాక్టర్ బి ఎస్ కిరణ్ పాల్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు అందిస్తూ పేద విద్యార్థులకు, మెరిటోరియస్ విద్యార్థులకు, ఆపన్నులకు, సేవ చేయడమే సంకల్పంగా కృషి చేస్తామని, ఇలాంటి సేవా కార్యక్రమాలు తమ సంస్థ ద్వారా నిర్వహించడం ఆత్మ సంతృప్తిని ఇస్తుందన్నారు.మంత్రి రవీంద్ర, గుడివాడ మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందదాయకంగా ఉందన్నారు.కొల్లు రవీంద్ర చేతుల మీదుగా రావి వేంకటేశ్వర రావు, అధికారుల చేతుల మీదుగా లబ్ధిదారులకు సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గొర్రెపాటి గోపీచంద్, సంస్థ వైస్ ప్రెసిడెంట్ తిరుమాని వెంకటేశ్వర రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎస్ ఎన్ వి ఎస్ వి ప్రసాద్ , కాగిత రమా దేవి, నడకుదిటి వెంకటేశ్వర రావు , మాజీ కార్పోరేటర్ లోగిశెట్టి స్వామి , శివ, టౌన్ హాల్ చైర్మన్, ఖాజా, విజయ్ మెడికల్ అధినేత అక్కినేని విజయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# గొర్రెలు, మేకల పెంపకందార్ల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### – మంత్రి కొలుసు పార్థసారధి







**నూజివీడు, ఆగష్టు, 19, (ఆంధ్రపత్రిక) :** గొర్రెలు, మేకల పెంపకందార్ల ఆర్ధికాభివృద్ధికీ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. అగిరిపల్లి మండలం చిన ఆగిరిపల్లి గొల్లగూడెంలో సోమవారం గొర్రెలు, మేకల పెంపకందార్ల అవగాహన సదస్సును మంత్రి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా గొర్రెలు, మేకలకు వాక్సిన్ అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 500 కోట్ల రూపాయల మాంసం ఉత్పత్తులు వ్యాపారం జరుగుతూ, ఎంతో లాభంగా ఉన్న ఈ వృత్తిని మరింత గౌరవం లభించేలా మనలో మార్పు రావాలని మంత్రి సూచించారు. యాదవులలో 10 నుండి 15 శాతం మంది మాత్రమే గొర్రెల కాపరులుగా, కల్లు గీత కార్మికులలో 10 శాతం మాత్రమే ఆ వృత్తులలో ఉంటున్నారని, అటువంటి వారి ఆర్థికాభివృద్ధికి రుణాలిస్తే, దాని ద్వారా వారు అభివృద్ధి చెందుతారన్నారు. ఆ కులాలలో చదువుకున్నవారు సంతోషపడతారన్నారు. ఈసారి గ్రామీణ ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరడం జరిగిందని, సమాచార సాంకేతిక రంగాన్ని అభివృద్ధి పరచిన ఆద్యుడు చంద్రబాబునాయుడని మంత్రి పేర్కొన్నారు.ఇదే సమయంలో గ్రామీణ వాతావరణంలో నివసిస్తున్న రైతులు, ఎస్సీ లు, బి.సి., లపై దృష్టి పెట్టి వారి జీవితాలలో మార్పు తీసూయకురావాలనే ముఖమంత్రిని కోరామన్నారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ బలహీన వర్గాలు, దళితులు గ్రామీణాభివృద్ధిపైదృష్టి పెడతామని వారు చెప్పడం జరిగిందన్నారు. 2047 విజన్ కార్యాచరణలో బలహీన వర్గాలు, దళితులూ, కులవృత్తుల వారు ఏ విధంగా అభివృద్ధి చెందాలో పొందుపరుస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేసారని మంత్రి చెప్పారు. గ్రామీణాభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు త్రిమూర్తుల నాయకత్వంలో తప్పకుండా బలహీన వర్గాలు, దళితులకు మేలు జరుగుతుందని భరోసాను ఇస్తున్నానని మంత్రి పార్థసారథి చెప్పారు. గొర్రెల కాపరులు బ్యాంకుల దగ్గరకు వెళ్లి ప్రభుత్వం కల్పిస్తున్న రుణాలు కోసం ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలని హితవు పలికారు. గొర్రెల పెంపకం వ్యవసాయ అనుబంధమేనని, వారిని చిన్నచూపు చూస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. కుల వృత్తులను అభివృద్ధి చేసుకుంటూ ఆకట్టుకునేందుకు ప్రయత్నం చేయాలన్నారు. రానున్న 5 సంవత్సరాలలో నూజివీడు నియోజకవర్గంలో 3 కోట్ల రూపాయలను గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘాలకు రుణాలు అందించేలా చర్యలు తీసుకుంటానన్నారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకంలో గొర్రెలు, మేకల పెంపకానికి షెడ్లు అందించడం జరుగుతుందని, గొర్రెలు, మేకల పెంపకందారులు సద్వినియోగం చే సుకోవాలన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా.జి.నెహ్రు బాబు, డిడి ఎన్ . చంద్రశేఖర్, గొర్రెల, మేకల పెంపకందార్ల రాష్ట్ర అధ్యక్షులు దుద్దుకూరి వెంకట కృష్ణ, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు ఏ డి ఎం. వెంకటేశ్వరరావు, బి.లక్ష్మీనారాయణ, ఏం రామారావు, సుచరిత, పలువురు వెటర్నరీ అసిస్టెంట్లు, సంఘ నాయకులూ, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య భారతంలో మహిళలపై లైంగిక వేధింపులు బాధాకరం

### సెయింట్ మాథ్యూస్ వెస్ట్ ప్యారిస్ చర్చి పాస్టర్ రెవరెండ్ పాస్టర్ సతీష్ బాబు




**గుంటూరు : ఆగస్ట్ 19 (ఆంధ్రపత్రిక) ;** 78 సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో మహిళల పై లైంగిక వేధింపులు బాధాకరమని సెయింట్ మాథ్యూస్ వెస్ట్ ప్యారిస్ చర్చి రెవ రెండ్ పాస్టర్ సతీష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ లో పి.జి.మెడికల్ విద్యార్థిని పై అత్యాచార ఘటనని ఖండిస్తూ సోమవారం సెయింట్ మాథ్యూస్ వెస్ట్ ప్యారీస్ చర్చి నుండి హిందూ కాలేజ్ సిగ్నల్స్ వరకూ కొవ్వొత్తులతో ర్యాలీ జరిగింది. ఇందులో భాగంగా రెవరెండ్ జి సతీష్ బాబు మాట్లాడుతూ ఒక మానవత దృక్పథంతో సమాజంలో జరిగే సంఘవిద్రోహ సంఘటనలు ముఖ్యంగా మానవులపై జరిగే దాడులు విషయంలో ప్రతి ఒక్కరు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని దానిలో భాగంగానే పరిశుద్ధ మత్తయి లూథరన్ తూర్పు గురుమండలం దేవాలయం చర్చి కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. భారత దేశం విలువలు తో కూడిన కుటుంబ వ్యవస్థ ను కలిగిన దేశంగా ప్రపంచంలోనే ముందు ఉంది అలాంటి దేశంలో ఈలాంటి సంగటనలు జరగటం కుటుంబ వ్యవస్థ పూర్తిగా విలువలకు తిలోదకాలు ఇచ్చే స్థితి లోనికి వెళ్తుంది అని దేశం లోనే ప్రతి ఒక్క కుటుంబం కుల మత లు కి అతీతంగా కుటుంబం లోని మగ బిడ్డలకు విలువలు నేర్పే దిశగా ముందుకు రావాలి అని ఆకాంక్షించారు.

సమాజంలో మానవుల మధ్య జీవిస్తున్న ప్రతి ఒక్కరు ఒక మానవతా దృక్పథంతో ఆలోచించి ముందుకు సాగాలనీ ముఖ్యంగా ఒక ఆడపిల్లకు జరిగిన సంఘటనగా గ్రహించి ప్రతి ఒక్కరు స్పందించి దోషులను కఠినంగా శిక్షించే వరకు ప్రతి ఒక్కరు మద్దతు తెలియజేయాలని కోరారు. ముఖ్యంగా సమాజంలో ప్రతి రోజు ఆడవారిపై చిన్న పిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు దాడులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకొని దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, చర్చి కమిటి మరియు విశ్వాసకులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## నడకుదుటి నరసింహారావు

# అందరి మదిలో నిలిచి ఉన్నారు

– రాజకీయాల్లోకి రావడానికి ఆయనే స్ఫూర్తి..

– నడకుదిటి నరసింహారావు జయంతి వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర భావోద్వేగం



**మచిలీపట్నం ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక) :** బందరు చరిత్రలో చిరస్మరణీయుడు నడకుదిటి నరసింహ రావు అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నగరంలో నిర్వహించిన నడకుదిటి నరసింహారావు జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. పిలిచిన వెంటనే పలికే మనిషిగా బందరు ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అలాంటి వ్యక్తి తప్పుడు కేసులో తనను అరెస్టు చేసి జైల్లో పెట్టినపుడు కన్నీరు పెట్టుకున్నారని, ఆ దిగులుతోనే మూడేళ్ల క్రితం కన్ను మూశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిషింగ్ హార్బర్, కేంద్రీయ విద్యాలయం, భారత్ సాల్ట్ నిర్మాణం, సిమెంటు రోడ్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటుతో బందరు వాసుల గుండెల్లో చెక్కు చెదరని స్థానం సంపాదించుకున్నారు. బలహీన వర్గాల గొంతుకను చట్ట సభల్లో వినిపించిన వ్యక్తి అన్నారు. మత్స్య శాఖ మంత్రిగా ఉంటూ మత్స్యకారులకు ఆయిల్ సబ్సిడీ ప్రవేశపెట్టిన ఘనత నడకుదిటిదే అన్నారు. ఆయన స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని, ఆయన మార్గదర్శకత్వం లోనే అడుగులు వేశానని అన్నారు. తన జీవితంలో ఎప్పటికీ ఆయనకు మచ్చ తెచ్చే పని చేయబోనన్నారు. త్వరలోనే ఆయన పుట్టిన ప్రాంతమైన గిలకలదిండి మత్స్యకార ప్రాంతంలో మంచినీటి ప్లాంట్ ఏర్పాటు చేస్తానని, సొంత నిధులతో విగ్రహ ఏర్పాటుకు శ్రీకారం చుడతానని రవీంద్ర హామీ ఇచ్చారు.

# దివ్యాంగులకు అండగా ఉండండి



**ఆగిరిపల్లి ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో గల హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో హిల్ కార్యదర్శి తాతనేని లక్ష్మి ఎన్టీఆర్ జిల్లా నందిగామ గ్రామానికి చెందిన గరికపాటి రాజేశ్వరీ కి కృత్రిమ కాలు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ఫెసిలిటీస్ డైరెక్టర్ టి భాస్కర్ మాట్లాడుతూ దివ్యాంగుల వికాశానికి దాతలు సహాయ పడాలని వివిధ కారణాలవల్ల శరీరంలో అవయవాలు కోల్పోయిన వారికి దాతలు అండగా ఉండాలని, ఎవరైనా తమ పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం, ఏదైనా కుటుంబ వేడుకలకు, ఎవరి జ్ఞాపకార్థం అయినా గాని మరొకరికి పునర్జీవం కలిగించవచ్చునని తెలిపారు. కృత్రిమ కాళ్లు కొరకు ఇప్పటివరకు 92 దరఖాస్తులు వేచి ఉన్నవని, కృత్రిమ కాళ్లు వితరణ చేయాలనుకునేవారు 9398388612 నెంబర్ కు సంప్రదించ వలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో హీల్ సీఈవో కూరపాటి అజయ్ కుమార్, సీనియర్ టెక్నీషియన్ చిన్న, మరియు కృత్రిమ అవయవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కాగిత స్వగృహంలో రాఖీ వేడుకలు



**బంటుమిల్లి ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక) :** అక్క తమ్ముళ్ల ప్రేమానురాగాలకు ప్రతీక గా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలు పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ స్వగృహంలో ఘనంగా జరిగాయి. రాఖీ పండుగ సందర్భంగా బంటుమిల్లిలోని సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థినిలు పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కు రాఖీలు కట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెయింట్ జాన్స్ విద్యార్థినులతో పాటు స్కూల్ ప్రధానోపాధ్యాయిని ఝాన్సీ సాబు మరియు ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

# బోధనోపకరణాలను ఉపయోగించాలి

## ఎంఈఓ సుధాకర్



**అద్దంకి ఆగస్టు19( ఆంధ్రపత్రిక) :** సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మాయపాలెం నందు జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో మండల విద్యాశాఖధికారి బి. సుధాకర్ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయులు బోధనోపకరణాలు ఉపయోగించి మాత్రమే తరగతి గదిలో బోధన చేయాలన్నారు రిజిస్టర్ లో ఉన్న విద్యార్థులు అందరూ పాఠశాలలో ఉండునట్లు చూడవలసిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. అకడమిక్ తరగతుల రిజిస్టర్ ప్రతి పాఠశాలలో ఉండాలన్నారు విద్యార్థుల వారి స్థాయిల ఆధారంగా గ్రూపులు గా చేసి తెలుగు గణితం బోదించాలన్నారు ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని సక్రమంగా అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు విద్యాప్రవేశ్ 90 రోజుల కార్యక్రమములో భాగంగా 1వ తరగతి విద్యార్థులను సంసిద్ధులు చేయాలని చెప్పడం జరిగింది 2026- 27 నాటికి 6 నుంచి 8 సంవత్సరాలు పిల్లలకు పూర్తిగా సర్వతో ముఖాభివృద్ధి అన్ని విషయాలలో జరగాలని చెప్పడం జరిగింది ఉపాధ్యాయులు అందరూ పిల్లలు యొక్క వర్క్ బుక్స్ నోట్ బుక్స్ ను పరిశీలన చేయాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ పి.గంగాధర్ ఆర్ పి రమేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

### పకడ్బందీగా బీఈడీ పరీక్షలు : ప్రిన్సిపాల్ మోహన్ రావు



**అద్దంకి ఆగస్టు19( ఆంధ్ర పత్రిక):** సింగరకొండ వద్ద గల కె ఆర్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు బీఈడీ మొదటి సంవత్సర పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రావు తెలిపారు ఈ సందర్భంగా పరిశీలకులు శ్రీకృష్ణ మాట్లాడుతూ అద్దంకిలోని వెంకట సాయి బిఈడి కళాశాల హాయి బిఈడి కళాశాల శ్రీవాణి బిఈడి కళాశాల నుండి విద్యార్థులు ఈ పరీక్ష కేంద్రం నందు బీఈడీ మొదటి సంవత్సరం సెమిస్టర్ పరీక్షలు వ్రాయుచున్నారు అన్నారు మొదటి రోజు మొత్తం విద్యార్థులు 243 మంది గాను 14 మంది విద్యార్థులు గైహాజరయ్యారని తెలిపారు పరీక్ష కేంద్రంలో మాస్ కాఫీలు చూసి రాతలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు

# భూ రికార్డులు తారుమారు

(మొదటిపేజీ తరువాయి)

రికార్డులను తారుమారు చేశారని మండిపడ్డారు. ఎక్కడ చూసినా భూ సమస్యలపైనే ఫిర్యాదులు వస్తున్నాయని, త్వరలోనే గ్రామాలకు రెవెన్యూ అధికారులను పంపి వాటిని గ్రామసభల్లో పెడతామని చెప్పారు.తెదేపా కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన వినతులు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. రవాణా శాఖలో దోపిడీ కోసం 5 జోన్లు ఏర్పాటు చేశారని ఆరోపించారు. వాటిపై విచారణ చేపడతామన్నారు. తప్పు చేసిన వాళ్లు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఈ ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలు ఉండబోవని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ నిధులు దుర్వినియోగం?

(మొదటిపేజీ తరువాయి)

పడింది. మధుసూదన్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ సోమవారం నాడు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఫైబర్ నెట్ కార్పోరేషన్‌లో అవి నీతిని కప్పి పుచ్చుకునేలా మధుసూధన్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని కూటమి సర్కార్ జీవోలో పేర్కొంది. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారని మధుసూదన్ రెడ్డి మీద అభియోగాలు నమోదు అయ్యాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వ్యక్తులను ఉద్యోగుల నియామకం చేశారని ఆరోపణలు వెల్లువెత్తాయి. అలాగే మధుసూదన్ రెడ్డి రికార్డులను ట్యాంపర్ చేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. సాక్ష్యాలను ధ్వంసం చేస్తున్నారని జీవోలో ప్రభుత్వం పేర్కొంది. మధుసూధన్ రెడ్డి కేంద్ర సర్వీస్ నిబంధనలను ఉల్లంఘించినట్టు పేర్కొన్న ప్రభుత్వం.. హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లకూడదని స్పష్టం చేస్తూ జీవో జారీ చేసింది. పలువురు ప్రైవేటు వ్యక్తులకు లబ్ధి చేకూర్చేలా మధుసూదన్ రెడ్డి వ్యవహరించారంటూ ప్రభుత్వం జీవోలో పేర్కొంది. కాగా.. ఫైబర్ నెట్ కార్పోరేషనులో రూ. 800 కోట్ల మేర అవినీతి జరిగిందని ఏపీ సర్కార్‌కు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో ఫైబర్ నెట్‌లో జరిగిన అక్రమాలపై పూర్తి విచారణకు ఆదేశించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.

# ఎపిలో ఫాక్సాకాన్ మెగాసిటీ

(మొదటిపేజీ తరువాయి)

బృందానికి లోకేశ్ స్వాగతం పలికారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అవకాశాలను మంత్రి లోకేశ్ వారికి వివరించారు. త్వరలోనే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈవీ, ఎలక్ట్రానిక్ పాలసీలు తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పరిశ్రమలకు రాయితీలు కల్పించే విధానం కూడా రూపొందిస్తున్నామని చెప్పారు. ఏపీలో ఫాక్సాకాన్ మెగా మ్యానుఫ్యాక్చరింగ్ సిటీ నిర్మాణం చేయాలని కంపెనీ ప్రతి నిధులను లోకేశ్ కోరారు. ఏపీలో ఎలక్ట్రానిక్ వాహనాలు, సెమీ కండక్టర్లు, డిజిటల్ హెల్త్, మ్యానుఫ్యాక్చరింగ్ కంపోనెంట్స్ తయారీకి సంబంధించిన ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ తెలిపింది.సీఎం చంద్రబాబు చొరవతో 2014 నుండి 2019 వరకు ఏపీకి వచ్చిన అనేక కంపెనీల్లో ఫాక్స్కాన్ కూడా ఒకటని లోకేశ్ గుర్తు చేశారు. ఈ సంస్థ నిర్మించే మెగా సిటీ ఏర్పాటుకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. ప్రజాప్రభు త్వంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకున్నామని, ఆ లక్ష్య సాధనలో ఫాక్స్కాన్ ప్రధాన భూమిక పోషించాలని మంత్రి ఆకాంక్షిం చారు. అనుమతుల నుండి ఉత్పత్తి వరకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# ఈ నెల 23న గ్రామ సభలు

(మొదటిపేజీ తరువాయి)

విధి విధానాలపై దిశానిర్దేశం చేశారు. "ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభల నిర్వహణ చేపట్టాలి. ఉపాధి హామీ పథకం పరిధిలో 46 రకాల పనులు చేపట్టవచ్చు. ఈ పథకం ద్వారా వేల కోట్ల నిధులు వెచ్చిస్తున్నాం. ప్రతి రూపాయిని బాధ్యతతో వ్యయం చేయాలి. ఉపాధి హామీ పథకం లక్ష్యం అందుకోవాలి. జిల్లా స్థాయి అధికారుల నుంచి, మండల, గ్రామ స్థాయిలో ఉన్న అధికారుల వరకు ఈ పథకం అమలులో బాధ్యత తీసుకోవాలి. సోషల్ ఆడిట్ విభాగం పకడ్బందీగా వ్యవహరించాలి" అని పవన్ సూచించారు.

# అనకాపల్లి ఘటన..

(మొదటిపేజీ తరువాయి)

అందిస్తున్నారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో ఏడుగురు, అనకాపల్లి ఏరియా ఆసుపత్రిలో 17 మంది విద్యార్థులకు చికిత్స అందిస్తున్నారు. ఘటనపై డీఈవో అప్పారావు విచారణ చేపట్టారు. అనకాపల్లిలోని అనాథాశ్రమంలో చుట్టపక్కల ఉన్న చిన్నారు చదువు కుంటుంటారు. ఈ క్రమంలో ఆదివారం కలుషిత ఆహారం తిని నలుగురు మృత్యువాతపడగా.. దాదాపు 27 మంది అస్వస్థతకు గురయ్యారు. ఆదివారం మధ్యాహ్నం ఆహారంతో పాటు సమోసాలను చిన్నారులు తిన్నారు. ఆ వెంటనే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థులు వాంతులు చేసుకోవడంతో వెంటనే ఆశ్రమ నిర్వాహకుడు వాళ్లను ఇంటికి పంపించి వేశారు. ఇంటికి వెళ్లిన వెంటనే నలుగురు చిన్నారుల పరిస్థితి విషమంగా మారింది. వెంటనే ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ వారు మృతిచెందారు. మిగిలిన విద్యార్థులు నర్సీపట్నం, అనకాపల్లి ఆస్పత్రులలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అస్వస్థతకు గురైన ఇతర విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ఘటనకు గల కారణాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. ఈ ఘటన తనను కలచి వేసిందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అనకాపల్లి, అల్లూరిసీతారామరాజు జిల్లా కలెక్టర్లతో మాట్లాడినట్లు వెల్లడించారు. అనకాపల్లి ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 17 మంది విద్యార్థులకు సరైన వైద్యం అందిచాలని అధికారులను ఆదేశించానన్నారు.కైలాసపట్నం ఫుడ్ పాయిజన్ కేసుపై హోం మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. విద్యార్థుల మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆమె... అనకాపల్లి జిల్లా కలెక్టర్, కేజీహెచ్, నర్సీపట్నం ఆసుపత్రుల సూపరింటెండెంట్‌లతో మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అధికారులను అప్రమత్తం చేసిన హోం మంత్రి వంగలపూడి అనిత. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిప్యూటీ డిఈఓ పెన్నాడ అప్పారావు, ఎంఈఓ పి రామారావుసహా పోలీసులు అధికారులు ఈ దుర్ఘటపై దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థుల మృతి విచారకరం

(మొదటిపేజీ తరువాయి)

విద్యార్థులు మరణించిన ఘటనపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రభుత్వ నిర్లక్ష్యం చాలా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. సరైన పర్యవేక్షణ కొరవడిందనడానికి ఈ ఘటన ఉదాహరణగా నిలుస్తుందన్నారు. చికిత్స పొందుతున్న ఇతర విద్యార్థులకు మంచి వైద్య సదు పాయాలను అందించాలని, మరణించిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారాలు, బురద జల్లుడు కార్యక్రమాలు ఇకనైనా మాని వ్యవస్థలపై దృష్టి పెట్టాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి హితవు పలికారు. కాగా అనకాపల్లి జిల్లా కైలాసపట్టణంలోని అనాథాశ్రమంలో.. కలుషితాహారం తిని పలువురు విద్యార్థులు అస్వస్థతకు గుర య్యారు. వీరిలో ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జాషువా, భవాని, శ్రద్ధ మరణించారు. మిగతా 24 మందికి నర్సీపట్నం, అనకాపల్లి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. అనకాపల్లి ఏరి యా ఆసుప్రతిలో 17 మంది విద్యార్థులకు చికిత్సం అందిస్తుండగా.. నర్సీపట్నం ఆసుపత్రిలో ఏడుగురు విద్యార్థులకు చికిత్స పొందుతున్నారు.

# హైకోర్టులో సిద్ధరామయ్యకు ఊరట

(మొదటిపేజీ తరువాయి)

ఎదుర్కొంటున్న కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య.. తనను విచారించేందుకు గవర్నర్ ఉత్తర్వులు ఇవ్వడంపై హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గవర్నర్ తీసుకున్న నిర్ణయం సహజ న్యాయ సూత్రాలను ఉల్లంఘించడమేనని హైకోర్టుకు తెలిపారు. వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండానే ఆర్డర్‌ను ఆమోదించారని విమర్శించారు. గవర్నర్ ఆదేశాలు అమలైతే రాష్ట్రంలో రాజకీయ అస్థిరతకు దారి తీస్తుందని తెలిపారు. తనపై తదుపరి చర్యలు తీసుకోకుండా అధికారులను నిరోధించేలా ఆదేశించాలని ముఖ్యమంత్రి కోరారు. తనకు మధ్యంతర ఉపశమనం కల్పించకపోతే తన ప్రతిష్టకు భంగం కలుగుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఊరటనిస్తూ, ఆరోపించిన ముడా కుంభకోణానికి సంబంధించి ఆయనపై ప్రత్యేక కోర్టులో విచారణను కర్ణాటక హైకోర్టు సోమవారం వాయిదా వేసింది.సిద్ధరామయ్యపై సామాజిక కార్యకర్త స్నేహమయి కృష్ణ దాఖలు చేసిన పిటిషన్ మంగళవారం ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టులో విచారణకు వచ్చింది. టీజే అబ్రహం వేసిన మరో పిటిషన్‌పై బుధవారం వాదనలు జరగాల్సి ఉంది.

# మమతపై అభ్యంతరకర పోస్ట్

(మొదటిపేజీ తరువాయి)

**కోల్‌కతా,ఆగస్టు 19 :** దేశవ్యాప్తంగా కలకలం రేపిన వైద్యవిద్యార్థిని కేసును ప్రస్తావిస్తూ... మాజీ ప్రధాని ఇందిరా గాంధీని కాల్చి చంపినట్లే మమతా బెనర్జీపైనా కాల్పులు జరపాలని సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన ఓ డిగ్రీ విద్యార్థిని పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు సదరు విద్యార్థిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నిందితుడు బీకాం సెకండియర్ చదువుతున్న కీర్తిశర్మగా పోలీసులు పేర్కొన్నారు. విద్యార్థి బెదిరింపు పోస్టు.. రెచ్చగొట్టేదిగా, వర్గాల మధ్య విద్వేషాన్ని పెంచేదిలా ఉందని తెలిపారు. ఈ నెల 9న కోల్ కతాలోని ఓ మెడికల్ కాలేజీలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి బాధితురాలి పేరు, ఫొటోను బయ టపెట్టాడని పోలీసులు తెలిపారు. సీఎంపై హత్యాయత్నానికి కుట్ర, అల్లర్లకు రెచ్చగొట్టడం, లైంగికదాడి బాధితురాలి వివరాలను బయటపెట్టడం తదితర నేరాలతో నిందితుడిపై కేసులు నమోదు చేశారు.

# ఎపిలో 4.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

(మొదటిపేజీ తరువాయి)

అని చంద్రబాబు తెలిపారు. పారిశ్రామికవేత్తలు ఉపాధి, సంపద సృష్టిస్తున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. శ్రీసిటీలోని బిజినెస్ సెంటర్‌లో పలు కంపెనీల సీఈవోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందని, ఈ సంపద సంక్షేమానికి దోహదం చేస్తుందని చెప్పారు. 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణలు మొదలయ్యాయి. పెట్టుబడులు రాబట్టేందుకు పలు దేశాల్లో పర్యటించాను. భారత్‌ను ఐటీ.. ప్రపంచ పటంలో నిలుపుతుందని ఆనాడే చెప్పాను. గతంలో పీపీపీ విధానంలో హైటెక్ సిటీ చేపట్టాను. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారు. ప్రపంచంలో ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒక భారతీయుడు ఉంటారు. ఇందులోని ప్రతి నలుగురిలో ఒక ఏపీ వ్యక్తి ఉంటారు. శ్రీసిటీలో 8 వేల ఎకరాల్లో పారిశ్రామిక జోన్లు ఏర్పాటయ్యాయి. సెజ్, డొమెస్టిక్ జోన్, ఫ్రీట్రేడ్ జోన్‌లు వచ్చాయి. చెన్నై, కృష్ణపట్నం, తిరుపతి ప్రాంతాలకు శ్రీసిటీ




దగ్గరగా ఉందని చంద్రబాబు అన్నారు. శ్రీసిటీని అత్యుత్తమ ఎకనమిక్ జోన్‌గా తయారు చేయాలనేది తన ఆలోచనని చెప్పారు. 'శ్రీసిటీ ఐజీబీసీ గోల్డెన్ రేటింగ్ గుర్తింపు వచ్చేలా కృషి చేస్తున్నాం. పచ్చదనం కోసం వందశాతం వర్షం నీటి సంరక్షణకు చర్యలు తీసుకుంటాం. శ్రీసిటీకి అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అత్యంత అనుకూల నివాసయోగ్య ప్రాంతంగా మారుస్తాం. సహజంగా చల్లనివాతారవణం కల్పనకు చర్యలు తీసుకుంటాం. వీలైనంత వరకు ఉత్పత్తి, లాజిస్టిక్ ధరలు తగ్గించుకోవాలి. ఆ దిశగా ప్రభుత్వం కూడా చర్యలు చేపడుతుంది. కొత్త రాజధాని అమరావతి నిర్మాణం చేపడుతున్నాం. రాజధాని కోసం 29వేల మంది రైతులు 34వేల ఎకరాలు ఇచ్చారు. ప్రస్తుతం ఇంటింటికీ నీరు, విద్యుత్, ఫైబర్ నెట్ అందిస్తున్నాం. గ్యాస్ మాత్రమే కాకుండా ఏసీ కూడా పైప్‌లైన్ల ద్వారా తీసుకువచ్చే దిశగా చర్యలు చేపడుతున్నాం. పరిశ్రమలు వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని కోరుతున్నా. 2029 నాటికి భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది. విజన్ 2047 ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. 2047 నాటికి ఒకటి లేదా రెండు స్థానాల్లో భారత్ నిలుస్తుందని చంద్రబాబు అన్నారు.

# చంద్రబాబు నివాసంలో రాఖీ వేడుకలు

**విజయవాడ,ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక):** రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా రాఖీ వేడుకలు ఘనంగా జరి గాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా పలువురు మహిళలు తమ సోదరులకు రాఖీలు కట్టి స్వీట్‌లు తినిపించారు. పలువురు సినీ, రాజ కీయ ప్రముఖులు కూడా కుటుంబాలతో కలిసి ఈ వేడుకలను జరుపుకున్నారు. కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్య మంత్రులు, ముఖ్య నేతల ఇళ్ల దగ్గర వారికి రాఖీలు కట్టేందుకు మహిళలు పోటీ పడ్డారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఇంటి వద్దకు కూడా ఆయనకు రాఖీలు కట్టేందుకు పలువురు మహిళలు వచ్చారు. దాంతో ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం సందడిసందడిగా మారింది. పలువురు మహిళా నేతలు, బ్రహ్మకుమారీలు ఆయనకు రాఖీలు కట్టారు. చంద్రబాబుకు మహిళలు రాఖీలు కట్టి అభిమానం చాటుకున్నారు.తెలుగుదేశం ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తూ మహిళాభ్యున్నతి కోసం పనిచేయడం జరుగుతుంది, మహిళలకు అన్ని రకాలుగా చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని, రాష్ట్ర మహిళలంతా కూడా చంద్రబాబు పెద్దన్నగా ఉంటూ మహిళలకు రక్షణ కల్పిస్తున్నారని జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ పేర్కొన్నారు. సోమవారం ఉదయం రాఖీ పండగను పురస్కరించుకుని ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో ఆయనను గద్దె అనురాధ కలిసి రాఖీకట్టి, చంద్రబాబు దీవెనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జెడ్పీ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో ఎందరో మహిళలపై దాడులు జరిగాయని, కాని అప్పటి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేద



న్నారు. చంద్రబాబుకు మహిళలను ఆయన సొంత సోదరులుగా భావించి వారి అభ్యున్నతికి అనేక సంస్కరణలు ప్రవేశపెట్టా రన్నారు. డ్వాక్రా సంఘాలు రాష్ట్రంలో ఒక వటవృక్షంలా రూపుదిద్దుకోవడానికి ఆయన చేసి కృషి ఎనలేనిదన్నారు. చంద్రబాబు పాలనలోనే మహిళలు గౌరవంగా బ్రతకడం జరుగుతుందని, మహిళా బద్రత చంద్రబాబుతోనే సాధ్యమని గుర్తించిన మహిళలు చంద్రబాబు ప్రభుత్వానికి రికార్డు స్థాయిలో విజయాన్ని అందించారన్నారు. చంద్రబాబు అరెస్ట్ అయిన సందర్భంగా ముందుగా స్పందించి పెద్ద ఎత్తున నిరసనలు చేసింది కూడా మహిళలేనని తెలిపారు.

# మోదీకి రాఖీ కట్టిన చిన్నారులు

(మొదటిపేజీ తరువాయి)

ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. గతేడాది కూడా ప్రధాని ఇలాగే స్కూల్ విద్యార్థినులతో రాఖీ కట్టించుకున్న సంగతి తెలిసిందే.ఇక, అంతకుముందు రాఖీ పండుగను పురస్కరించుకొని దేశ ప్రజలకు మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. "సోదరసోదరీమణుల మధ్య అపరిమిత ప్రేమకు ప్రతీక ఈ రక్షాబంధన్. ఈ పండుగ మీ బంధాలను మరింత తీపికరంగా చేయాలని, ఆప్యాయత, సామరస్య భావాలను బలోపేతం చేయాలని, ప్రజలంతా ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా" అంటూ పోస్టు చేశారు.

# 370 ఆర్టికల్‌ను పునరుద్ధరిస్తాం

**శ్రీనగర్,ఆగస్టు 19 :** జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగడంతో రాజకీయ సందడి మొదలయ్యింది. ఈ అసెంబ్లీ ఎన్నికలు మూడు విడతలుగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా సోమవారం శ్రీనగర్‌లో తమ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఆర్టికల్ 370తోపాటు 35ఏని పునరుద్ధరిస్తామని ఆయన స్పష్టం చేశారు. వీటితోపాటు మరో 10 అంశాలను మేనిఫెస్టో జాబితాలో పొందు పరిచారు. ప్రజా భద్రత చట్టాన్ని రద్దు చేస్తామన్నారు. అలాగే రాజకీయ ఖైదీలను విడుదల చేస్తామని తెలిపారు. భారత్, పాక్ మధ్య నిలిచిపోయిన చర్చలను పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ఏడాదికి 12 గ్యాస్ సిలెండర్లు అందజేస్తామన్నారు. అలాగే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాశ్మీర్ పండిట్లకు పూర్వ వైభవం తీసుకు వస్తామని తెలిపారు.

# క్యాబ్ డ్రైవర్ల పరిస్థితి దయనీయం





క్యాబ్‌లో ప్రయాణించి సమస్యలు తెలుసుకున్న రాహుల్

**న్యూఢిల్లీ,ఆగస్టు 19 :** క్యాబ్ డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారుతోంది. రైడ్ బుక్ అయితేనే పని. లేదంటే లేదు.. తొలుత ఉబెర్, ఓలా ఇతర కంపెనీలు డ్రైవర్లకు మంచి కమిషన్ ఇచ్చేవి. తర్వాత కమిషన్లు తగ్గించాయి. రైడ్స్ ఆశించిన స్థాయిలో రావడం లేదు. మెట్రో పాలిటన్ సిటీలో కుటుంబాన్ని పోషించేంత ఆదాయం డ్రైవర్లు పొందడం లేదు. ఇదే విషయాన్ని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గుర్తు చేశారు. సోమవారం రాహుల్ గాంధీ ఉబెర్ క్యాబ్ బుక్ చేసుకొని ఢిల్లీలో ప్రయాణించారు. ఉత్తరప్రదేశ్ ఎటాహ్‌కు చెందిన డ్రైవర్ సునీల్ ఉపాధ్యాయత్‌లో 11 నిమిషాల పాటు మాట్లాడారు. డ్రైవర్ తన సమస్యలను రాహుల్ గాంధీకి వివరించారు. ఆ వీడియోను రాహుల్ గాంధీ సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో క్యాబ్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించేందుకు స్పష్టమైన విధానాలను రూపొందిస్తామని రాహుల్ గాంధీ వివరించారు. ఆ విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు ఇండియా కూటమి కృషి చేస్తోందని స్పష్టం చేశారు. 'తక్కువ ఆదాయం, ద్రవ్యోల్బణం వల్ల క్యాబ్ డ్రైవర్లు లాంటి చిరుద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. ఇది దేశంలోని కార్మికుల పరిస్థితికి అద్దం పడుతోంది. ఉబెర్ కారులో ప్రయాణించే సమయంలో డ్రైవర్ సునీల్ ఉపాధ్యాయ్‌తో ఇదే విషయం మాట్లాడా. తర్వాత అతని కుటుంబాన్ని కలిశాను. క్యాబ్ డ్రైవర్లు, డెలివరీ ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్షించా. డ్రైవర్లు అహో రాత్రులు కష్టపడతారు. డ్రైవర్లు ఎలాంటి పొందుపు చేయరు. కుటుంబ భవిష్యత్ కోసం ఏమి కూడబెట్టరు. క్యాబ్ డ్రైవర్ల సమస్యలపై కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టమైన విధానాలు రూపొందించి న్యాయం చేస్తాయి అని' రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. 'డ్రైవర్లకు సామాజిక భద్రత ఉండటం లేదు. రైడ్స్ అంత ఈజీగా బుక్ కావడం లేదు. బుక్ అయిన తక్కువ కమిషన్ వస్తోంది. తక్కువ వేతనంతో జీవనం కొనసాగిస్తున్నాం. ఒకానొక సందర్భంలో సొంత ఊరికి వెళదామని అనుకున్నా. క్యాబ్ నడిపి ఢిల్లీలో జీవించడం కష్టమని తెలిసింది అని' క్యాబ్ డ్రైవర్ సునీల్ ఉపాధ్యాయ్ రాహుల్ గాంధీకి వివరించారు.రాహుల్ గాంధీ రైడ్ ముగిసిన తర్వాత డ్రైవర్ పిల్లలకు బహుమతి అందజేశారు. ఆ మరుసటి రోజు క్యాబ్ డ్రైవర్ కుటుంబంతో రాహుల్ గాంధీ భోజనం కూడా చేశారు. క్యాడ్ డ్రైవర్ల గురించి కాంగ్రెస్ పార్టీ ఆలోచన చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలు డ్రైవర్ల కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించాలని అనుకుంటున్నాయి. ఆ విధానం దేశవ్యాప్తంగా అమలు చేయాలని కోరతాం అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. డ్రైవర్ల జీవన ప్రమాణ స్థాయి పెంచేందుకు కృషి చేస్తామని రాహుల్ గాంధీ భరోసానిచ్చారు. ప్రతిపక్ష నేత హామీతో క్యాబ్ డ్రైవర్ల ఒకింత సంతోషంగా ఉన్నారు.

# కశ్మీర్‌లో ఉగ్రవాదుల మెరుపుదాడి

(మొదటిపేజీ తరువాయి)

దాడికి దిగి.. కాల్పులు జరిపారు. దీంతో సీఆర్పీఎఫ్ అధికారి మరణించారు. జమ్మూలోని కొండ ప్రాంతంలో ఉగ్రవాద వ్యతిరేక చర్యలకు భారత సైన్యం శ్రీకారం చుట్టింది. ఆ ప్రదేశంలో సీఆర్పీఎఫ్ పోస్ట్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాకాలు చేస్తుంది. అందులోభాగంగా సీఆర్పీఎఫ్ బెటాలియన్.. సోమవారం ఆ ప్రాంతానికి చేరుకుంది. ఈ విషయాన్ని పసిగట్టిన ఉగ్రవాదులు.. సీఆర్పీఎఫ్ బృందంపై మెరుపు దాడికి దిగారు. మరోవైపు ఈ ఏడాది జూన్ నుంచి జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాద దాడుల సంఖ్య ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. ఈ దాడుల్లో పలువురు భారత సైన్యానికి చెందిన అధికారులే కాక.. జమ్మూ కశ్మీర్ పోలీసులు సైతం భారీ సంఖ్యలో మరణించారు. ఈ దాడులకు తామే బాధ్యులమంటూ ఇప్పటికే పాకిస్థాన్‌కు చెందిన జై షే మహమ్మద్ జేబు సంస్థ కాశ్మీర్ టైగర్ ప్రకటించిన విషయం విధితమే. ఇక జులై 8వ తేదీ కతువా జిల్లాలో ఆర్మీ కాన్వాయిపై ఉగ్రవాదులు దాడికి తెగబడ్డారు. ఈ ఘటనలో ఐదుగురు ఆర్మీ సిబ్బంది మరణించారు. అలాగే జులై 6వ తేదీ కుల్గాం జిల్లాలో రెండు వేర్వేరు ఉగ్రవాద దాడుల్లో ఆరుగురు తీవ్రవాదులు మృతి చెందగా, ఇద్దరు సైనికులు సైతం మృతి చెందారు. రాష్ట్రంలో ఉగ్రవాద దాడులు మరింత పెరగడంతో.. వాటిని అణిచివేసేందుకు మోదీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందులోభాగంగా రాష్ట్రంలో ఉగ్రవాద దాడుల నిర్మూలనకు కఠిన చర్యలు అవలంభించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే ఆ రాష్ట్ర ఉన్నతాధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికల నగారా మోగింది. దీంతో బీజేపీ కీలక నేతలు ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తోపాటు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అలాగే ఇండియా కూటమిలోని కీలక నేతలు రాహుల్, ప్రియాంక తదితరులు సైతం ఆ రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు. ఎటువంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన భద్రత చర్యలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు తెలుస్తుంది.

# తెలుగు రాష్ట్రాల్లో ఉపరితల ఆవర్తనం

(మొదటిపేజీ తరువాయి)

వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. దీంతో ఐఎండీ రైన్ అలర్ట్ జారీ చేసింది. ఏపీలోనూ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. రాయలసీమలోని కర్నూలు, అనంతపురం, సత్యసాయి, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామ రాజు, పార్వతీపురం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లోనూ వర్షాలు కురుస్తాయన్నారు. కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, పల్నాడు జిల్లాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. తెలంగాణలో రాగల మూడు రోజుల వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది. ఆదివారం రోజు ఉత్తర అంతర్గత కర్ణాటక మరియు పరిసర తెలంగాణ ప్రాంతం వద్ద కొనసాగిన ఆవర్తనం ఈరోజు రాయలసీమ మరియు దాని పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 0.9 కి. మీ ఎత్తు వరకు విస్తరించి కొనసాగుతోంది. నిన్నటి ద్రోణి, ఈరోజు రాయలసీమ మరియు దాని పరిసర ప్రాంతాలలో కొనసాగుతున్న ఆవర్తనం నుంచి తమిళనాడు మీదుగా కోమరిన్ ప్రాంతం వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి. మీ ఎత్తులో కొనసాగుతున్నది. ఈ కారణంగా తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయి. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాగల మూడు రోజుల్లో తెలంగాణలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి. మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# మోదీ ఉక్రెయిన్ పర్యటన ఖరారు

**న్యూఢిల్లీ,ఆగస్టు 19 :** రష్యా దండయాత్రతో గత రెండేళ్లకు పైగా యుద్ధ భూమిలో నలిగిపోతున్న ఉక్రెయిన్‌లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన ఖరారైంది. ఆగస్టు 23న ఆయన కీవ్‌ను సందర్శిస్తారని కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది. ఇది ఎంతో ప్రాధాన్యత కలిగిన పర్యటన అని తెలిపింది. ఉక్రెయిన్‌లో వివాదం పరిష్కరించేందుకు భారత్ ఎల్లప్పుడూ దౌత్యం, చర్చలను సమర్థిస్తుందని స్పష్టం చేసింది. ఆగస్టు 23న ప్రధాని మోదీ ఉక్రెయిన్ దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీతో భేటీ కానున్నారు. ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధం అంశంపైనా ఇరువురు నేతలు చర్చించనున్నారు. ఉక్రెయిన్ కంటే ముందు ప్రధాని పోలండ్‌లో పర్యటించనున్నారు. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య తర్వాత ప్రధాని మోదీ కీవ్ పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. ఇటీవల ఇటలీ వేదికగా జరిగిన జీ7 శిఖరాగ్ర సదస్సులో భాగంగా మోదీ, జెలెన్స్కీ భేటీ అయిన విషయం తెలిసిందే. భారత్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించిన మోదీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు ఫోన్ చేసి అభినందించారు. తీరిక చేసుకొని ఉక్రెయిన్‌లో పర్యటించాల్సిందిగా మోదీని కోరగా.. తాజాగా మోదీ కీవ్ పర్యటనకు వెళ్లనుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

# రిజర్వేషన్లపై రాహుల్ వ్యాఖ్యలు..

**ఘాటుగా స్పందించిన కేంద్రమంత్రి మేఘవాల్**

**న్యూఢిల్లీ,ఆగస్టు 19 :** లేటరల్ ఎంట్రీ ద్వారా రిజర్వేషన్లకు మోదీ సర్కార్ తూట్లు పొడుస్తున్నదని విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల పట్ల కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ లోక్‌సభలో విపక్ష నేతని, ఆయన రాజ్యాంగ పదవిలో ఉన్నారని, బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయడం ఆయనకు తగదని ఆక్షేపించారు. లేటరల్ ఎంట్రీ ద్వారా ఆరెస్సెస్ వ్యక్తులను ఉన్నత పదవుల్లో నియమిస్తారని రాహుల్ గాంధీ చెప్పడం ఆయన అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ సైతం లేటరల్ ఎంట్రీలో భాగమేనని గుర్తుచేశారు. 1976లో మీరు ఆయనను నేరుగా ఫైనాన్షియల్ సెక్రెటరీగా ఎలా నియమించారని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. మీ ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ కూడా లేటరల్ ఎంట్రీలో భాగమేనని అన్నారు.

# విజ్ఞానం, వికాసం

# సంతోషంగా సాగాలి

## విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య





**గుంటూరు : ఆగస్ట్ 19 (ఆంధ్రపత్రిక) :** విద్యార్థుల్లో విజ్ఞానం, వికాసం, చదువు, అభివృద్ధి అనేది సంతోషంగా జరగాల్సిన ప్రక్రియని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం దేశ్‌ముఖి గ్రామంలోని రామోజీ ఫిల్మ్ సిటీ వద్ద గల విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఆఫ్ క్యాంపస్%-% హైదరాబాద్‌లో సోమవారం నుంచి బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ అన్ని కేంద్ర ప్రభుత్వ అనుమతులతో ఈ సంవత్సరమే నూతనంగా ప్రారంభించిన విజ్ఞాన్స్ యూనివర్సిటీ హైదరాబాద్ ఆఫ్ క్యాంపస్‌లో విద్యార్థులను చేర్పించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్‌లో ఇప్పుడే కొత్తగా ప్రారంభించామని తల్లిదండ్రులు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని, మీ పిల్లలను సంపూర్ణంగా తీర్చిదిద్దటంతో పాటు జీవితంలో ఉన్నత స్థానాలు అధిరోహించి, మంచి ఉద్యోగాలు సాధించేలా కృషి చేస్తామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా ఇప్పటికే గుంటూరులో విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పంచసూత్రాల .ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, ప్లానింగ్, ట్రైనింగ్, కమ్యూనికేషన్ సిస్టమ్, కౌన్సిలింగ్ సిస్టమ్, సీఆర్‌టీ తరగతులు, బోధన పద్ధతి వల్లే తమ దగ్గర చదివిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులందరూ మీ పిల్లలను బాగా ప్రోత్సహించినట్లైతే వారు ఆరోగ్యంగా, మానసికంగా, సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతారని తెలియజేసారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఫిజికల్ ఫిట్‌నెస్‌కు క్రెడిట్స్‌ను అందిస్తున్నామని వెల్లడించారు. విద్యార్థులందరూ చదువులో మాత్రమే కాకుండా సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటేనే మంచి ప్రొఫైల్ డెవలప్ అవుతుందని వారిలో కమ్యూనికేషన్, టీమ్ స్పిరిట్ పెంచడానికి యూనివర్సిటీలో ఎప్పుడూ ఏదో ఒక ఈవెంట్స్‌ను నిర్వహిస్తామని తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యార్థుల్ని పరిపూర్ణంగా తీర్చిదిద్దటానికి అవసరమైన సలహాలు, సూచనలు అందించటానికి రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ పూనం మాలకొండయ్య ని ఆఫ్ క్యాంపస్ అడ్వైజర్‌గా నియమించినట్లు తెలియజేసారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఇప్పటివరకు విద్యార్థులు పరీక్షలు రాయడానికే మాత్రమే ప్రిపేర్ అయ్యింటారని, ఇప్పటినుంచి మాత్రం జీవితంలో నెగ్గడానికి ప్రిపేర్ అవ్వాలని పిలుపునిచ్చారు. తమ యూనివర్సిటీలో చదువుకున్న విద్యార్థులలో 90 శాతం మంది పిల్లలకు మల్టీనేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. తమ యూనివర్సిటీలో కౌన్సిలింగ్ సిస్టంద్వారా ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక అ్యధ్యాపకుడిని నియమిస్తామని చెప్పారు. దీని ద్వారా విద్యార్థులను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారి అభ్యున్నతికి, పరిపూర్ణ వ్యక్తిత్వ నిర్మాణానికి తోడ్పడుతామన్నారు. తమ యూనివర్సిటీలో పనిచేసే అధ్యాపకులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం వలన నూటికి నూరు శాతం ఫలితాలను సాధిస్తున్నామన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్‌పర్సన్ బోయపాటి రుద్రమదేవి, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, తల్లిదండ్రులు, అధ్యాపక సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్లకు విశేష స్పందన

### తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు : ఆగస్ట్ 19 (ఆంధ్రపత్రిక) :** అన్న క్యాంటీన్లకు ప్రజల్లో విశేష స్పందన లభిస్తుందని ప్రారంభించిన మూడు రోజుల్లోనే పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా రావడమే ఇందుకు ఉదాహరణగా అని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సోమవారం గుంటూరు బస్ స్టాండ్ సెంటర్లోని అన్నా క్యాంటీన్ ను కేంద్ర గ్రామీణ అభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నశీర్ సందర్శించడం జరిగింది. అనంతరం అన్నా క్యాంటీన్ లో భోజనం వడ్డించి వారు కూడా అక్కడే భోజనం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ అంటే పేదల ఆకలిని తీర్చే ప్రాంతమని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. రోజులో పూటకు 5.రూ లతోనే పేదల కడుపు నింపే కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు. అన్నా క్యాంటీన్ లను కొనసాగించాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి ని అసెంబ్లీలో నారా చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో రిక్వెస్ట్ చేసిన జగన్మోహన్ రెడ్డి మనసు మారలేదన్నారు. అన్న క్యాంటీన్ లను జగన్మోహన్ రెడ్డి కొనసాగించకపోవడంతో అప్పటి గుంటూరు తూర్పు ఇన్చార్జిగా ఉన్న ఎమ్మెల్యే నసీర్ తన సొంత ఖర్చుతో అన్నా క్యాంటీన్లను నిర్వహించారని అన్నారు. ఇప్పుడు మళ్లీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడంతో అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నా క్యాంటీన్ల నిర్వాహణకు వారంలో ప్రతి శుక్రవారం పేదవాడి భోజనానికి అయ్యే ఖర్చును తనే భరిస్తానని అలాగే దాతలు అన్నా క్యాంటీన్ లకు విరాళాలు ఇచ్చి సహకరించాలని చెప్పారు.

## గుంటూరు జిల్లా నూతన ఎస్పీ సతీష్ కుమార్‌కు ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం సన్మానం



**గుంటూరు : ఆగస్ట్ 19 (ఆంధ్రపత్రిక) :** సోమవారం గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ ను ఆంధ్రప్రదేశ్ విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం తరపున స్టేట్ జనరల్ సెక్రటరీ కాళహస్తి సత్యనారాయణ, అడిషనల్ ఎస్పీ రిటైర్డ్, కె.వి.నారాయణ డిఎస్పీ రిటైర్డ్, కోశాధికారి, బివి సుబ్బారెడ్డి డీఎస్పీ రిటైర్డ్, కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని సిబ్బందిలో సోదర భావం పెంపొందాలన్న ఉద్దేశంతో ఎస్పీ చేత కేక్ కటింగ్ చేయించారు. రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘ కార్యకలాపాలను ఎస్పీ సతీష్ కుమార్ కు వివరించారు. రిటైర్డ్ ఆఫీసర్ల సమస్యల పరిష్కారం పై ఎస్పీ సానుకూలంగా స్పందించారు. భవిష్యత్తులో రిటైర్డ్ పోలీస్ అధికారుల సేవలను అవసరమైన చోట వినియోగించుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే స్వాతంత్ర దినోత్సవం, రిపబ్లిక్ డే, పోలీసు స్పోర్ట్స్, పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రిటైర్డ్ పోలీసు ప్రతినిధులకు ఆహ్వానాలు పంపే ఏర్పాట్లు చేస్తామని ఎస్పీ సతీష్ కుమార్ స్పష్టం చేశారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**బల్లికురవ ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక) :** బల్లికురవ మండలం వ్యాప్తంగా సోమవారం రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు సంతోషంగా రాఖీ పండుగను జరుపుకున్నారు.సోదరీమణులు తమ అన్నలు, తమ్ముళ్లకు రాఖీ కట్టి మిఠాయి తినిపించుకున్నారు. మరి ముఖ్యంగా రామాంజనేయ పురం గ్రామంలో ఉండే సురేష్ .విజయ్. చెల్లి ఢిల్లీ నుంచి వచ్చి అన్నల కు రాఖీ కట్టి అన్నదమ్ముల అనుబంధాన్ని చాటుకున్నారు.. వయసుతో సంబంధం లేకుండా ఎంతో ఆనందంగా రాఖీ పండుగను చేసుకున్నారు.ఈ నేపథ్యంలో కొందరు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి సోదర ప్రేమను పంచారు. ఈ సందర్భంగా రాఖీల వ్యాపారం కూడా జోరుగా సాగింది . కొత్త కొత్త మోడల్స్ రాఖీలను వ్యాపారులు మార్కెట్లో పెట్టారు.

## లో వోల్టే సమస్య లేకుండా చూడండి

### - తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు : ఆగస్ట్ 19 (ఆంధ్రపత్రిక) :** గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఉంటే సమస్య వినపడకూడదని అలాగే విద్యుత్ సరఫరాలో అంతరాయం అనేది కూడా ఉండకూడదని ఎమ్మెల్యే నసీర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం గుంటూరులోని గొలుసు కొండలరావు నగర్ లో 8 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన 100kv విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు మరియు జున్ను షాహిద్ నగర్ లో 6.5 0 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించారు. గత ప్రభుత్వం విద్యుత్ బిల్లులను ఎనిమిది సార్లు పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారం మోపారని, అదే గతంలో చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో విద్యుత్ ను 21 వేల వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసి మిగులు విద్యుత్ కలిగిన రాష్ట్రముగా అభివృద్ధి చేశారని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచితంగా ఇస్తుందని, పేదలకు ఏదైనా మేలు జరిగింది అంటే అది చంద్రబాబు ప్రభుత్వంలోనే అని ఎమ్మెల్యే నసీర్ అన్నారు.

## వైభవంగా షోడశ దత్త మండపం భూమి పూజా



**వేటపాలెం, ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక):** వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం పంచాయతీ కొత్తపాలెం వెళ్లేదారిలో ఉన్న దత్తక్షేత్రం నందు సోమవారం షోడశ దత్త అవతార మండపం నిర్మాణమునకు భూమి పూజా కార్యక్రమంఅత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. క్షేత్ర కన్వీనర్ శ్రీమతి కె ప్రమీల దేవి మాట్లాడుతూ దత్తక్షేత్రంలో అత్యంత అద్భుతంగా 18 అడుగుల ఎత్తుతో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి పీఠం ఎదురుగా మహాలక్ష్మి అమ్మవారి స్థూపము ఏర్పాటు చేసి, ప్రారంభించడం జరిగింది అన్నారు. ఈ దత్తక్షేత్రంలో దత్తపీఠంతో పాటు పలు ఆధ్యాత్మిక మండపాలతో పాటు, శ్రీ మహాలక్ష్మీ స్థూపం అత్యంత అద్భుతంగా రూపుదిద్దడం జరిగింది. అష్టలక్ష్మి దేవతలతో పాటు మహాలక్ష్మి స్థూపం స్థూపం ఏర్పాటుతో క్షేత్రం కు ఒక శక్తి ఏర్పడిందన్నారు. అనంతరం క్షేత్ర అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ 27సంవత్సరాలుగా నిరంతర హోమం, సాధన ఫలితంగా శ్రీ దత్తాత్రేయ స్వామి అనుగ్రహంతో క్షేత్రం పరిపూర్ణ స్థాయికి, భక్తులసంకల్ప సిద్ధికి ఒక మూల స్థానం అయినదని తెలిపారు. క్షేత్ర ప్రహరీ నిర్మాణం పూర్తి చేయుటకు,దాతల సహకారం మరువలేనిదని వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.పూజలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు, అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో క్షేత్ర ప్రధాన కార్యదర్శి నున్నా శివప్రసాదరావు, కోశాధికారి గుర్రం రంగనాయకులు, సహాయ కార్యదర్శి కె మురళీకృష్ణ,ఉపాధ్యక్షులు కరణం కోటేశ్వర రావు, సుఖర్ణ బాబు, పూర్ణచంద్ర రావు, కన్నయ్య, ఆదిలక్ష్మి, బండ్ల చంద్ర, చంద్ర కళ, రమాదేవి, కుమారి తదితర భక్త పరివారం పాల్గొన్నారు.

## ఓటర్ సంక్షిప్త జాబితాపై రాజకీయ పార్టీలతో సమావేశం




**పొన్నూరు ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక) :** ప్రతీ సంవత్సరం ఎన్నికల కమీషన్ నిర్వహించు ప్రత్యేక సంక్షిప్త సవరణ 01-01-2025 తేదీ ప్రాతిపదికగా షెడ్యూలు ను విడుదలకు సంబంధించి సమావేశం జరిగింది.సోమవారం పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గంలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్ల నమోదు అధికారి వై హరిహర నాద్ సమావేశం నిర్వహించారు. షెడ్యూలు ప్రకారము 20-08-2024 నుండి బీ ఎల్ ఓ లు ఇంటింటి సర్వే తో మొదలవుతుందన్నారు.29-10-2024న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగును. సదరు ముసాయిదా జాబితా పై ఏమైనా అభ్యంతరములు వున్నచో 28-11-2024 తేదీ లోపు దాఖలు చేయ వచ్చునని వెల్లడి చేశారు.వచ్చిన అభ్యంతరాలను 24-12-2024 లోపు పరిష్కరించి, ది.06-01-2025న తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుటుందన్నారు. పై ప్రక్రియలో రాజకీయ పార్టీల వారికి ఏదేని సందేహములు ఉంటే ఎప్పుడైనా సంప్రదించ గలరని ప్రతినిధులకు తెలిపారు.

### టిడిపి కార్యకర్తను విచక్షణ రహితంగా కొట్టి గాయపరిచిన

# వైసిపి గుండాలు



**ఎ. కొండూరు ఆగస్టు 19 ( ఆంధ్రపత్రిక) :** ఎ.కొండూరు మండలం,చీమలపాడు గ్రామానికి చెందిన పోతనబోయిన కిరణ్ అనే టిడిపి కార్యకర్తను చెట్టుకు కట్టేసి కళ్ళల్లో కారం కొట్టి విచక్షణా రహితంగా కొట్టిన వైసీపీ గుండాలు 108 వాహనంలో తిరువూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి బాధితుడిని తరలించి వైద్య సేవలు అందిస్తున్నట్లు ఎ. కొండూరు పోలీసులు తెలిపారు . పోలీసులు తెలిపిన కథన ప్రకారం జై.టీడీపీ,జై చంద్రబాబు అని సైకిల్ పై తిరుగుతూ ఉండటంతో,బాధితుడు నివసించే ఏరియాలో వైసీపీకి చెందిన వాళ్లే ఉండటంతో కక్ష పూర్వకంగా కావాలనే ఇలాంటి దారుణానికి పాల్పడిన వైసీపీ అరాచక శక్తులు గుండాలైన చెన్నా సురేంద్ర,వంశీ,గోపాలరావు,తరుణ్ అనే వైసిపికి చెందిన గుండాలు నీవు టిడిపికి సపోర్ట్ గా మాట్లాడతావా అంటూ గత రెండు రోజుల నుంచి కొడుతున్నారని వీరు కొట్టిన దెబ్బలకు పలుచోట్ల శరీరం కమిలిపోయిందని తెలిపి వాపోయాడని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తెలిపి వాపోయాడు నన్ను బ్రతికించండి కాపాడండి అంటూఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితుడుతనపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని వేడుకుంటున్న బాధితుడు. వారి కుటుంబ సభ్యులు ఈ విషయమై ఫోన్లో బాధితుడిని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకొనిబాధితుడికి న్యాయం చేస్తానని భరోసానిచ్చిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎ. కొండూరు ఎస్సై చల్లా కృష్ణ తెలిపారు.

### సంపూర్ణ క్రమ-శిక్షణ

## సంపూర్ణ విద్య వివిఐటి నినాదం





**గుంటూరు : ఆగస్ట్ 19 (ఆంధ్రపత్రిక) :** క్రమశిక్షణతో కూడిన అధునాతన సాంకేతిక విద్య, ఉపాధి, నైపుణ్యాలతో పాటుగా విద్యార్థులకు మంచి అనుభూతులను, జ్ఞాపకాలను వివిఐటి కళాశాల అందిస్తుందని కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ అన్నారు. కళాశాలలో నిర్వహించిన 2024-25 విద్యాసంవత్సరము మొదటి ఏడాది విద్యార్థుల తరగతుల ప్రారంభము కార్యక్రమములో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈఏపి సెట్ నందు టాప్ ర్యాంకర్లగా నిలిచి, కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులు జ్యోతిప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లడుతూ కళాశాలలోని మౌలిక వసతులు సీమన్స్ ఎక్సెలెన్స్, గూగుల్ కోడ్ ల్యాబ్ పూర్తి స్థాయిలో వినియోగించుకోవటం వలన విద్యార్థులు ఉపాధి కల్పనకు అవసరమైన మెరుగైన నైపుణ్యాలను సంపాదించుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణా పద్ధతులు అవలంభించేందుకు, వారిలోని విలువలను పెంపొందించేందుకు వివిఐటి దోహదపడుతుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.. వై. మల్లికార్జునరెడ్డి మాట్లడుతూ విద్యార్థులు లక్ష్య సాధన కొరకు కృషి చేయాలని తెలిపారు. విద్యతోపాటు అన్ని రంగాలలో ప్రావిణ్యము పొందేందుకు వివిఐటి చక్కటి అవకాశమని తెలిపారు. ప్లేస్మెంట్ డీన్ డా ఎమ్ రఘురామ్ మాట్లడుతూ మెరుగైన భవిషత్తుకు విద్యార్థుల కృషి కీలకమని వారి కృషికి సరిపడా అన్ని వసతులను వివిఐటి కళాశాల అందిస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థిని పరిగణలోనికి తీసుకుని వారి ఉపాధి, ఉన్నత విద్యలకొరకు ఉపాధికల్పన మరియు శిక్షణ విభాగం పనిచేస్తుందని తెలిపారు. మెరుగైన విద్యను నైపుణ్యంగా మార్చి విలువల కొరకు పనిచేసే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతామని అన్నారు. అడ్మిషన్ డైరెక్టర్ మాట్లడుతూ వివిఐటి కళాశాల ఆహ్లాదకర చదువుకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, సెక్రటరి సూర్యదేవర బదరిప్రసాద్, అకడమిక్ డీన్ డా కె. గిరిబాబు, విభాగాధిపతులు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు పవన్ కల్యాణ్ పవన్ కల్యాణ్

## ఆలోచనలన్నీ దేశ, రాష్ట్ర ప్రజల కోసమే

### పవన్ కల్యాణ్ రాజకీయ కార్యదర్శి ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్



**గుంటూరు : ఆగస్ట్ 19 (ఆంధ్రపత్రిక) :** విలువలు, నిబద్ధత నీతీ నిజాయితీ పారదర్శకతతో కూడిన రాజకీయాలతో దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడిగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ వినుతికెక్కారని ఎమ్మెల్సీ, పవన్ కల్యాణ్ రాజకీయ కార్యదర్శి పిడుగు హరిప్రసాద్ అన్నారు. సోమవారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో గుంటూరు జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆయనను ప్రత్యేకంగా కలిసారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో జనసేన ప్రస్తానమే చారిత్రాత్మకమన్నారు. పవన్ కల్యాణ్ లాంటి విప్లవ భావాలున్న నాయకులు రాజకీయాల్లో అరుదుగా ఉంటారంటూ వ్యాఖ్యానించారు.రాజకీయాల్లో కోట్లాది రూపాయలను సంపాదించిన వారిని ఎంతోమందిని చూసి ఉంటామని, తన బిడ్డల కోసం దాచిన డబ్బులను సైతం ప్రజలకు పంచిన ఒకే ఒక్క నాయకుడు పవన్ కల్యాణ్ అంటూ కొనియాడారు. పవన్ కల్యాణ్ ఆలోచనలన్నీ సమాజం, దేశం చుట్టూనే తిరుగుతాయని, ప్రజా సంక్షేమం తప్ప మరో ధ్యాస లేని నేత జనసేనాని అని అన్నారు. ఉన్నతమైన సిద్ధాంతాలతో, అత్యున్నతస్థాయి భావజాలంతో ప్రజలను, పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి తీసుకొచ్చి పోటీ చేసిన ప్రతీ చోట విజయం సాధించేలా కృషి చేసిన నాయకుడు పవన్ కల్యాణ్ అన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తనవెంట నడిచిన జనసైనికుల, వీరమహిళల కష్టం పవన్ కల్యాణ్ కు తెలుసని హరిప్రసాద్ అన్నారు. హరిప్రసాద్ ను కలిసిన వారిలో డివిజన్ అధ్యక్షులు సయ్యద్ షర్ఫుద్దీన్, గడ్డం రోశయ్య, మిద్దె నాగరాజు, సురేష్ తదితరులున్నారు.

### ఎన్జీఓస్ కాలనీ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు : ఆగస్ట్ 19 (ఆంధ్రపత్రిక) :** గుంటూరు 28వ డివిజన్ ఎన్జీవోఎస్ కాలనీ 7వ లైన్ లోని ప్రభుత్వ పాఠశాల సందర్శన మరియు మొక్కలు నాటే కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి పాల్గొన్నారు.ఈ సంధర్భంగా విద్యార్థుల ను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు పలు సమస్యల్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వచ్చారు. ప్రధానంగా ఈ పాఠశాలలో మంచినీటి సమస్య ఉన్నదని, 2 బోర్లు మరమ్మతులకు గురయ్యాయని,వీటిని మరమ్మతులు చేయించి, విద్యార్థులకు సురక్షిత మంచి నీటిని అందించటం కోసం ఆర్.ఓ వాటర్ ప్లాంట్ మంజూరు చేసి నీటి కొరతను తీర్చాలని ఎమ్మెల్యేను కోరారు. అదేవిధంగా అధిక విద్యార్థులు చదివే ఈ పాఠశాలల్లో తగినంత మంది ఉపాధ్యాయులు లేరని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాగా, త్వరలోనే ఈ సమస్యల్ని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో తెల్లగోర్ల అప్పారావు, మామిడి రామారావు తదితరులు నటిస్తున్నారు.

# అర్జీలు తక్షణమే పరిష్కరించాలి



**బాపట్ల ఆగస్టు 19 (ఆంధ్రప్రత్రిక) :** బాధితుల నుంచి వచ్చిన అర్జీలు తక్షణమే నాణ్యతతో పరిష్కరించి మేలు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మానికి జిల్లా నలుమూలల నుంచి అర్జీదారులు పాల్గొన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాల ద్వారా కలెక్టర్ కు విన్నవించారు. మొత్తంగా 91అర్జీలు .. రెవెన్యూ సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్, పోలీస్ ,సి పి డి సి ఎల్, మార్కెటింగ్, పురపాలక శాఖ ,ఏపీ వక్ఫ్ బోర్డ్ ,నీటిపారుదల ,గృహ నిర్మాణం ,చేనేత, దేవాదాయ, పంచాయతీరాజ్, స్కూల్ ఎడ్యుకేషన్ మొదలగు శాఖలకు సంబంధించి నమోదయ్యాయి. కలెక్టర్ తన పరిధిలోని వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు. మిగిలినవి పరిశీలన, విచారణ చేయాలంటూ సంబంధిత అధికారులకు పురమాయించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కరించడంలో అలసత్వం చేయరాదని అధికారులకు కలెక్టర్ తెలిపారు. అర్జీలు మీ పరిధిలో పరిష్కారం జరిగితే జిల్లా కలెక్టరేట్ కార్యాలయంకు ఎందుకు వస్తారని కలెక్టర్ ప్రశ్నించారు. అర్జీదారుల సమస్యను సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో అధికారుల తనిఖీలు



**పొన్నూరు ,ఆగస్టు 19(ఆంధ్రప్రత్రిక ):** పొన్నూరు పట్టణం ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ సహాయ సంచాలకులు వి. రామ కోటేశ్వరి సోమవారం తనిఖీలు నిర్వహించారు. యూరియా, డిఏపి,కాంప్లెక్స్, పొటాష్, సింగిల్ సూపర్ ఫాస్పేట్ ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయి. అలాగే మండలంలోని ఏడు డీసీఎంఎస్, నిడుబ్రోలు సొసైటీ, పీటి పర్రు సొసైటీ, దో ప్పలపూడి సొసైటీ, మునిపల్లి సొసైటీ, చింతలపూడి సొసైటీ, పెదపాలెం సొసైటీ, భారతి నగర్ సొసైటీ సొసైటీలలో డిఏపి,కాంప్లెక్స్ యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నాయి. అందరూ డిఐపి, యూరియా, కాంప్లెక్స్ ఎరువులు వాడుకోవాల్సిందిగా రైతులకు సూచించడం అయినది. డీలర్లు ఎవరైనా ఎరువుల ను ఎమ్మార్పీ కంటే ఎక్కువగా అమినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం సహాయ వ్యవసాయ సంచాలకులు హెచ్చరించారు. రైతులు మొదటి దపా కి అవసరమైన ఎరువులు మాత్రమే కొనుగోలు చేయాలని తర్వాతి ద ఫాలకి కూడా అవసరమైన ఎరువులు కొనుగోలు చేయరాదని సూచించారు. అన్ని ఎరువులు ఎప్పుడు అందుబాటులో ఉండేటట్లుగా చూస్తామని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి డేగల వెంకట రామయ్య తనిఖీలలో పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీల విద్య, స్వయం ఉపాధికి 2024-25 బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలి



**కొరిశపాడు,ఆగస్టు 19(ఆంధ్రప్రత్రిక):** ఎస్సీ ఎస్టీల విద్య, స్వయం ఉపాధికి 2024-25 బడ్జెట్ లో కేటాయింపులు పెంచాలని దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ అన్నారు. సోమవారం దళిత గిరిజన బడ్జెట్ వాచ్ ప్రకాశం జిల్లా సమావేశం ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్ నందు జిల్లా కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. ముఖ్య అతిథు లు అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల లను ఇంటర్మీడియట్ లో అడ్మిషన్ల కొరకు 12 వేలసీట్లు అందుబాటులో ఉండగా, 39,000 దరఖాస్తులు ప్రతి సంవత్సరం వస్తున్నాయి, అంటే 27,000 మంది విద్యార్థులు గురుకులాల్లో చదువుకునే అవకాశం ప్రతి సంవత్సరం కోల్పోతు న్నారని, వీరిలో బాలికలు డ్రాప్ అవుట్స్ గా మిగిలిపోతున్నారని ప్రభుత్వం ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి సంవత్సరం 20 కొత్త గురుకుల పాఠశాల లను నిర్మించి వాటికి అవసరమైన బడ్జెట్ ను కేటాయించాలని, ప్రతి జిల్లాలో ఎస్సీ ఎస్టీ విద్యార్థుల కొరకు ఒక బాలుర, ఒక బాలిక రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల నిర్మించి, అందుకొరకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలని, రాష్ట్ర విశ్వవిద్యాలయంలో చదువుకున్న ఎస్సీ ఎస్టీ రీసెర్చ్ స్కాలర్స్ కి ఉపకారవేతన పథకాన్ని ప్రవేశపెట్టాలని, కనీసం నెలకు 30 వేల రూపాయలు అంబేద్కర్ రీసెర్చ్ ఫెలోషిప్ పేరుతో పిలవాలని, అందుకు సంబంధించిన బడ్జెట్ ను కేటాయించి ఉన్నతమైన విద్యకు ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన అన్నారు. దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కో- ఆర్డినేటర్ డాక్టర్ బి.రమణ మూర్తి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ ద్వారా ప్రతి ఎస్సీ, ఎస్టీ కౌలు రైతుకు సెల్ఫ్ డెకరేషన్ ద్వారా కౌలు కార్డు ఇచ్చి ప్రభుత్వం అందించే 20వేల పంట ఆర్థిక సహాయం, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు, బ్యాంకు నుండి పంటల రుణాలు పంట నష్ట పరిహారాన్ని కౌలు రైతులకు చర్యలు తీసుకొని అందుకు అవసరమైన బడ్జెట్ కేటాయించాలని వారు అన్నారు. రాష్ట్ర యానాది సేవా సంఘం అధ్యక్షులు డాక్టర్ ఈగ శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో ఎస్సీ ఎస్టీలకు భూమి కొనుగోలు పథకా నికి సంవత్సరానికి 500 కోట్లు బడ్జెట్ లో నిధులు కేటాయించి భూమి లేని ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు భూమిని ప్రభుత్వమే కొని రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది అన్నారు. ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ ద్వారా అందించే స్వయం ఉపాధి పథకంలో ఎన్ఎస్ ఎఫ్ డి సి, అనేక సంక్షేమ పథకాలను పునః ప్రారంభించి అమల్లోకి తీసుకోరావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కుల వివక్ష పోరాట సమితి జిల్లా కార్యదర్శి బి.రఘురాం మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలుతీరును ఎస్.సి.ఆర్. డి 20-21 నివేదికను పరిశీలిస్తే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండుసార్లు జనవరి మరియు జూలై నెలలో ముఖ్యమంత్రి అధ్యక్షతన సమావేశం నిర్వహించాలని ఆయన కోరారు. మాలమహా రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య మాట్లాడుతూ 1994- 95 నుండి 2019 వరకు 53 సమావే శాలు జరగాల్సి ఉండగా కేవలం నాలుగు సమావేశాలు జరిగా యని, ప్రతి సంవత్సరం ఆరు నెలలకు ఒకసారి ముఖ్యమంత్రి అధ్యక్షతన హై పవర్ కమిటీ సమావేశాన్ని తప్పనిసరిగా నిర్వహించి ఈ కమిటీలోకి ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘాల ప్రతిని ధులను సభ్యులుగా చేర్చుకోవాలని, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, POCSO కేసులలో ఎఫ్ ఐ ఆర్ అయిన వెంటనే చర్యలు తీసు కొని దానికి సంబంధించిన బడ్జెట్ లో కేటాయి ంచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డి. బి.ఆర్.సి సిటీ కో-ఆర్డినేటర్ గుత్తి కోటేశ్వరరావు, గుంటూరు నాగమణి, పౌర సమాజం నాయకులు గుమ్మళ్ళ నరసింహారావు, డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, ప్రముఖ న్యాయవాది బుద్ధ కోటి, వి సి కె పార్టీ జిల్లా అధ్యక్షుడు మిట్నాల ఆదినారాయణ, జిల్లాలోని వివిధ ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, దళిత గిరిజన బడ్జెట్ వాచ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కోల్‌కతా మెడికో విద్యార్థి ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి



**బాపట్ల ,ఆగస్టు 19(ఆంధ్రప్రత్రిక):** కొల్ కత్తా మెడికో విద్యార్థి ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రజా సంఘాల నాయ కులు గళం విప్పారు. సోమవారం బాపట్లలోని ఎస్ఎఫ్ఐ, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, కెవిపిఎస్ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ కళాశాల నుంచి పాత బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం పాత బస్టాండ్ వద్ద మానవహారం గా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మేము నితిన్, ఎన్ భాను తేజ మాట్లాడుతూ కోల్ కత్తా లోని ఆర్జీ కర్ ప్రభుత్వ వైద్య కళాశాల మెడికో విద్యార్థి హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనమయ్యింది. అర్ధరాత్రి వరకు విధులు నిర్వర్తించి, విశ్రాంతి తీసుకుందామని సెమినార్ హాల్ కి వచ్చిన యువతి, ఉదయానికి అర్ధనగ్న దేహంతో శవమై కనిపించింది. ఆమెపై దారుణంగా అత్యాచారం జరిగిందని, శరీరంపై, ప్రైవేటు భాగాలపై గాయాలు అయ్యి, రక్తస్రావం జరిగి నట్లు పోస్టుమార్టం ద్వారా వెల్లడైంది. ఈ ఘటనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా వైద్య విద్యార్థులు, వైద్యులు విధులను బహిష్కరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నారు. ఈ ఆందోళనల ఫలితంగా ఘటనలోని నిందితుడిని పట్టుకున్నప్పటికీ కళాశాల యాజమాన్యం, పోలీసుల నిర్లక్ష్యం సహించరానిది. గతంలోనూ ఇలాంటి సంఘటనలు జరిగిన దాఖలాలు ఉన్నప్పటికీ, జాతీయ స్థాయిలో వైద్య విద్యార్థులు, వైద్యులు, వైద్య సిబ్బంది ఒక్కతాటి పైకి వచ్చి విధులను బహిష్కరించి, నిరసన ప్రదర్శనలకు దిగడం ఇటీవలి కాలంలో ఇదే ప్రథమం. విధి నిర్వహణలో ఉన్న యువ వైద్యురాలిపై అత్యాచారం జరిగిన తీరు, నిందితుడి ఉన్మాద వైఖరి దృష్ట్యా ఈ ఉదంతం దేశమంతటినీ కదిలించింది. నిందితుడిని కఠినంగా శిక్షించడంతోపాటు ఆస్పత్రులలో పని చేసే సిబ్బందికి రక్షణ కల్పించేలా పటిష్టమైన చట్టాలకు రూపకల్పన చేయాలని, కేసును సిబిఐకి అప్పగించాలని వైద్య విద్యార్థులు, వైద్యులు కోరుతున్నారు. యాభై ఏళ్ళ క్రితం ముంబయిలోని కెఇఎం ఆస్పత్రిలో అరుణా షాన్‌బాగ్ అనే నర్సుపై అదే ఆస్పత్రిలో పని చేసే వార్డుబాయ్ అత్యాచారం చేసి, చంపబోయాడు. ఆమె కోమాలోకి వెళ్లిపోయి, 42 ఏళ్లపాటు అదే స్థితిలో ఉండి కన్ను మూసింది. గత నెలలో గురుగ్రామ్‌లో ఓ ఆస్పత్రిలో చికిత్స కోసం చేరిన విదేశీ మహిళపై అదే ఆస్పత్రిలో పనిచేసే అటెండెంట్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఇక బీహార్‌లోని చంపారన్ జిల్లాలో ఓ నర్సుపై డాక్టర్, ఇతర సిబ్బంది సామూహిక అత్యాచారానికి పాల్పడి హత్య చేశారు. ఆస్పత్రులలో జరుగుతున్న ఘోరాలకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. అప్పటి నుంచీ ఇప్పటి వరకూ ఇలాంటి సంఘటనలకు అడ్డుకట్ట పడలేదనడానికి కోల్‌కతా ఘటన తాజా నిదర్శనం అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి. కృష్ణమోహన్ మాట్లాడుతూ ఇటువంటి ఘటనలు జరిగి ఆందోళనలు పెల్లుబికినపుడు పాలకులు నిర్భయ, దిశ లాంటి చట్టాలను తీసుకురావటం, నిందితులు ఆర్థికంగా, రాజకీయంగా బలహీ నులైతే ఎన్కౌంటర్లు చేయటమో, ఉరితీయటమో చేస్తున్నారు తప్పితే, మహిళల భద్రత కోసం పటిష్టమైన చర్యలు చేపట్టడం లేదన్నారు. తక్షణమే ఈ హత్యాచార ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, ఇటువంటివి ఘోరాలు పునరావృతం కాకుండా మహిళల భద్రతకై కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. మహిళలపై హింసను ప్రేరేపించే మద్యం, మత్తు పదార్థాలు, పోర్న్ సైట్లను నిషేధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణమో హన్,ఐద్వా జిల్లా నాయకురాలు టి సుభాషిని, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ కె శరత్, ఎస్ఎఫ్ఐ నాయకులు సందీప్, యేసు రత్నం, గురువారెడ్డి శీను, నికేష్, గని, కృష్ణ,, సాద్విక్ ,ఆనందు, వెంకటే శు గౌతమ్, చరణ్, అంకమ్మరావు పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**బాపట్ల ఆగస్టు 19 (ఆంధ్రప్రత్రిక) :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని బాపట్ల జిల్లా మరేలియా ఆరోగ్య పర్యవేక్షకులు జూగుంట రాంబాబు అన్నారు. సోమవారం ఆయన బాపట్ల ఏరియా వైద్యశాలలో జ్వరంతో బాధపడుతున్న పేషంట్లను పరిశీలించారు. డెంగ్యూ నిర్ధారణ కేంద్రాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

అనంతరం ఇన్ పేషెంట్ జ్వరాల నిమిత్తము చికిత్స పొందుతున్న రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ ప్రత్యేక నిపుణులైన వైద్యులు పర్యవేక్షణలో అందుతున్న వైద్య సేవలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వైద్యులు సూచనలు , సలహాలు మేరకు అన్ని జాగ్రత్తలు, పాటించి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జ్వరము పూర్తిగా తగ్గిన తరువాతనే వైద్యులను సంప్రదించి వారి సలహా మేరకు సురక్షితంగా ఇంటికి వెళ్లాలన్నారు. ఈ సీజను లో దోమకాటు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# ఎమ్మెల్యే జీవికి రాఖీ కట్టిన తెలుగు మహిళలు



**వినుకొండ,ఆగస్టు 19(ఆంధ్రప్రత్రిక ):** రాఖీ పౌర్ణమి సందర్భంగా వినుకొండ నియోజకవర్గ తెలుగు మహిళలు సోమవారం ఎమ్మెల్యే నివాసంలో శాసనసభ్యులు జీవి ఆంజనేయులు కి రాఖీ కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నా చెల్లెలు, అక్కా తమ్ముళ్ల అనురాగానికి ప్రత్యేక రక్షాబంధన్ అని ఎమ్మెల్యే తెలిపారు. కుటుంబ బాంధవ్యాలకు అధిక ప్రాధాన్యత నిచ్చే మన భారతీయులకు శ్రావణ పౌర్ణమి నాడు వచ్చే ఈ రాఖీ పండుగ ఎంతో ఆనందాల వేడుకని వివరించారు. సోదర భావంతో ప్రేమానురాగంతో పౌర్ణమి నాడు రాఖీలు కట్టుకుంటూ అన్నాచెల్లెళ్ల ఆత్మీయతను పెంపొందించే గొప్ప పండుగ రాఖీ పండుగ అని అన్నారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు దగ్గరకు వచ్చిన తెలుగు మహిళా సోదరీమణులందరికీ ఆయన ఆశీర్వదించి కానుక అందించారు.

# తహసీల్దార్‌ని సన్మానించిన తెలుగుదేశం ఎస్సి సెల్ నాయకులు



**జె పంగులూరు, ఆగస్టు 19(ఆంధ్రప్రత్రిక ):** డి నాగరాజారావు బదిలీపై జె పంగులూరు మండలానికి తాహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో సత్కరించి శుభాభినందనలు తెలియచేసిన తెలుగుదేశం పార్టీ అద్దంకి నియోజక వర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు, ప్రధానకార్యదర్శి కొలకలూరి వెంకటరావు, మండల పార్టీ ప్రధానకార్యదర్శి ఉన్నం రవికుమార్, మాజీ మండల కార్యదర్శి తెలగతోటి రాధాకృష్ణమూర్తి, రేణింగవరం మాజీ సర్పచి అమర్తపూడి చిన్నా మండల తెలుగుదేశం పార్టీ నాయుకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగింది.

**కలకత్తాలో అసువులు బాసిన వైద్యురాలు మౌమిత సంఘటనలో**

# మానవ మృగాలను ఉరితీయాలి

**వార్డ్ సచివాలయం ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు అసోసియేషన్**



**గుంటూరు, ఆగస్టు 19(ఆంధ్రప్రత్రిక):** గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీ భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సెంటర్ లాడ్జి సెంటర్ నందు వార్డ్ సచివాలయం ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు అసోసియేషన్ రిజిష్టర్ నంబర్ 166/2020 రాష్ట్ర అధ్యక్షులు మరియు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, మహిళా ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు ఆధ్వర్యంలో కలకత్తా పట్టణం లో అసువులు బాసిన ఆడబిడ్డ వైద్యురాలు మౌమిత హృదయ పూర్వక సంతాపం తెలియజేస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ మాట్లాడుతూ భారత దేశం విలువలు తో కూడిన కుటుంబ వ్యవస్థ ను కలిగిన దేశంగా ప్రపంచం లోనే ముందుఉంది అలాంటి దేశం లో ఈలాంటి సంగటనలు జరగటం కుటుంబ వ్యవస్థ పూర్తిగా విలువలకు తిలోదకాలు ఇచ్చే స్థితి లోనికి వెళ్తుంది అని దేశం లోనే ప్రతి ఒక్క కుటుంబం కుల మత లు కి అతీతంగా కుటుంబం లోని మగ బిడ్డలకు విలువలు నేర్పే దిశగా ముందుకు రావాలి అని ఆకాంక్షించారు. మహిళా అధ్యక్షురాలు జాహ్నవి మాట్లాడుతూ ప్రభుత్వము పాఠ్య పుస్తకాలు స్థాయి లోనే ఆడపిల్లలకు గౌరవం ఇవ్వాలి అనే దిశగా ప్రభుత్వము ను కోరారు. గుంటూరు జిల్లా కోశాధికారి రాజ కుమారి మాట్లాడుతూ బేటీ పడావో భేటీ బచావో నినాదమే కాకుండా ఉద్యోగాలు చేస్తున్న ప్రాంతలో మహిళలు కు రక్షణ కల్పించాలని కోరారు. ఈలాంటి సంగటనలు జరగటం దేశ సమగ్రత కు దేశ మాత మిద జరిగిన సంఘటన గా అభివర్ణిస్తూ ఇలాంటి సంఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం లు, కేంద్ర ప్రభుత్వాలు తక్షణమే బాధ్యులు అయిన నిందితులు మిద ఈలాంటి చర్యలు కు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హృదయ పూర్వక సంతాపం తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో వార్డ్ సచివాలయం ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు అసోసియేషన్ రిజిస్టర్ నంబర్ 166/2020 రాష్ట్ర అధ్యక్షులు చింతల రాజ్ కుమార్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పట్టణ వార్డ్ సచివాలయం ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు అసోసియేషన్ అధ్యక్షులు ఆహోర్ని, కోశాధికారి రాజ కుమారి, అసోసియేషన్ సభ్యులు జాహ్నవి,కవిత, పాల్గొన్నారు.

# కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయండి



**వినుకొండ,ఆగస్టు 19(ఆంధ్రప్రత్రిక ):** ప్రభుత్వ కళాశాలలలో చదివే పేద విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకం తిరిగి అమలు చేయాలని శాసన సభ్యులు జీవి. ఆంజనేయులు ని కలిసి వినతి పత్రం ఇచ్చిన రాష్ట్ర విద్యార్థి యువసేన అధ్యక్షులు సంపెంగుల రవికుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు. టిడిపి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఇంటర్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకాన్ని మరలా తిరిగి ప్రవేశ పెట్టాలని, గత వైసిపి ప్రభుత్వం ఆ పథకాన్ని ఆపివేసి ఎంతో మంది పేద ఇంటర్ విద్యార్థులను ఆకలితో అలమటించేలా చేసింది అని, అప్పుడు మేము ఎన్నో ధర్నాలు,నిరసనలు,చేసి విద్యార్థుల కోసం ఉద్యమించినప్పుడు నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న మీరు కూడా మమ్మల్ని ప్రోత్స హించి, కొన్ని ఉద్యమాల్లో తమరు మాతో ప్రత్యక్షంగా పాల్గొన్నారు అని, నారా లోకేష్ యువగళం పాదయాత్రలో కూడా మన ప్రభుత్వం వచ్చిన తరువాత మరలా తిరిగి ఆ పథకాన్ని ప్రారంభిస్తామని చెప్పారు అని గుర్తు చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలు అయ్యేలోపు పేద ఇంటర్ విద్యార్థులకు అన్న క్యాంటీన్ ద్వారా ఐనా వారికి భోజన వసతి ఏర్పాటు చేయాలని జీవి కు విన్నవించారు. ఇంటర్ విద్యార్థుల సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ తో మాట్లాడి ఈ పథకం అమలుకు కృషి చేస్తాం అని, అన్న క్యాంటీన్ ఓపెన్ అయ్యేలోపు ఇంటర్ పేద విద్యార్థుల లిస్ట్ తాయారు చేయమని కళాశాల ప్రిన్సిపాల్ కి చెప్తామని హామీ ఇచ్చి, విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకొని వాళ్ళకి ఏ సమస్య వచ్చినా నన్ను కలవాలని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మన్నం ఇజ్రాయిల్,వెలిగండ్ల కోటేశ్వరరావు, మేకల సుబ్బారావు,రాచపూడి రాజు, జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు



**పొన్నూరు,ఆగస్టు 19(ఆంధ్రప్రత్రిక ):** ప్రపంచ ఫోటోగ్రఫీ డే ను పురస్కరించుకొని పొన్నూరు ఫోటో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ డే వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక లక్ష్మీ స్టూడియో నందు కేక్ కట్ చేసి మితాయిలు పంచారు. కెమెరా సృష్టికర్త డాగురె చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అమ్మ సేవా నిలయం నందు వృద్ధులకు మితాయిలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ జిలాని మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్న ఫోటోగ్రఫీ డే ఫోటోగ్రాఫర్లందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. కాలానుగుణంగా మార్పులు చెందినప్పుడే పోటీ ప్రపంచంలో మనుగడ సాధ్యమని కొత్త టెక్నాలజీ పట్ల ప్రతి ఫోటోగ్రాఫర్ అవగాహన కలిగి ఉండాలని ఆయన కోరారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి అసోసియేషన్ కట్టుబడి పని చేస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ డిబిజి తిలక్ ,ఉపాధ్యక్షులు గేరా సుధీర్, జాయింట్ సెక్రెటరీ షేక్ జానీ షహీద్, ట్రెజరర్ బి రామాంజనేయులు, కోఆర్డినేటర్ బి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు గుల్జార్, వెంకట్, ఆంజనేయులు, ఫోటోగ్రాఫర్లు గోవర్ధన్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 21 భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

**మాల మానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ళ అరుణ్ కుమార్**



**గుంటూరు, ఆగస్టు 19(ఆంధ్రప్రత్రిక ):** ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆగస్టు 1వ తేదీన ఏడుగురు జడ్జీల ధర్మాసనంతో ఎస్సీ వర్గీకరణ మరియు క్రిమినర్ పై ఇచ్చిన తీర్పును నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 21 భారత బంద్ కి రెండు తెలుగు రాష్ట్రాలలోని మాలలు మాల సంఘాలు ప్రజాస్వామ్యవాదులు అంబేద్కర్ వాదులు విజయవంతం చేసే దిశగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆయా జిల్లాల పోలీస్ అధికారులు ఎటువంటి ఇబ్బందులు బందుకు తలెత్తకుండా సహకరించాలని అలాగే వ్యాపారవేత్తలు విద్యాసంస్థలు ఆర్టీసీ తో పాటు రైల్వే సంబంధించిన అందరూ రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్స్ ఎత్తివేసే ప్రక్రియలో భాగంగా వచ్చిన సుప్రీంకోర్టు తీర్పును ప్రతి ఒక్కరు వ్యతిరేకిస్తూ బందులో పాల్గొని విజయవంతం చేయాలని ప్రధానంగా వ్యాపారవేత్తలకు మనవి దేశంలో ఉత్పత్తిదారులుగా ఉన్న మెజారిటీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల ఆత్మగౌరవ పోరాటం 21 భారత బందు ద్వారా తెలియజేస్తామని ప్రతి ఒక్కరు సహకరించి రాజ్యాంగాన్ని కాపాడుకునే అంశంలో అండగా నిలవాలని బంధువులు విజయవంతం చేయాలని ఈ బందులో ఎమర్జెన్సీ కార్యక్రమాలకు సంబంధించి ఆంబులెన్స్ అలాగే హాస్పిటల్స్ వారికి మినహాయింపు ఉంటుందని తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్ పాల్, గుంటూరు జిల్లా అధ్యక్షులు ధారా హేమ ప్రసాద్,పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కోంద్రు విజయ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ కుల రాజశేఖర్, గుంటూరు ఆశీర్వాదం,మాలే మరియ దాసు, సేవా సామేలు, చింతపల్లి నాగేశ్వరరావు, సేవా చంద్ర,దొడ్డ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అందని మెనూ...?

# అందిన కాడికి దోచుకుంటున్న ప్రిన్సిపాల్

**ఇదేమని ప్రశ్నిస్తే చిరుబిర్రుమంటున్న ప్రిన్సిపాల్ -విలేకరులు ఫోటో లు తీయొద్దంటూ అడ్డుకున్న ప్రిన్సిపాల్ -ఆంధ్రపత్రిక తనిఖీలో విస్తు పోయే నిజాలు ..!**

**అట్లూరు, ఆగస్టు19 (ఆంధ్రపత్రిక):** ప్రభుత్వం విద్యార్థినిలకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందజేయాలనే ఉద్దేశంతో ఉన్నప్పటికీ కడప జిల్లా అట్లూరు మండలం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మంది 285 విద్యను అభ్యసిస్తున్నారు. ఒక్కో విద్యార్థికి నెలకు ? 1,400 రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది వీరికి పౌష్టికాహారం కింద ప్రభుత్వం నెలకు ? 3,99,000/ రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రిన్సిపాల్ పౌష్టికాహారం అందించే విషయంలో కక్కుర్తి పడి చేతివాటం ప్రదర్శించడంతో ప్రభుత్వ ఆశయానికిగండి కొడుతున్నారు. ఈ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంకు సంవత్సరానికి పౌష్టికాహారానికి, ఉపాధ్యాయులకు సుమారు కోటి రూపాయలు నిధులు పైచిలుకు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. విద్యార్థుల తల్లి దండ్రులు ఫిర్యాదులు ఆరోపణలు మేరకు మేరకు ఆంధ్రపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ప్రిన్సిపాల్ అనుమతులతో అట్లూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను తనిఖీ చేయగా విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. ఒక్కో విద్యార్థినికి రోజుకు 200 మిల్లీగ్రాములు పాలు ఇవ్వాల్సి ఉండగా అంటే నెలకు 6 లీటర్లు చొప్పున సరాసరి ఇవ్వాలి కానీ 285 మంది విద్యార్థినీలకు రోజుకు పాలు, పెరుగు కలిపి 20 లీటర్లు, ప్రతి ఆదివారం రోజు 14 లీటర్లు పాలు పెరుగు రెండు కలిపి మాత్రమే అందిస్తున్నట్లు పాల నిర్వహకుడు ఈశ్వర్ రెడ్డి తెలియజేశారు. అంటే ఒక్కో విద్యార్థినికి రోజుకు35% మాత్రమే పాలు,పెరుగు, అందిస్తున్నట్లు తేలింది. రోజుకు 57 లీటర్లు పాలు పెరుగు అందించాల్సిఉండగా నెలకు 1,760 లీటర్లు పాలు పెరుగు అంది ఇవ్వాల్సి ఉండగా నెలకు కేవలం 576 లీటర్లు పాలు, పెరుగు కలిపి మాత్రమే వేయించుకుంటూ ఒక్క పాల మీదనే అంటే నెలకు ప్రభుత్వం 85,500/ రూపాయలు అందిస్తుండగా నెలకు ?




37,440 రూపాయలు, మాత్రమే పాలవారికి చెల్లించారు. అంటే సరాసరి 49,844 /రూపాయలు ఒక్క పాల మీదనే చేతివాటం ప్రదర్శిస్తూ, మిగిలిస్తూ, అలాగే చికెన్ ఆదివారం ప్రతి విద్యార్థినికి రోజుకు 100 గ్రాములు చొప్పున అందించాల్సి ఉండగా 285 మంది విద్యార్థినిలకు వారానికి 28 కేజీలు తేప్పించాల్సి ఉండగా 20 కేజీలు తెప్పించి నాలుగు వారాలకు గాను చికెన్ మీద ? 6,800/ రూపాయలు మిగిలిస్తున్నట్లు చికెన్ నిర్వహకుడు ఎల్లారెడ్డి తెలిపారు. ఒక్కోవిద్యార్థినికి ప్రతిరోజు 5 రూపాయలు విలువ 25 గ్రాములగల పల్లి ఇవ్వాల్సి ఉండగా 2 రూపాయల25 పైసలు విలువగల పల్లీ మాత్రమే ఒక్క విద్యార్థినికి రోజుకు అందిస్తూ ఒక పల్లీల మీదనే నెలకు 42, 750 రూపాయలు బిల్లు పెట్టుకుంటూ 23,513/ రూపాయలు మిగిలిస్తున్నట్లు పల్లీలని ర్వాహకుడు మార్వాడి అతను చెప్పారు.

అలాగే ప్రతి విద్యార్థికి గ్యాస్ కునెలకు వంద రూపాయలు చొప్పున 28,500/ ఖర్చు అవుతు న్నట్లు బిల్లులు పెట్టుకుంటారు కానీ ప్రతి నెల 20 గ్యాస్ సిలిండర్లు మాత్రమే ఖర్చవుతూ ఉన్నట్లు ప్రతివారం ఒక్క వారం నాలుగు సిలిండర్లు ఒక్క వారం ఐదు సిలిండర్లు మాత్రమే దించుకునే వారనీ వారానికి రెండు దొంగ బిల్లులు ఇప్పించు

కునే వారని గ్యాస్ నిర్వహకుడు కృష్ణారెడ్డి విశాలాంధ్రకు తెలిపారు. ఈ గ్యాస్ లో సుమారు నెలకు 10300/రూపాయలు మిగులు తున్నట్ల తెలియ వచ్చింది ఈ విజిట్ లో విద్యార్థినిలకు మెనూ ప్రకారం అందజేయాల్సిన ఆహార పదార్థాల్లో 55% అందజేస్తున్నట్లు స్పష్ట మౌతుంది. ఇలా నాలుగు వస్తువులమీద 88 ,757/ రూపాయలు ఒక్క నెల రోజులకు మాత్రమే మిగులు తున్నట్లు తేలింది. ఇలా సంవత్సరానికి నాలుగువస్తుల మీద అంటే సుమారు 9 నెలలు స్కూల్ ఉన్న తొమ్మిది నెలల కు కలిపి ? 7,98, 813 /లక్షల రూపాయలు ప్రభుత్వ సొమ్మును మెనూ ప్రకారం అందించ కుండా ఈ మొత్తం తన సొంత ఖాతాకు మళ్లించుకుంటూ ప్రతి సంవత్సరం దుర్వినియోగం చేస్తూ పేద విద్యార్థినిల కడుపు మాడుస్తున్నట్లు తేలింది.

విద్యార్థినీలకు ప్రభుత్వం మంచి విద్య తో పాటు మంచి నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నప్పటికీ ఇక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపాల్ చేతి వాటం ప్రదర్శిస్తూ ప్రభుత్వ ఆశయానికి గండి కొడుతున్నారు అకౌంటెంట్ లేకపోవటం గమనార్హం ఇప్పటికై నా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇక్కడ జరుగుతున్న అక్రమా లపై విచారించి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు మండల ప్రజలు కోరుచున్నారు .

ప్రిన్సిపాల్ వివరణ ధరలు ఎక్కువగా ఉన్నాయి ఏజెన్సీ వారు నష్టపోకూడదనే ఉద్దేశంతో కొన్ని సర్దుబాట్లు చేస్తున్నాము. ఇక్కడికి తనిఖీలకు అధికారులు వచ్చినప్పుడు బాదంపప్పు, పిస్తా ఇతర డ్రై ఫ్రూట్స్ శీతల పానీయాలు ఖర్చులన్నీ భరించాలి, కొంతమొత్తం లంచాల రూపంలో ముట్ట చెప్పాలి కదా అంటూ సెలవిచ్చారు.

## అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి

### - కమిషనర్‌కు వినతి పత్రం





**ఎమ్మిగనూరు,ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక):** ఎస్సీ కాలనీలో ఎదుర్కొంటున్న అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఎస్సీ కాలనీలో నెలకొన్న సమస్యలపై కాలనీ వాసులు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి దృష్టికి విన్నవించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కదిరికోట ఆదెన్న మాట్లాడుతూ ఎస్సీ కాలనీవాసులు పార్టీల అతీతంగా సంఘాల అతీతంగా ముక్కుమ్మడిగా 10 సంవత్సరాలుగా 6.7.8.9.10.12 వార్డుల్లో నెలకొన్న అనేక కాలనీ సమస్యలను మున్సిపల్ కమిషనర్ పరిష్కారానికి కృషి చేయాలని కాలనీ వాసులు కోరారు. ప్రదానంగా ఎంబి చర్చి నుంచి ఖబరస్తాన్ రోడ్డు వరకు జీప్లస్ ఇళ్లు నిర్మాణాలు చేపట్టిన వాటికి మెటీరియల్ రవాణా చేస్తున్న ట్రక్ లు రాకపోకలు కారణంగా గంతలు గుంతలుగా అధ్వానంగా తయారైంది. రోడ్డు నిర్మాణం కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న రోడ్డు ను వెంటనే నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే ఎస్సీ స్మశాన వాటిక వెళ్ళే రోడ్డు తో పాటు కూలిపోయిన ప్రహరీ గోడను నిర్మించి లోపల అంతర్గత రోడ్లు వేసి ఇరువైపులా మొక్కలు నాటించాలన్నారు. స్మశానవాటికలో శవాల ఖననం శుభ్రం చేసుకునేందుకు మంచినీటి సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కలుగొట్ల రోడ్డులోని దళితుల ఆశాజ్యోతి,భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కాలనీకి ముఖద్వారం (ఆర్చి) నిర్మాణానికి మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం నెం.718 తేది:15.02.2020 మేరకు రూ.5 లక్షలు మంజూరుకు ఆమోదం అయినప్పటికీ ఇంత వరకు పనులు ప్రారంభించడానికి నోచుకోలేదన్నారు. ఇందుకు వెంటనే ఆర్చి పనులు చేపట్టాలని విన్నవించారు. ఎస్సీ కాలనీ యువతకు ఉపయోగపడేలా వ్యాయామశాల,డా.బి.ఆర్.అంబేద్కర్ పేరుతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఎస్సీ.ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీకి శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించేలా..5 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ప్రత్యేకంగా"అర్బన్ హెల్త్ సెంటర్"ను నిర్మించాలన్నారు. ఎం.బి.చర్చి వెనుక భాగంలో గత టిడిపి ప్రభుత్వంలో ఎస్సీలకు కేటాయించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ ను 10 లక్షల రూపాయలు వ్యయంతో ఏర్పాటు చేసేరే తప్పా ఎలాంటి ఉపయోగం లేకుండా నిరుపయోగంగా వున్నా భవనాన్ని గత వైసిపి ప్రభుత్వం వార్డు సచివాలయాలకు కేటాయించి ఉపయోగించు కొన్నారే తప్పా ఎస్సీలకు ఉపయోగించుకొనేందుకు మున్సిపల్ అధికారులు అప్పజెప్పలేదన్నారు. ఎస్సీలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దళితవాడలో పెండింగ్ లో ఉన్న రోడ్లు, డ్రైనేజీలను గుర్తించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి దళితవాడలను ప్రగతి పథంలో నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కదిరికోట ఆదెన్న, కదిరికోట వెస్లీ సునీల్, అడ్వకేట్ సూరిపోగు ఆనంద్, పెనుబడి ఇమ్మానుయెల్, గిరిపోగు ఆనంద్ చైతన్య మాదిగ,యస్.రాజు, కె.ప్రసాద్, డి.సంజీవ్, సమాల ఆంథోనీ, సూమాల రాజు, రోజా ఆర్ట్స్ ఉసేని,కదిరికోట రంగన్న, కంపాడు హరి, కదిరికోట అశోక్ ఆర్ట్స్, కె. ఆనంద్, ఆల్వాల ప్రసాద్, బంగారప్ప,ఆ నేగాళ్ళ ఆనంద్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



**కడప ,ఆగస్టు19 (ఆంధ్రపత్రిక):** (ఆంధ్రపత్రిక):అర్జీదారులు విన్నవించే సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవం తంగా నాణ్యమైన పరిష్కారాన్ని అందిం చేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) హాలులో జేసీ అదితి సింగ్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, ఐసిడిఎస్ పీ.డి.శ్రీలక్ష్మీ లతో కలిసి.ప్రజల నుండి ఫిర్యాదులను) పోరుమామిళ్ల మండలం నర్సింగ్ కొట్టాలు గ్రామానికి చెందిన సమత తమ గ్రామంలో అంగన్వాడీ పోస్టు ఖాళీగా ఉందని సదరు పోస్టుకు తను అర్హురాలిని అని మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించారు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించా లన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందిన విజ్ఞప్తులను స్వీకరించారు సంబం ధిత శాఖలకు బదలాయించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీల విజయ కుమార్, వ్యవసాయ శాఖ జేడీ నాగేశ్వరరావు, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, సీపీఓ వెంకటరావు జెడ్పి సీఈఓ సుధాకర్ రెడ్డి, డీటీసీ మీరా ప్రసాద్ వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## మహిళ డాక్టర్ అత్యాచారం, హత్యకు నిరసనగా ర్యాలీ



**గూడూరు ,ఆగస్టు19 (ఆంధ్రపత్రిక):** దేశంలో మహిళలపై అత్యాచారాలు హత్య సంఘటనలు జరగడం దురదృష్టకరమని ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు వస్తున్నాయని పిల్లల ప్రవర్తన పై తల్లిదండ్రులు నిరంతరం పరిశీలన చేస్తూ ఉండాలని గూడూరు ఆదిశంకర పాఠశాల ప్రిన్సిపాల్ రూపవతి వెల్లడించారు .పశ్చిమ బెంగాల్లో మహిళ డాక్టర్ అత్యాచారం హత్యను ఖండిస్తూ గూడూరు పట్టణంలో ఆదిశంకర పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. టవర్ క్లాక్ సెంటర్ వద్ద సేవ్ ఉమెన్ అంటూ గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రూపవతి మాట్లాడుతూ భారతదేశం ఎంతో అభివృద్ధి చెందుతున్న మహిళలపై ఇంకా ఇటువంటి సంఘటనలు జరగడం బాధాకరమని అన్నారు. నాయకులు ప్రభుత్వాలు స్పందించి ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల ను నిరంతరం గమనిస్తూ ఉండాలని సూచించారు . ఈ ర్యాలీలో విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

### -బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మనోజ్ కుమార్



**గూడూరు ,ఆగస్టు19 (ఆంధ్రపత్రిక):** కోల్కత్తాలో మహిళ వైద్య విద్యార్థిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని దేశంలో ప్రతి మహిళా ధైర్యంగా విపత్కర పరిస్థితుల్లో ఎదిరించాలని బీజేఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మనోజ్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని డి ఆర్ డబ్ల్యు మహిళా కళాశాలలో బిజె వైఎం ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన కార్యక్రమం నిర్వహించారు .మహిళా డాక్టరును హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నినాదాల చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతి నిధి మనోజ్ కుమార్ మాట్లాడుతూ కోల్కతాలో మహిళా డాక్టర్ పై అత్యాచారం చేసి కిరాతకంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణమైన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని మరలా ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వాలు పటిష్ట మైన భద్రతా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు ,కిరణ్ కుమార్ రెడ్డి ,శివ



శంకర్ ,నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు .

## రేషన్ డీలర్లతో తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ సమావేశం

**బంగారుపాళ్యం,ఆగస్టు19 (ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతల పట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మండల రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రతినెల 18వ తేదీ డీలర్ల సమావేశం నిర్వహించబడుతుందని ప్రతి ఒక్క డీలరు తప్పకుండా హాజరు కావాలని కోరారు. డీలర్ల సమస్యలు ఎలాంటివైనా రాతపూర్వకంగా ఇచ్చినట్లయితే మరుసటి నెల కల్లా పరిష్కరిస్తానని తెలిపారు. ఎండియు వాహనాల వల్ల డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల గూర్చి ప్రభుత్వ పెద్దలకు నివేదిస్తామని తెలిపారు. 2012 వ సంవత్సరం నుండి 2022వ సంవత్సరం వరకు ఐసిడిఎస్,ఎండిఎం కమిషన్ బకాయిల మంజూరుకు డీలర్ల బ్యాంక్ ఖాతాల వివరాలను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమ

## అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

### -కొవ్వొత్తుల శాంతి యాత్ర కెవిపిఎస్




**ఎమ్మిగనూరు, ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక):** ట్రైనీ పీజీ విద్యార్థి మౌనిత పై హత్యచారం పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ దేవసహాయం పేర్కొన్నారు. సోమవారం కెవిపియస్ ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్ నుంచి బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ప్రదర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పశ్చిమబెంగాల్ రాజదాని కొల్ కత్తాలో ఆర్ జి ఆర్ మెడికల్ కాలేజ్ లో ట్రైనీ డాక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న మౌనిత దినబంధ్ అను మహిళ వైద్యురాలిని ఆగస్టు 8వ తేదిన అత్యంత పాశవికంగా అత్యాచారానికి గురై మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఆగస్టు 14న అర్ధరాత్రి మనకు స్వాతంత్ర్యం సాధించిన రోజున అందులో దేశంలోమనుషుల ప్రాణాలను కాపాడే మహిళ వైద్యురాలికి రక్షణ లేకుండా ఇటు వంటి ఘటనలు జరగడం అత్యంత విచారకరం. ఇందుకు పూర్తి బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వహించాలని మహిళలకు భద్రతతో కూడుకున్నటువంటి మహిళా చట్టాలను వెంటనే అమలుపరిచి దోషులను ఏటువంటి విచారణ లేకుండా వెంటనే బహిరంగా ఉరిశిక్ష విధించాలన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యుటిఎఫ్ నాయకులు ఎస్. సుధాకర్ మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ కల్పించవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని స్పష్టం చేస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని లేదంటే జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి లో ధర్నాలు రాస్తారోకులతో రాష్ట్రాన్ని దిబ్బందిస్తామని హెచ్చరించారు.

కెవిపిఎస్ మండల అధ్యక్షులు గుంటేప్ప మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేని నిర్భయ, దిశ లాంటి చట్టాలు ఎందుకు ఉన్నాయి అని ప్రశ్నించారు తక్షణమే కేంద్ర ప్రభుత్వం మహిళా చట్టాలను అమలు చేసి దోషులను కఠినాతి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు ప్రధాన కార్య దర్శి కోటెకల్.చిన్నప్ప, సోగనూర్ తిమ్మప్ప ఎమ్మిగనూరు కెవిపిఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సుమల. ఆంథోనీ, గుంటెప్ప ,మండల కార్యవర్గ సభ్యులు సిరలదొడ్డి చిన్న,ఎర్రకోట అరుణ్, సోగనూర్ రాముడు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటు గుర్రై టిడిపి నాయకుడు బీటీ గంగన్న మృతి

### -మృతునికి సంతాపం



**ఎమ్మిగనూరు, ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక):** మండల పరిధిలోని కె. తిమ్మాపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు బిటి.గంగన్న గుండెపోటుకు గురై అక్కడికక్కడే మృతి చెందారని గ్రామస్తులు పేర్కొ న్నారు. సోమవారం పట్టణంలోని సిండికేట్ బ్యాంక్ దగ్గర మృతుడు అకస్మాత్తుగా కుప్పకూ లిపోవడంతో చుట్టూ పక్కల వ్యక్తులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షలు నిర్వహించగా గుండెపోటుతో మృతి చెందారని నిర్ధారించారు. బిటి గంగన్న మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వరరెడ్డి. సిపిఐ మండల కార్యదర్శి చిన్నన్న. టిడిపి మండల అధ్యక్షులు మల్లికార్జున. టిడిపి నాయకులు బేత పల్లి రంగన్న. కురవ వెంకటేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూ తిని తెలిపి సంతాపాన్ని తెలియజేశారు. మృతుడు గతంలో సీపీఐ లో కీలక నాయకుడిగా ఉన్నారు.గత కొన్ని ఏళ్లుగా టిడిపి లో ఉంటూ టిడిపి బలోపేతానికి కృషి చేశారని గ్రామస్తులు తెలిపారు. మృతునికి బార్య నలుగురు కుమారులు,నలుగురు కుమార్తెలు ఉన్నారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి కృషి చేస్తాం

### ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ....







**హిందూపురం, ఆగస్టు 19 ( ఆంధ్రపత్రిక ):** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాల్మీకి ప్రజాప్రతినిధులను కలుపు కుని వచ్చే ఐదు సంవత్సరాల లోపు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి కృషి చేస్తానని అనంత ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ అన్నారు. సోమవారం పట్టణంలోని వాల్మీకి భవన్ లో వాల్మీకి సేవా సంఘం, వాల్మీకి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, శాసనమండలి సభ్యులు మంగమ్మ, మధుసూదన్, హిందూపురం మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ, వాల్మీకి సంఘం నాయకులు ఆదినారాయణ, బేవనహళ్లి ఆనంద్ లు హాజరైనారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని పార్టీలు ఉన్నప్పటికీ వాల్మీకులను గుర్తించినది తెలుగుదేశం పార్టీ ఒక్కటే అన్నారు.

2014 రాష్ట్రంలో టిడిపి అధికారంలో ఉన్న సమయ ంలోనే, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా నివేదికను సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం దీనిపై నిర్లక్ష్యం చేయడంతో ప్రక్రియ ఎక్కడికక్కడే ఆగిపోయి ందన్నారు. పార్టీలకు అతీతంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాల్మీకి ప్రజా ప్రతినిధులను కలుపుకుని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి కృషి చేస్తానన్నారు. అనంతపురం ఎంపీగా గెలిచినప్పటికీ, హిందూపురం ప్రాంత అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఇప్పటికే పార్లమెంటులో జరిగిన సమావేశాల్లో హిందూపురం ప్రాంతంలో రింగ్ రోడ్డు అవసరంపై ప్రస్తావిం చానన్నారు. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సారధ్యంలో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడానికి తాను కూడా కృషి చేస్తానన్నారు. వాల్మీకులు అందరూ ఐక్యంగా కలిసి ముందుకు సాగాలన్నారు.

అనంతరం ఎంపీ అంబికా లక్ష్మీనారా యణ తో పాటు శాసనమండలి సభ్యులు మంగమ్మ, మధుసూదన్ తో పాటు ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఉద్యోగ సంఘం నాయకులు నరసింహులు, వాల్మీకి సంఘం నాయకులు ఆదినారాయణతో పాటు వాల్మీకి సేవా సంఘం నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులతో పాటు పెద్ద ఎత్తున వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

## అంధకారంలో విందూరు ఎస్టీ కాలని

# పట్టించుకోని అధికారులు



**గూడూరు, ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక):** గూడూరు రూరల్ మండల పరిధిలోని విందూరు ఎస్టీ కాలని లో కరెంటు స్తంభా లు వేయకపోవడం, ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా, నేరుగా వెళ్లి తమ గోడు చెప్పుకున్నా అధికారుల నుండి స్పందన రాకపోవ డంతో అంధకారంలో విష సర్పాల మధ్య జీవనం సాగిస్తున్న నిరుపేద ఎస్టీ కాలనీ వాసులు సోమవారం గూడూరు లోని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గూడూరు సి.పి. ఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్ మాట్లాడుతూ గూడూరు రూరల్ మండల పరిధిలోనీ విందురూ ఎస్టీ కాలనీలో 150 కుటుంబాలు పది సంవత్సరాలు నుండి జీవిస్తున్నారు అన్నారు., ఆ కాలనీలో కరెంటు స్తంభాలు ఒక్కొక్క స్తంభానికి మధ్య 300 మీటర్లు దూరంలో ఉన్నాయి. కరెంటు మీటర్ బిగించుకోవాలి అని అనుకు న్నా కరెం టు స్తంభాలు అందుబాటులో లేకపోవడంతో అక్కడ నివసించే ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అధికారులు వెంటనే స్పందించి అక్కడ కరెంటు స్తంభాలు వేసి, వారిని చీకటి, విష సర్పాల నుండి విముక్తి కలిగించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం గూడూరు ఆర్డీవో ఏ.వో కి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కాలనీవాసులు వెంకటయ్య రమణమ్మ, శీను, సుబ్రహ్మణ్యం రాజ్యలక్ష్మి, నారాయణ, సి.ఐ.టి.యు జిల్లా కమిటీ సభ్యులు పి.శ్రీనివాసులు, గూడూరు శాఖా కార్యదర్శి జోగి శివకుమార్, బి.వి.రమణయ్య, యస్.సురేష్,ఆడపాల ప్రసాద్, భవన నిర్మాణ వ్యవస్థాపకులు పుట్టా శంకరయ్య,బి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రూ.32 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

## ఎమ్మెల్యే బత్తుల టిడిపి ఇన్చార్జి బొడ్డు శ్రీకారం







**కోరుకొండ, ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ మండలంలో వివిధ గ్రామాలలో 32 కోట్ల రూపాయలతో నిర్మించతలపెట్టిన పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణ పనులకు రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, తెలుగుదేశం పార్టీ రాజనగరం ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి సోమవారం శంకుస్థాపన నిర్వహించారు. 70 లక్షల రూపాయలతో పాత మునగాల - కొత్త మునగాల, మూడు కోట్ల రూపాయలతో గాదరాడ నుండి కణుపూరు, రెండు కోట్ల 25 లక్షలు రూపాయలతో గాదరాడ నుండి నందరాడ, ఒక కోటి అరవై లక్షలు రూపాయలతో బొల్లెద్దుపాలెం నుండి కోటికేశవరం రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గాదరాడ గ్రామంలో డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ, సాధ్యమైనంత తొందరలో ఈరోడ్ల నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అధిక వర్షాల కారణంగా ముంపునకు గురైన పంట పొలాలకు సంబంధించి నష్టపరిహారం అందించే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగిందన్నారు. రాజనగరం నియోజకవర్గంలో పలు గ్రామాలకు తరచూ ముంపు సమస్య తలెత్తుతుందని శాశ్వత ముంపు నివారణ చర్యలు చేపట్టేందుకు తొర్రిగడ్డ రివర్స్ పంపింగ్ స్కీం 105 కోట్ల రూపాయలతో చేపట్టబోతున్నట్లు తెలియజేశారు. ఈపంపింగ్స్ నిర్మాణం జరిగిన తర్వాత ఈప్రాంతంలో ముంపు సమస్య ఉండదని తెలియజేశారు. టీడీపీ నియోజకవర్గం ఇంచార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ, ఎన్ డి ఏ ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలు అమలుకు ప్రభుత్వం త్వరలో చర్యలు తీసుకుంటారని తెలిపారు. కోరుకొండ మండలంలో రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే బలరామకృష్ణను అభినందించారు. ఈకార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ రవి, ఏఈ సత్యప్రకాష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిలు తనకాల నాగేశ్వరరావు, కంటే కేశవరావు, బిజెపి సీనియర్ నాయకులు ఏపీ ఆర్ చౌదరి, గ్రామ సర్పంచులు దూది కాంతారావు, ముడే సింధు దివ్య కామేష్, నాగులపల్లి ధనలక్ష్మి పెద్ద వెంకన్న, ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీ బదిరెడ్డి రాజా, టిడిపి నాయకులు కోర్పు నరేంద్ర,అడపా వీరబాబు, కందుల బాబు రాయుడు, అడపా గంగరాజు, పుప్పాల తమ్ముడు తాత, వెంకటరత్నం, మాధబోయిన అప్పారావు, కడెం ఏసు, జనసేన మండల కన్వీనర్ అడ్డాల శ్రీనివాస్, కో కన్వీనర్ ముక్క రాంబాబు, నాయకులు నాయకులు, అడపా శ్రీనివాస్, మండపాక శ్రీను, కట్ట వెంకన్నబాబు, కడెం భార్గవ, వాకపల్లి అప్పలరాజు, తన్నీరు తాతాజీ, వేగిశెట్టి రాజు, నాతిపాం దొరబాబు, ఆయా గ్రామాల తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు జాగ్రత్తగా పని చెయాలి

## మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ



**రాజమహేంద్రవరం ఆగస్టు 19(ఆంధ్రపత్రిక) :** ప్రభుత్వాలు జాగ్రత్తగా పని చెయాలనీ మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానిక ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016 లో వరద మళ్లింపు కోసం స్పిల్ వే పనులు చేయకుండా కాఫర్ డ్యాం పనులు చేపట్టడం వల్లే డయాఫ్రం వల్ల దెబ్బతినిందని అంతర్జాతీయ నిపుణులు కమిటీ బృందం స్పష్టం చేసిందన్నారు.డయా ఫ్రమ్ వాల్ సామర్థ్యం పట్టించుకోకుండా ఎగువ కాఫర్ డ్యాం పనులు చేపట్టడంపై అంతర్జాతీయ నిపుణుల కమిటీ విస్మయం వ్యక్తం చేసిందనీ, ప్రధాన డ్యామ్ ప్రాంతం మరింత కోతకు గురి కాకుండా, 2020లో మాజీ సీఎం వైయస్ జగన్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందనీ, అదే విషయాన్ని అంతర్జాతీయ నిపుణుల కమిటీ బృందం కూడా స్పష్టం చేసిందన్నారు. మూడు పనులు ఒకేసారి చేపట్టడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ఇరిగేషన్ శాఖ మంత్రి ఒప్పుకున్నారు. ఢిల్లీలో వైయస్ జగన్ ధర్నా చేశారు. అనంతరం మదనపల్లిలో ఫైల్స్ కాలిపోయాయనీ, పోలవరం వాస్తవాలను అంతర్జాతీయ నిపుణుల కమిటీ చెప్పిన వెంటనే ధవళేశ్వరం ఆర్ అండ్ ఆర్ కార్యాలయంలో ఫైల్స్ కాలిపోయాయనీ ఇప్పటికే వైఫల్యం చెందిన ప్రభుత్వం కేవలం ప్రజల దృష్టిని మళ్లించేందుకే తనకున్న మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. చంద్రబాబు కేంద్రంతో అలయన్స్ లో ఉన్నారు... కొట్లాది రూపాయలు నుంచి తీసుకొస్తారని ప్రజలు భావిస్తున్నారు.ప్రజలకు మంచి చేయలేక ప్రతిపక్షాలను టార్గెట్ చేసుకొని ఈ ప్రభుత్వం నడుస్తోంది... ఈ పద్ధతి ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. చంద్రబాబు ఎన్నికలకు ముందు ఏం ప్రచారం చేశారో వాటిని అధికారంలోకి వచ్చి ఒకటి కూడా నెరవేర్చటం లేదనీ, ప్రజలను మోసం చేయటానికి ప్రభుత్వం పేద అరుపులు అరుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల దృష్టిని మరల్చటానికి తనకున్న మీడియా బలాన్ని ఉపయోగిస్తుందనీ, దీనివల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. 2014లో రాష్ట్రం కోల్పోయిన ఆదాయం పోలవరం పూర్తి అయితే వస్తుందని ఆశించామని, బిజెపి, కాంగ్రెస్ లు రాష్ట్రాన్ని విడదీసేది సమయంలో పదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని ప్రకటించారు. పోలవరాన్ని కేంద్ర ప్రభుత్వమే పూర్తి నిధులు ఇచ్చి పూర్తి చేయాల నీ టిడిపికి సహాయంగా ఉన్న జనసేన కూడా కేంద్రంలో భాగస్వాములుగా ఉన్నారన్నారు. 2016 మే 2 న పోలవరం పనులు ప్రారంభించిన సమయంలో చంద్రబాబు ఈ ప్రాజెక్టు నిర్మాణం రాష్ట్రమే చేపడుతుందని ప్రకటించారని, పోలవరంలో లాభాలు సంపాదించాలని మాత్రమే చంద్రబాబు ఆలోచించారన్నారు. స్పెషల్ కేటగిరి స్టేటస్ కు బదులు ప్రత్యేక ప్యాకేజ్ తీసుకున్నారు దీనివల్ల రాష్ట్ర ప్రజలు ఎంతో నష్ట పోయారు. పోలవరంలో అడ్రస్తోపాటుపోలవరం ప్రాజెక్టులో ప్రధానంగా ఆర్ అండ్ ఆర్ గురించి కూడా ఆలోచించాలనీ, కాపర్ డ్యామ్ చేపట్టే నాటికే స్పిల్ వే పూర్తయి ఉండాలనీ, కాపర్ డ్యామ్ పూర్తి కాకుండానే డయాఫ్రమ్ వాల్ పనులు ప్రారంభించారు.పోలవరం ప్రాజెక్టు ను చంద్రబాబు ఏటీఎంలా వాడుకుంటున్నారని ప్రధాని మోడీ నేరుగా ఆరోపించారు.చంద్రబాబు తీసుకున్న అనాలోచితం నిర్ణయాల వల్ల ఈ రాష్ట్రం భారీగా ప్రజాధనాన్ని నష్టపోయిందనీ, చంద్రబాబు ఈ ప్రాజెక్టులో వచ్చే ఆదాయాన్ని గురించి మాత్రమే ఆలోచించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. స్పిల్ వే పూర్తి చేయకుండా చంద్రబాబు అనాలోచితంగా తీసుకున్న చర్యల వల్లే డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయిందన్నారు.

# బూత్ లెవెల్ అధికారుల సూపర్వైజర్ల సమావేశం





**ప్రత్తిపాడు ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక) :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండల తాసిల్దార్ కార్యాలయంలో సహాయ ఓ టర్లునమోదు అధికారి మండల తహసిల్దార్ సూర్య ప్రభ సారధ్యంలో భారత ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సోమవారం బూత్ లెవెల్ అధికారులు సూపర్వైజర్ల సమావేశం జరిగింది ఈ మేరకు తాసిల్దార్ సూర్యప్రభ ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు ఈనెల 20 నుండి సుమారు రెండు నెలల పాటు చేయవలసిన కార్యక్రమంలో భాగంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు నమోదు చేయటం చనిపోయిన వారి ఓట్లు తొలగింపు వాటర్ గుర్తింపు కార్డులో మార్పులు చేర్పులు గుర్తింపు కార్డులో అసలు ఓటరుకు బదులు వేరొకరి ఫోటో ఉన్నట్లయితే ఆ ఫోటోలు తొలగించి అసలు ఓటరు యొక్క ఫోటోలు ఫోటో స్థానంలో పెట్టడం వంటి సూచనలను సమావేశంలో సూర్యప్రభ బిఎల్ఓ లకు సూపర్వైజర్లకు ఆదేశించారు ఈ ప్రక్రియ అంతా ఇంటింటి సర్వే ద్వారా తిరిగి నమోదు చేయాలన్నారు పోలింగ్ స్టేషన్ల పరిధిలో 1500 మంది ఓటర్లు ఉండాలని ఈ విషయాన్ని పరిగణంలోకి తీసుకోవాలన్నారు అవసరమైతే పోలింగ్ స్టేషన్ల మార్పులు విషయాను కూడా దృష్టిలో పెట్టుకుని పని చేయాలన్నారు 18 సంవత్సరాలు వయసు నిండిన వారికి ఓటు నమోదుకు దరఖాస్తు చేయించే కార్యక్రమాన్ని బి ఎల్ వోలు సూపర్వైజర్లు తీసుకోవాలన్నారుతాను ఎన్నికల అధికారి వారిచే సూచించబడిన విషయాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చానని వీటన్నిటిని ఒకటికి పది సార్లు పరిశీలించుకుని తుది ఓటర్ల జాబితాను తయారు చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు ఎస్ ఎస్ ఆర్ 2025 కు సంబంధించి పోలింగ్ స్టేషన్ల సమాచారం హేతుబద్ధీకరించిన ప్రపోజల్స్ తయారు చేయడానికి పూర్తి సమాచారాన్ని డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడానికి ముందు తాసిల్దార్ కార్యాలయానికి సమర్పించాలని సహాయ వట టర్లునమోదు అధికారి ప్రత్తిపాడు మండల తహసిల్దార్ సూర్య ప్రభ ఎన్నికల సిబ్బంది బి ఎల్ ఓ సూపర్వైజర్లకు ఈ సమావేశంలో వివరించారు

# హేమతేజ అమృతగిఫ్ట్స్ అండ్ మెటల్ స్టోర్ ప్రారంభం

## కంబాల శ్రీనివాసరావు



**గోకవరం, ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక) ;** గోకవరం గ్రామానికి చెందిన మద్దాల లక్ష్మణరావు, అనంతలక్ష్మి దంపతులు పాత బస్ స్టాండ్ సెంటర్ దగ్గర, లారీ ఓనర్స్ కార్యాలయం పక్కన సీసీ రోడ్డులో మద్దాల వారి ఇంటి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హేమ తేజ అమృత గిఫ్ట్స్ మెటల్ స్టోర్ ని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. నూతన వ్యాపారం లాభాల బాటలో నడిచి మరింత వృద్ధి చెందాలని షాప్ యాజమాన్యాన్ని కంబాల శ్రీనివాసరావు ఆశీర్వదించారు.

# టిటిడి అడిషనల్ ఈ.ఓ ని కలిసిన కస్టమ్స్, జి.ఎస్.టి కమీషనర్.



**గుంటూరు : ఆగస్ట్ 19 (ఆంధ్రపత్రిక) ;** ఎ.పి కస్టమ్స్ కమీషనర్ గా వ్యవహరించి, ప్రస్తుతం తిరుమల, తిరుపతి దేవస్థానం అడిషనల్ ఈ.ఓ గా బాధ్యతలు నిర్వహిస్తున్న చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరిని ప్రస్తుత ఎ.పి కస్టమ్స్ కమీషనర్ సాధు నరసింహారెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కస్టమ్స్ శాఖకు చెందిన అంశాలపై చర్చించారు. వెంకయ్య చౌదరి హయంలో తిరుమల పవిత్రత మరింత కాపాడాలని, దేవస్థానం మరింత అభివృద్ధి చెందాలని నరసింహారెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చౌదరి కి పుష్పగుచ్ఛం అందించి నరసింహారెడ్డి అభినందనలు తెలిపారు. నరసింహారెడ్డి ప్రస్తుతం విజయవాడలోని కస్టమ్స్ హెడ్ క్వార్టర్స్ కమీషనర్ గా కొనసాగుతూ, గుంటూరు, తిరుపతి సెంట్రల్ జి.ఎస్.టి కమీషనర్ గా కూడా వ్యవహరిస్తున్నారు.

# ఒక ప్రమాదం తలరాతనే మార్చి వేసింది



**అద్దంకి ఆగస్టు19( ఆంధ్ర పత్రిక):**ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదమే దీనికి నిదర్శనం బంధువులు పోలీసులు చెప్పిన ప్రకారం మండలంలోని చక్రాయపాలెం నందు వ్యవసాయ కూలీ చేసుకుంటూ జీవిస్తున్న పిడతల కొండలు వారికి ఇద్దరు కుమారులు మొదట కుమారుడు ట్రాక్టర్ డ్రైవర్ రెండవ కుమారుడు పిడతల నాగార్జున ప్రైవేటు పార్సిల్ నందు పని చేస్తా ఉన్నాడు ఇద్దరికీ వివాహం చేశాడు పెద్ద కుమారుడికి ఇద్దరు పిల్లలు చిన్న కుమారుడికి భార్య వనజ రెండు సంవత్సరాల పాప ఉన్నది విషయం ఏంటంటే కొండలు భార్య శేషమ్మ 42 రోజుల క్రితం అనారోగ్యంగా కారణంగా మరణించినది ఈ బాధలో నుంచి తీరుకోక ముందే ఆదివారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని అద్దంకి నార్కెట్ పల్లి రహదారిలో బల్లికురవ మండలం కొప్పెరపాడు వద్ద చిన్న కుమారుడు పిడతల నాగార్జున 32 సంవత్సరాలు తీవ్రగాలై మరణించినాడు ఈ ఘటనతో చక్రాయపాలెం గ్రామంలో విషాద సాయిలు అలుముకున్నాయి తండ్రి బాధ దుఃఖములో ఉన్న భార్య వనజ ను గ్రామస్తులు ఓదార్చలేకపోయారు మృతుడి తండ్రి మాట్లాడుతూ చేతి కింద అంది వచ్చిన కుమారుడు కళ్ళ ఎదుటే మరణించడం మా కుటుంబాన్ని రోడ్డు పాలు చేసిందని రెండు సంవత్సరాల మనవరాలు చూస్తూ ఎవరమ్మా నీకు దిక్కని అన్నారు అప్పటివరకు ఆనందంగా గడిపిన కుటుంబాల తలరాతను రోడ్డు ప్రమాదాలు మార్చేస్తున్నాయి కావున ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి అధిక ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి నిర్మాణమైన లోపాలుంటే దీన్ని బ్లాక్ స్పాట్ గా గుర్తించి వెంటనే లోపాలను సరిదిద్దాలి జాతీయ రాష్ట్ర రహదారుల్లో ఇలాంటివి ఎన్ని ఉన్నాయి గుర్తించి ప్రమాద కారణాలపై అధ్యయనం చేయాలన్నారు ప్రజలు కోరుచున్నారు

# మంగళగిరి జనవాణి కార్యక్రమంలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**అయినవిల్లి ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక) :** జనసేన పార్టీ అధినాయకుడు మరియు ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ యొక్క ఆదేశాను ప్రకారం మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో జనవాని కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను పి. గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ , ఎమ్మెల్సీ హరి ప్రసాద్ స్వీకరించి, సంబంధిత డిపార్ట్మెంట్ వారికి పంపినారు. ఫిర్యాదుదారుల నుండి వారు చెప్పిన విషయములను కూలంకషంగా విని వారికి అధినాయకుడు పవన్ కళ్యాణ్ ద్వారా పూర్తి న్యాయం చేకూరుతుందని భరోసా ఇచ్చినారు. కార్యక్రమంలో మామిడికుదురు జనసేన పార్టీ అధ్యక్షులు జాలెం శ్రీనివాసరావు, అయినవిల్లి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పోలిశెట్టి రాజేష్, రాష్ట్ర సర్పంచుల సమైక్య కార్యదర్శి సలాది బుచ్చిరాజు, ఎంపీటీసీ సభ్యులు కుప్పల రాంబాబు ,మాజీ నీటిపారుదల అధ్యక్షులు ముద్రగెడ వెంకట సత్య సుబ్బారావు, వీరవల్లిపాలెం జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పురం శెట్టి అరుణ్ కుమార్, జనసేన పార్టీ నాయకులు మై పాల తాతాజీ, వర్రీ శేషు, కాకిలేటి సత్తిబాబు, జిల్లా ఎస్సీ సెల్ జనసేన కోరపు ఈశ్వర్ , బొరుసు నాని ,సలాది భద్రం తదితరులు పాల్గొన్నారు.

# సోమశిల జలాశయం పరిశీలన



**ఐదేళ్ల నుంచి జలాశయాన్ని పట్టించుకోలేదు**
**మంత్రులతో కలిసి పరిశీలించిన**
**సిఎం చంద్రబాబు**









**నెల్లూరు, ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక):** జిల్లాలోని సోమశిల జలాశయం వద్ద దెబ్బ తిన్న ఆఫ్రాన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ఆఫ్రాన్ పరిస్థితి, మరమ్మతులు చేయాల్సిన తీరును అధికారులు వివరించారు. సోమశిల నుంచి కండలేరు జలాశయానికి నీరు వెళ్లే కాలువను చంద్రబాబు పరిశీలించారు. కాలువ నీటి సామర్థ్యాన్ని పెంచాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే సోమిరెడ్డి అధికారులకు వివరించారు. అధికారులపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మైక్ సౌండ్ లేకపోవడంతో అధికారుల తీరులో మార్పు రాలేదని అసహనం వ్యక్తం చేశారు. అధికారులలో నిర్లక్ష్యాన్ని సహించనున్నారు. ఇక నుంచి చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలో సోమశిల చాలా కీలకమైనదని.. ఐదేళ్ల నుంచి జలాశయాన్ని పట్టించుకోలేదని మండిపడ్డారు. గతంలో నీటి కొరత ఉన్నా రైతుల కోసం 25 టీఎంసీల నీటిని వదిలామని సీఎం చెప్పారు. రాష్ట్రంలోని కృష్ణా, గోదావరి పైన ఉన్న ప్రాజెక్టులు నీటితో నిండాయని.. శ్రీశైలం నుంచి నీటిని తీసుకువస్తామన్నారు. సోమశిలలో కొన్ని గేట్లు తుప్పు పట్టాయని? ఆఫ్రాన్ దెబ్బతిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. నీటి ప్రాముఖ్యత తనకు బాగా తెలుసని.. గతంలో సంగం, నెల్లూరు బ్యారేజ్‌లు 90 శాతం పూర్తి చేశామన్నారు. అన్నమయ్య డ్యాం కొట్టుకు పోవడంతో ఆ నీరు అంతా సోమశిలపై పడి.. ఆఫ్రాన్ దెబ్బతిందన్నారు. గతంలో ఏ ఎన్నికల్లో కూడా నెల్లూరు జిల్లాలో ప్రజలు ఇంతటి తీర్పు ఇవ్వలేదన్నారు. టీడీపీ ఏర్పడినప్పటి నుంచి ఎన్నికలు చూశానన్న ఆయన.. ఇంతటి తీర్పు ఎప్పుడూ రాలేదన్నారు. గత ప్రభుత్వం ప్రజలను పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కరువు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. నీటిని పూర్తి స్థాయిలో ఉపయోగించుకుంటామన్నారు. 692 టీఎంసీల నీటి నిల్వ రాష్ట్రంలో ఉందని.. 20 ఏళ్ల తర్వాత డ్యామ్‌లు ఆగస్టులోనే నిండాయన్నారు. కృష్ణా బేసిన్‌లో కూడా నీరు సమృద్ధిగా ఉందన్నారు. నీరు ఒక సంపద అని.. దీనికి కాపాడేందుకు ప్రభుత్వంతో పాటూ ప్రజలు కూడా సహకరించాలన్నారు. సోమశిల మరమ్మతులకు రూ.95 కోట్లు ఖర్చు అవుతాయని చెప్పారు. గుండ్లకమ్మ గేట్లు పోతే పట్టించుకోలేదు.. కాంట్రాక్టర్‌కు డబ్బులు ఇవ్వలేదు. అందుకే పనులు జరగలేదన్నారు. సోమశిల మరమ్మతు పనులను వర్షాలు వచ్చే లోగా పూర్తి చేశామన్నారు. కాంట్రాక్టర్ పనులు చేయకుండా వెళితే.. పోలీసుల ద్వారా పట్టుకొస్తామన్నారు. అధికారులు కూడా బాధ్యతగా మెలగాలన్నారు. పాత విధానాలు మార్చుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. సర్వే రాళ్లకే రూ.700 కోట్లు? జగన్ ఖర్చు పెట్టారని.. ఋషికొండపై రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టారని.. దానిని ఏమి చేయాలో తెలియడం లేదని సీఎం విమర్శలు గుప్పించారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. జలవనరుల శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి పెట్టారని చెప్పారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత పోలవరం వెళ్లారని.. ఇప్పుడు సోమశిలకు వచ్చారన్నారు. 'మూడేళ్ళ నుంచి సోమశిలపై మాకు భయంగా ఉందని.. సోమశిల పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇక్కడికి వచ్చినపుడు.. హై లెవెల్ కెనాల్ గురించి చెప్పామని.. ఇప్పుడు దానిపై దృష్టి పెట్టారని మంత్రి వెల్లడించారు. పొంగూరు, పడమటి నాయుడు పల్లి రిజర్వాయర్లకు నీళ్లు ఇవ్వమని అధికారులకు ఆదేశించారని తెలిపారు. సోమశిల గేట్లు ఉంటాయా లేదా అనే అనుమానం మాకు ఉందని.. అందుకే ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా పరిశీలించారని మంత్రి స్పష్టం చేశారు.



# ఫోటో జర్నలిస్టులను స్వయంగా ఫోటోలు తీసిన సీఎం

**వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు**









**అమరావతి,ఆగస్టు 19 (ఆంధ్రప్రత్రిక):** వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఉండవల్లిలోని తన నివాసంలో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న ఫోటో జర్నలిస్టులు ముఖ్య మంత్రి చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా సిఎం వారిని ఆప్యాయంగా పలకరించారు. వారి చేతిలో కెమేరాను తీసుకుని స్వయంగా సిఎం ఫోటోలు క్లిక్ మనిపించారు. మీడియాలో ఫోటోగ్రఫీ విభాగంలో విధులు చాలా కష్టతరమని వ్యాఖ్యా నించిన ముఖ్యమంత్రి ఈ రంగంలో ప్రతిభ చూపుతున్న వారిని అభినందించారు. నాణ్యమైన సేవలతో ఫోటోగ్రఫీ రంగం బాగుండాలని సిఎం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగు, ఇంగ్లీష్ పత్రికల్లో పనిచేస్తున్న సీనియర్ ఫోటో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఆంధ్రపత్రిక వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ

**ఆవిష్కరించిన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్**



**మైలవరం, ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక):** స్వాతంత్ర సమరోద్యానికి అక్షరాయుధాలు అందించిన ఆంధ్రుల అభిమాన దినపత్రిక ఆంధ్రపత్రిక 2024 వార్షికోత్సవ సంచికను మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆవిష్కరించారు. సోమవారం నాడు మైలవరం మండలం అనంతవరంలో ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వీరు ఆంధ్రపత్రిక వార్షికోత్సవ సంచికను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ ఆంధ్రపత్రిక వార్షికోత్సవ సంచిక అద్భుతంగా ఉందని కొనియాడారు. మేనేజ్మెంట్‌ను అభినందించారు. అదే విధంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ రాష్ట్ర అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఆంధ్రపత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు కూడా పాల్గొన్నారు.






ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ నిర్వహించిన రైల్వే ఫోటో కాంటెస్ట్‌కి జడ్జిమెంట్ చేసిన ఆంధ్రపత్రిక ఛీఫ్ ఫొటో జర్నలిస్టు సీహెచ్.విజయభాస్కర్‌ను సన్మానించి, సర్టిఫికేట్‌ని అందజేసిన డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎం పాటిల్..

## 160 కోట్లతో రహదారులు, డ్రైనేజీ

# వ్యవస్థ ప్రక్షాళన



**- 220 కోట్ల వ్యయంతో ఇంటింటికి రక్షిత మంచినీరు....**

**- ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించిన మంత్రి రవీంద్ర...**

**మచిలీపట్నం, ఆగస్టు 19 (ఆంధ్రపత్రిక):** జిల్లాలో వివిధ అభివృద్ధి పనులను చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులను వెచ్చిస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక బృందావన థియేటర్ పక్కన గల నియోజకవర్గ టీడీపి కార్యాలయంలో ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన పాలనను అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ప్రతివారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటివరకు ప్రతివారం ఆరుసార్లు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి పెద్ద మొత్తంలో అర్జీలను స్వీకరించామని, ముఖాముఖిగా వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు దాదాపు 1,338 అర్జీలు స్వీకరించామని, వాటిలో 970 సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. పింఛన్లు, రోడ్లు, డ్రైనేజీలు, వంతెనల నిర్మాణాలు తదితర అంశాలకు సంబంధించిన దాదాపు 268 అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని, త్వరలో వాటిని కూడా పరిష్కరిస్తామన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.160 కోట్ల నిధులను తీసుకొచ్చినట్లు మంత్రి తెలిపారు. మచిలీపట్నం నియోజకవర్గంలోని గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, స్మశాన వాటికలకు కాంపౌండ్ వాల్స్ నిర్మాణం నిమిత్తం రూ.30 కోట్ల ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపామన్నారు. అదేవిధంగా జల జీవన్ మిషన్ పథకం కింద రూ. 220 కోట్ల నిధులతో ఇంటింటికి నీటి కుళాయి అందిస్తామన్నారు. రూ. 105 కోట్లతో చిలకలపూడి రైల్వే ట్రాక్ నుంచి పెదపట్నం వరకు, అదేవిధంగా ఖాలేకాన్ పేట నుంచి శారదా నగర్ దిగువన ఉన్న గ్రామపంచాయతీలకు రూ.115 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని త్వరలోనే అందుకు సంబంధించిన పనులను చేపట్టి రక్షిత మంచినీరు అందిస్తామన్నారు. అమృత్ ఫేజ్-2 కింద మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలో పెద్ద ఎత్తున మ్యాచింగ్ ఫండ్స్ మంజూరుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ టిడ్కో ఇళ్లను మంజూరు చేసి ఈ శ్రావణమాసం పూర్తయ్యేలోపే గృహ ప్రవేశాలు చేయిస్తామన్నారు. స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో ఉద్యోగులందరూ పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలందరూ సహకరించి భాగస్వామి కావాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు బండి రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపిచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**గుప్పెడు గుండెకు- పిడికెడు**

## జ్ఞాపకాలు

కష్టాలు, నష్టాలు
కడగండ్లు, వడగండ్లు
జీవన యానంలో పిలవని
తలవని, పరీక్షలు
పుట్టినవి, రాలిపోయినవి
మళ్ళీ వికసించేవి,
లేత పసరు వాసనలు
తేనెలూరించే కుసుమాలు
తేనెటీగలు, గొంగళి పురుగులు
రంగుల సీతాకోకచిలుకలు
ఉండినంతసేపు మనవారు
విడిపోతే జ్ఞాపకాలు
వెచ్చని హృదయరాగాలు
బరువైన స్పందనాబంధనాలు
వీడిన జాడల నిజాల నీడలు
ఈ ఉద్యానవనంలో
నే గీసిన అస్పష్ట బొమ్మలకు
బారసాల వేడుకలు.
నవ నిర్మాణాలని పేరు కూర్పులు
నాలుగు ఎముకలు
ఇంత మాంసపు ముద్దలు
గుప్పెడు గుండెకు
చెప్పుకోడానికి
పిడికెడు
జ్ఞాపకాల
స్నేహసౌరభాల
నవాన్వేషణలు!!



-బొండా జగన్మోహనరావు

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com